Regd. No. H 18

వెదిప్రతి 0-30 పై.

28-11-69 శుక్రవారం

ఎలక్ట్రిక్ రీ-వైండింగు
మరియు
రిపేరింగు పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోన్: 459.

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 45

ఫ్యాన్సీ వెరైటీస్
కావుపీధి—నెల్లూరు
మావద్ద లెదరుమాటుకేసులు, ప్లయివుడ్ మాటుకేసులు, వేమ్సుబాండు కేసులు, టాయిలెట్ బాక్సులు, మేలురకపు ప్లాస్టిక్ వస్తువులు, గాజు మొదలగు ఫ్యాన్సీరకాలు సరసమయిన ధరలకు విక్రయించబడును.
అన్నీ బొంబాయి వస్తువులే.

అందరూ సోషలిస్టులే- అంతా సోషలిజమే!



ఇటీవల జరిగిన మొల్లజయంతి సభలో ఆ కవయిత్రినిగూర్చి వుపన్యసించి, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారినుండి బహుమతిస్వీకరిస్తున్న డాక్టరు పి. యశోదా రెడ్డి. కూర్చొనివున్నవారు సభాధ్యక్షులు పరసకవి శ్రీ మోదర్ల రామకృష్ణయ్య.

శ్రీ జి. సి. కొండయ్య

కొందరికి అనూహ్యమైనా, అనుకున్నదైపోయింది. కాంగ్రెసు రెండుగా చీలిపోయింది. మళ్ళీ పరిష్కరించలేనిదానిని ఛేదించడానికి నేర్చుకోలేకపోవచ్చు. కావున రెండుగా చీలిన కాంగ్రెసువలన కాంగ్రెసుకే గాక, రాజకీయ నైతిక సాంఘిక విలువలకు దెబ్బతగిలే ప్రమాదం లేకపోలేదు. కొందరు వూహిస్తున్నట్లు యీ చీలిక మరింత అస్తవ్యస్తానికి, అరాచకానికి దారితీసి ప్రజాస్వామ్య వ్యవస్థే అపహాస్యములపాలవుతుందనే విషయంకూడా చర్చనీయాంశమే. కాని ఇప్పుడీ చీలిక స్పష్టమైన వాస్తవం కాబట్టి- దీనినుండి ప్రయోజనకరమైన ఫలితాలు సాధించే అవకాశాలు లేకపోలేదు.

వున్న చిక్కంతా ఎక్కడుందంటే, ఈ చీలికకు ఆధారం ఆర్థిక, రాజకీయలక్ష్యాల తికమక పెట్టడం ఒక ఎత్తుగడ. గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెసును పార్టీగా చంపివేసి, అధికారంలోవున్నవారికి వంత పాడేట్లుందంగా కాంగ్రెసుపార్టీని తయారు చేయడంతో నిరంతరం అధికారంకొరకు కుమ్ములాడుకొనే ముఠాలుగా కాంగ్రెసు తయారయిపోయింది. అదినుండి అధికారంలోవుండడంతో కాంగ్రెసుపార్టీవ్యక్తులతో పార్టీగా కాక, వ్యక్తుల్యాకాంక్షల సంబంధంగా మాత్రమే తయారయిపోయి—అధికార ఆధారంతో రాజకీయమేకాని - మరే సంబంధం పూజ్యమైనపార్టీలో - అధికారమును అంటిపెట్టుకొని వుంచేనే కాంగ్రెసువాదులుగా చలామణి కాగలమనే మనో వారు తట్టుకోలేక చేతులెత్తుతారని, ఆ విధంగా పార్టీ తమ స్వీయసాధనమయిపోతుందనే భ్రమలో యీ వ్యూహంపన్ని యీ కార్యక్రమం ప్రారంభింపబడింది.

కాని వీరు ఒకటి విస్మరించినట్టున్నారు. 1967 ఎన్నికల తర్వాత కాంగ్రెసు పార్టీ బలం ఎంత కుదించబడిందంటే, అది ఇక ఏమాత్రం విచ్ఛిన్నమయినా- ఇతర పార్టీలపై ఆధారపడితేతప్ప అధికారంలో వుండలేని పరిస్థితి కలుగుతుంది. అధికార రక్షణకు ఇతర పార్టీలతో మిశ్రమమైనప్పుడు పాలసీ విస్పష్టతను ఏ పార్టీకూడా కాపాడుకోలేదు (పాలసీ అంటూ ఒకటి వుండి- దానిపైన విశ్వాసంఅంటూ వుండినప్పుడు) ఆర్గనైజేషనల్ వర్గానికి వ్యతిరేకంగా అధికారవర్గం వాడిన చదరంగ ఎత్తుగడలను బెంగుళూరు సమావేశం నుండి- దానికి ప్రయత్నించినప్పుడు వారి మంత్రిమండలిలో ఎవరు వ్యతిరేకించినా బయట పెట్టి తొలగించ వచ్చునుకదా? అల్లాగే రాష్ట్రాలలో ప్రభుత్వాలూ కాంగ్రెసువే కదా? వీనిని ఎవరు అడ్డుకున్నారు? ఇంత సంక్షోభంలోకూడా- అట్టాంటి సందర్భం ఒక్కటయినా జరిగినట్లు చెప్పలేకపోవడం యని తెలుసుకొనడం కష్టంకాదు. ఢిల్లీ సభలో ఈ సంఘటనల సమీక్షించడం అనివార్యంకాదా? తాము అనుసరించిన పంథా సరియయినదని చెప్పకోనైనా అది జరిగివుండాలి. అల్లాగే ప్రతినిధులు వీరిని దర్పుకు తెచ్చి వుండాలి. కాని వీటి ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. పార్టీని

సోషలిజం కేకలలో సిండికేట్ కూడా అతిగా పోటీపడితే!

వైరుధ్యమంపూదర పెట్టడం. పార్టీలోనూ పరిపాలనలోనూ అడ్డులేని వ్యక్తిగత పెత్తనాన్ని నెలకొల్పుకొనను ప్రారంభమైన యీ కుంభకోణంలో, అమాయక ప్రజలు మభ్యపరచి, ఆకర్షించను "సోషలిజం" అనే నినాదాలు లతికవకగా, వుదారంగా వీధి మలుపులలో వాడడంద్వారా ప్రజా పొంగును లేవనెత్తి పార్టీలో ప్రత్యర్థులను దౌర్బల్యం పేరుకపోయిన పార్టీలో-ఢిల్లీ ప్రభుత్వం చేతులలో వుంది కావున ఇట్టి పార్టీలో అధిక సంఖ్యాకులను పోగుచేయడం తేలికనేది రెండవ ఎత్తుగడ. ఆ విధంగా వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రారంభమైన కుమ్ములాటలో-పార్టీలోనూ పార్లమెంటు - అసెంబ్లీలలోనూ సంఖ్యాబలం రుజువుచేసుకుంటే, మిగిలిపోయిన ఢిల్లీ రిక్విజిషన్ సభవరకూ పరిశీలిస్తే- ఇందులో అవకాశవాదం మినహా మరొక పాలసీ వెతికినా కనుపించదు. అవడి కాంగ్రెసులో చేసిన "సోషలిస్టు తరహా సమాజం" అనే ధ్యేయంనుండి బెంగుళూరు సభలో "ప్రజాస్వామ్యసోషలిజం" వరకూ ఏకగ్రీవ తీర్మానాలు చెయ్యబడినాయి. బ్యాంకులజాతీయాన్ని ఏదో విప్లవాపేక దర్శలా చిత్రించి అమాయక ప్రజల మభ్యపరచడం హేయమైన ఎత్తుగడ. నిజానికి పదేండ్ల క్రిందటే ఇంపీరియల్ బ్యాంకి లాంటిని ప్రభుత్వ స్వాధీనమైంది. అనేక పబ్లిక్ సెక్టారు పరిశ్రమలు వెలిశాయి. ఆ కార్యక్రమంలో భాగమే మిగిలిన బ్యాంకుల స్వాధీనం చేసుకోవడం. వాస్తవం అదయితే బెంగుళూరు తర్వాత అధికార పెనుగులాటకు యీ చర్య పావికగా వాడబడింది మినహా ఇంకేమీకాదు.

సోషలిజానికి ప్రపంచంలో ఎన్నిపార్టీలున్నవో, అన్ని అర్థాలూ వున్నాయి. కాంగ్రెసు అధ్వర్యంగా ప్రకటించే సోషలిజం అంటే ఏమిటో నిర్వచించినపాపాన పోలేదు. సామాన్య నినాదంగా ప్రవేశపెట్టడంతో పార్టీలో దీనిని ఎవరికి తోచిన విధంగా వారు నిర్వచించడానికి చక్కటి అవకాశం మాత్రం కలిగించింది. లేక పార్టీకి ఇది ప్రబల విశ్వాసం అయివుంటే ఇంతకాలం అధికారంలో వుండిన పార్టీ దీని అమలుజరిపి వుండాలికదా? భారత ప్రధాని స్వర్గీయ నెహ్రూ, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీయేగదా ప్రధానులుగా వున్నారు. కాకపోతే అతి తక్కువ కాలం స్వర్గీయ లాల్‌బహద్దుర్‌శాస్త్రి ప్రధానిగా వుండడం మినహాయిస్తే అధికారం ఎవరిచేతులలో వుండినట్టు? సోషలిజం ధ్యేయమై- దానిని అమలుజరుప గమనార్హం!

ఇంత జరిగినతర్వాతకూడా తిరిగి నినాదాలతో ఆకర్షించగలమనుకొనడం అట్టే కాలం నిలబడే భ్రమ కానేరదు. రాష్ట్రపతి ఎన్నికలో పార్టీ అభ్యర్థిని ఓడించడంనుండి ఢిల్లీలో పోటీసభవరకు జరిగిన సంఘటనలన్నీ పార్టీని స్వాధీనం చేసుకొనడం లేక చీల్చివెయ్యడానికి మాత్రమే వుద్దేశించబడినా చీల్చి ప్రధానమంత్రి సొంతపార్టీని ప్రకటించడానికి మాత్రమే ఢిల్లీ సభ జరిపినట్టున్నారు!

"స్వర్గీయ నెహ్రూ కుమార్తె కావున, అందులోనూ ప్రధానమంత్రి కావున ఆమె ఏమి చేసినా చెల్లుతుంది. ఆమే పార్టీ, ఆమే అంతిమ సత్యం" అనే పోషణినహా

—కొరవ 12 వ పేజీలో

SAMARIAS

SAMARIAS TRADING COMPANY

Old Lucky Store Building (Up-stairs)

12/230, CHINNA BAZAAR—NELLORE

We announce with pleasure that we are conducting the following monthly Chit Groups.

MONTHLY CHITS:-

Group	Subscription	Duration	Chit Amount
ND	Rs. 25/-	20 Months	Rs. 500/-
NF	,, 50/-	20 ,,	,, 1000/-
NR	,, 125/-	20 ,,	,, 2500/-
NE	,, 200/-	25 ,,	,, 5000/-
KL	,, 250/-	40 ,,	,, 10,000/-
KN	,, 500/-	40 ,,	,, 20,000/-

Regd. Office :
MADRAS-5.
Phone : 85096.

Administrative Office :
MADRAS-10.
Phone : 63097.

నెల్లూరు జిల్లా పౌరులకు హెచ్చరిక

ఇమిటేషన్ ప్రకటనలను నమ్మవద్దు.

మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారిచే అనుమతించబడిన

★★★★ "షో రూము" ★★★★

నెల్లూరులో ఆంధ్రాబ్యాంకు ప్రక్కనవున్న ఒక్కటిమాత్రమేనని గ్రహించండి – మీరు దృఢపరచుకోవాలంటే

MAFATLAL GROUP OF MILLS,
679, Govindchowk,
M. J. Market, BOMBAY-2.

వారలకు వ్రాసి సంప్రతించండి – నిర్ణయించుకోండి.

అబద్ధపు ప్రచారములనుండి మోసపోకండి.

యిచ్చటనే మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారి 11 మిల్లులలో తయారుకాబడిన అధునాతనమైన సమస్త వస్త్రములు మిల్లురేట్లకు లభించును.

మావద్ద టెరిన్ (100% Terene) షర్టింగ్ –సూటింగు వచ్చియున్నవి.

అపూర్వ రిటైలర్సు తొండెపు బ్రదర్సు.

స్వర్ణ జొన్న
హైబ్రిడ్ సజ్జ
విత్తనాలు మావద్ద దొరకును.
స్వర్ణ కిలో రూ. 2-50
సజ్జ కిలో రూ. 6-00
కూరగాయల విత్తనములన్నీ కూడా మావద్ద దొరకును.
రైతు డిపో,
బారకాసు — నెల్లూరు.
ఫోన్ . 556.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-86

నూకలపాటివారి సత్రం
బుచ్చిరెడ్డిపాళెం
అంగడిగదులు
వేలం
బుచ్చిరెడ్డిపాళెంలో కాశీపాళెము నందున్న నూకలపాటివారి సత్రములో క్రొత్తగా నిర్మింపబడిన నాలుగు అంగడిగదులు బాడుగకు 7-12-69 తేది ఆదివారం పగలు 3 గంటలకు సత్రంలోనే వేలము వేయబడును. వివరములు నా వలన తెలిసికోవచ్చును.
మేనకూరు శ్రీనివాసులురెడ్డి,
బుచ్చిరెడ్డిపాళెం.

జనార్దన ఆయుర్వేదనిలయంవారి
స్కిన్‌రబ్
శాండల్‌వుడ్
స్కిన్ అయింట్‌మెంట్
కురుపులు, పుండ్లు, గాయములు, పొక్కులు, దురదలు, ఎగ్జిమ మొ॥ చర్మవ్యాధులు పోగొట్టి, చర్మమునకు మృదుత్వము నిచ్చును.
డిస్ట్రిబ్యూటర్స్:-
అశ్వినీనిలయం,
(పద్మ పేపర్ ప్యారడైస్)
రాయాజివీధి—నెల్లూరు.
అన్నిజిల్లాలకు - ఏజంటులు కావలెను.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
B. P. 33 of 69. O. S. 264 of 59.
రావూరు వెంకమ్మ —వాది-డి. హో.
రావూరు వెంకురెడ్డి వగైరా
—ప్రతివాదులు-జె. డెట్టర్సు.
వేలంప్రకటన:- ఈ నెంబరులో ప్రతివాదులు కా॥ డిక్రీ 1-వ భార్గి స్థిరాస్తిని 2-12-69 తేదిన పై కోర్టులో బహిరంగముగ వేలము జరుగబడును.
"బి-షెడ్యూలు" నెల్లూరు తా॥ కొత్తపాళెం గ్రామములో నూగాలి భూములు నెం. 134 రు పట్టా సర్వే
నె 317/A రు య 2-54 లు
నె 187/C రు య 1-14 లు
సర్వే 70/A య 1-44 లో య 0-44 లు
—కల్లు:- య 4-12 లు
ప్రతి సంవత్సరం వాదికి 12½ తూముల ధాన్యం శిరణం కొల్చే దార్డితోటి సర్కారుపాట రూ. 1000/- లు.
—కె. శంకరం - వాది అడ్వొకేటు.

జమీన్‌రైతు

శ్రీ సౌమ్య కార్తీక బహుళ చవితి శుక్రవారం 28-11-1969

పూర్తి అయింది!

మొన్న ఢిల్లీలో జరిగిన రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశంతో కాంగ్రెస్ రెండు కావడం పూర్తి అయింది. ఎవరోఅన్నట్టు రాజకీయవైద్యులు పాత కాంగ్రెస్ చనిపోయినట్టు నిస్సందేహంగా ప్రకటించవచ్చు!

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. లో క్రొత్తదనం మాత్రం కనపడలేదు. క్రొత్తసోషలిజమూ లేదు. క్రొత్త విశేషమూ లేదు. పోటీ కాంగ్రెసుకు ఎన్ని హంగులు కావాల్నో అన్ని హంగులూ ఏర్పాటైనవి. ఒక అధ్యక్షుడు, కార్యవర్గం, పార్లమెంటరీబోర్డు "ఎన్నికోబడినవి" నిజలింగప్పను, మరో పదిమంది కార్యవర్గ సభ్యులను తొలగించడం ఈ ఏ. ఐ. సి. సి లో మరో ప్రహసనం. లీగల్‌గా ఈ ఏర్పాట్లు అవసరమైనవట. అంటే అసలు కాంగ్రెస్ మాది అని హక్కు నిర్ధారణ చేసికొనుటకు అవసరమన్న మాట. రెండు కాంగ్రెస్ సంస్థలు, ఇద్దరు అధ్యక్షులు, రెండు కార్యవర్గాలు, రెండు పార్లమెంటరీబోర్డులు; కాంగ్రెస్ ప్రధానమంత్రి, కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు—వేడుకగావున్నది పరిస్థితి!

ఢిల్లీ ఏ. ఐ. సి. సి. లో విధానాలకు సంబంధించి దిగ్భ్రమను కల్గించే నిర్ణయాలు ప్రకటనలేమైనా వుంటాయేమోననుకున్నాము. ఏమీలేవు; అంతా పాతపాటే. అవడి, భువనేశ్వర్ సోషలిస్టు నిర్ణయాలు కాంగ్రెస్ ఇదివరకే ఆమోదించిన పది అంశాల పంచాక్షరీమంత్రం పఠించబడినవి. ఈ ఎ. ఐ. సి. సి. కి ముందే నిజలింగప్పగారి కాంగ్రెస్ ఆశయ ప్రకటన వెలువడింది. అమ్మగారి సోషలిజానికి, అప్పగారి సోషలిజం మాటలు ఎందులోనూ తీసిపోలేదనరికదా, ఇంకా తీవ్రంగా పుష్కలంగా వున్నాయా అనిపిస్తుంది. అవడి, భువనేశ్వర్ నిర్ణయాలకు కాని; పదిపాయింట్ల తీర్మానానికి కాని కట్టుబడని కాంగ్రెసువాది ఎవరున్నారు? అవి యీనాటి సిద్ధాంతాలు కాదు; సిద్ధాంతాల ప్రకటనలు కావు పండితనెహ్రూనాటివే. ఆయన ప్రధానిత్వంలో జరిగినవే. మరి ఇంతకాలం అమలు జరుపబడనందుకు నిజలింగప్ప వర్గీయులనే ఎట్లా నిందిస్తారు? ఆచరణలో విఫలత జరిగిందంటే దానికి నెహ్రూ మొదలు ఇందిరాగాంధివరకు అధికారాన్ని నెరపిన ప్రధానులు, ముఖ్యమంత్రులవరకు కాంగ్రెస్‌నాయకులందరు బాధ్యులవుతారు. అందువల్ల నిజలింగప్ప వర్గీయులను మాత్రం సోషలిస్టు వ్యతిరేకశక్తుల క్రింద జమకట్టడం వుచితంకాదు.

కాంగ్రెస్ సోషలిజాన్ని ఆశయంగా ఆమోదించిందే కాని, దానిపట్ల విశ్వాసం వున్నవారు కాంగ్రెస్‌లో బహు తక్కువ. కాంగ్రెస్ ఒక రాజకీయపార్టీ కాలేకపోయింది; అదొక వుద్యమంగానే వుండిపోయింది. అందులో సోషలిస్టులకు స్థానంవుంది, సంస్థానాధీశులకు స్థానం వుంది; పెట్టుబడిదార్లకు స్థానంవుంది, పేదవాళ్ళకు స్థానంవుంది. పొత్తుకుదరని ఈ భిన్న శక్తులవల్లనే కాంగ్రెస్ సోషలిస్టు ఆశయం విఫలమైందే కాని, నిజలింగప్ప వంటి ఒకరిద్దరు వ్యక్తులవల్ల కాదు. శ్రీ నెహ్రూ కంటే ఎదురులేని అధికారాన్ని చెలాయించినవారు లేరు. ఆయనమాట శాసనంగా చెలామణి అయింది. అటువంటి నెహ్రూగారే, ఆ ఎదురులేని పరిస్థితుల్లోనే తాను నిర్దేశించిన విధానాలను అసలు జరపలేకపోయారంటే, ఆ బలహీనత సంస్థ నిర్మాణంలోనే వుండింది. కాంగ్రెస్ ఆ స్వరూపంలోనే వుండడం అవసరమైనందువల్లనే, శ్రీ నెహ్రూ ఆశయాల పేరుతో దాని చిల్పిన్నతకు పూనుకోలేదనిపిస్తుంది.

పోనీ ఇప్పుడు ఇందిరాగాంధీ వర్గీయులు సోషలిస్టు వ్యతిరేకశక్తులనుండి కాంగ్రెసును సంస్కరించ గలిగారా అంటే అదీ కనపడదు. అది ఒక్క రోజులో అకస్మాత్తుగా అయ్యేపని కాదనేది అంగీకరించినా; అవకాశం వున్నంతలో ఆ ప్రయత్నం వున్నదా అంటే అదీలేదు. ఇందిరాంధీగారి కాంగ్రెస్ కార్యవర్గంలో సంస్థానాధిపతులకుకూడా స్థానం లభించిందంటే వారి సోషలిజం అరువులలోని వాస్తవికతను అవగాహన చేసికోవచ్చు. ఇంతేకాదు, విధానాలచర్చలలో కూడా ఢిల్లీ ఎ ఐ సి సి.లో ఏకాభిప్రాయం వ్యక్తంకాలేదు. అందులోనూ అతివాదులు, మితవాదులు ఏర్పడ్డారు. సంస్థకోసం స్వాతిహిత్యం లేనివారిని, సంస్థతో చిరకాల సంబంధం లేనివారిని, సంస్థ వినాశాన్ని కోరేవారిని కార్యవర్గంలో వేసుకోవడమే అభ్యుదయానికి చిహ్నమని, ఢిల్లీ ఎ. ఐ. సి. సి. కి హాజరైన ప్రధాని అనుచరులే భావించడంలేదు. పైగా ప్రచ్ఛన్న కమ్యూనిస్టులకు స్థానం కల్పించినందుకు, సంస్థానాధిపతికి ప్రాధాన్యతిచ్చినందుకు, విధానాలలో క్రొత్తదనం లేనందుకు ఆ ప్రతినిధులు ఆశాభంగం చెంది, బహిరంగంగాకూడా విమర్శిస్తున్నారు. ఢిల్లీ ఎ. ఐ. సి. సి మీదవున్న భ్రమలు ఆ వర్గం కాంగ్రెస్‌వారిలోనే తొలగిపోయినట్టు వస్తున్న వార్తలు తెల్పుతున్నవి. హోం మంత్రి చవాన్ వర్గీయులలో అసంతృప్తి కలిగిందని అంటున్నారు. వీటన్నిటిని బట్టి ఇందిరమ్మ శిబిరం, ఇందిరమ్మ కాంగ్రెస్ కేవలం వ్యక్తిగత కారణాలతోనే కాని; సిద్ధాంతాల సంఘర్షణతో ఏర్పడినవి కావనేది స్పష్టంగా అర్థమైపోతున్నది. ఇక అపోహలకుకూడా తావులేదు.

ఢిల్లీ చీలిక రాష్ట్రాలకుకూడా వ్యాపిస్తున్నది. యు. పి. లో సిండికేటీయులైన చంద్రభాను గుప్తను గద్దెదించాలని ప్రధాని వర్గీయులు ప్రయత్నిస్తుంటే, మధ్యప్రదేశ్‌లో ఇండికేటీయులైన శుక్లాను పదచ్యుతుల్ని చేయాలని నిజలింగప్ప వర్గీయులు ఆరోపిస్తున్నారు. కేంద్రంలోవలెనే రాష్ట్రాలలోను మైనారిటీ ప్రభుత్వాలు కొనసాగబోతాయి. రాష్ట్రకాంగ్రెస్‌సంస్థలూ పోటీగా ఏర్పడబోతాయి. ఇక అడుగడుగున కాంగ్రెస్‌వాళ్ళు సంకులసమరం జరుపుకోబోతారు; కాంగ్రెస్ ప్రత్యర్థులు పండుగ చేసుకోబోతారు!

కాంగ్రెస్‌లో ఇక రాజీ సాధ్యమని మేమనుకోము. కాంగ్రెస్‌వాదులలో వివేకోదయం కలుగుతుందనికూడా మేమనుకోము. ఈ కల్లోలంమంచి మంచి రావాలని, 'సోషలిజం' వెర్రిపోటీలో సంఘం అస్తవ్యస్తం కాబించబడకూడదని కోరుకోవలసివుంది. ప్రజలు అప్రమత్తంగా, వ్యక్తిత్వంగా వ్యవహరించవలసిన సమయంకూడా ఆసన్నమైంది. ఈ కాంగ్రెస్ కుమ్ములాటలో న్యాయాన్యాయాలమీద, మంచిచెడులమీద, దేశ భవిష్యత్తుమీద తీర్పు చెప్పగలవారు, చెప్పతగినవారు ప్రజలే.

ఈ వారం విశేషాలు

ఏ. ఐ. సి. సి. కబుర్లు

ఇండికేట్‌వారి ఏ. ఐ. సి. సి. సమావేశం ఢిల్లీలో అనుకున్నట్టే జరిగింది, ముగిసింది. అంతా ఇందిరమ్మకు జై అన్నారు. నిజలింగప్ప డౌన్ అన్నారు. నిజలింగప్పను కాంగ్రెస్ అధ్యక్షతనుండి తొలగించివేశామన్నారు. తాత్కాలిక అధ్యక్షులుగా సి. సుబ్రహ్మణ్యంను ఎన్నుకున్నారు. రేపు డిసెంబరు 26కల్లా బొంబాయిలో జరిగే ప్లీనరీ సమావేశంలో క్రొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారట.

మొత్తం ఇండికేట్-సిండికేట్ కల్పిన ఏ. ఐ. సి. సి. లో వున్న 705 మంది సభ్యుల్లో ఈ ఇండికేట్ ఏ. ఐ. సి. సి. కి 440 మంది నిజంగా వచ్చినట్టు లెక్క లేశారు. దూరలే లెక్కలతో సంతృప్తిపడకుండా ఫోటోగ్రఫీ దాఖలాలుకూడా పెట్టుకున్నారట. వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన ఎ. ఐ. సి. సి. సభ్యులంతో ఇందిరమ్మ విడివిడిగా ఫోటోలు తీసుకున్నదట, ఎందుకైనా మంచిదన్నట్టు.

ఇక ఈ ఇండికేట్ కాంగ్రెస్ కార్యవర్గం 'ఎన్నిక'కూడా జరిగిపోయింది. అందులో సభ్యులు వీళ్లు- శ్రీమతి ఇందిరమ్మ, శ్రీయుతులు జగ్జీవన్‌రామ్, ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, వై. బి. చవన్, బ్రహ్మానందరెడ్డి, మోహనలాల్ సుఖాడియా, ఉమాశంకర్ దీక్షిత్, శంకరదయాళ్ శర్మ, బి. పి. నాయక్, డి. పి. మిశ్రా (వీరంతా గతంలో నిజలింగప్ప కాంగ్రెస్ కార్యవర్గంలో వున్నవారే) వీరుగాక క్రొత్తవారు- హితే. బి. బహుగుణ, కె. ఆర్. గణేష్, విద్యాచరణ్‌శుక్లా, చంద్రజిత్ యాదవ్, సిద్ధార్థశంకరరే, సయ్యద్‌మీర్ ఖాసిం, కె. కరుణాకరన్, కె. మల్లప్ప, డి. సంజీవయ్య శ్రీమతి నందినీశతపతి. వీళ్ళుగాక ప్రత్యేకాహ్వానితులుగా బరోడా రాజా, టి. టి. కె., నందా వగైరాలుకూడా వున్నారు. అయితే ఇక్కడొక గొడవ. ఇటీవలదాకా 1966 దాకా కమ్యూనిస్టుగా వుండి, ఇప్పుడుకూడా కమ్యూనిస్టుదేశాల దౌత్యాధికారులతో సంబంధాలు పెట్టుకొనున్న కె. ఆర్. గణేష్, చంద్రజిత్ యాదవ్, శ్రీమతి నందినీశతపతివంటి వారికి కార్యవర్గ సభ్యత్వాలివ్వడం తగునా అంటూ కొందరు ఇందిరమ్మతో గట్టిగానే మొరపెట్టుకున్నారట; మరికొందరు నసుక్కున్నారట.

మరికొందరు బెదిరింపులకు కూడా దిగుతున్నారు చూడండి: శ్రీమతి నందినీశతపతికి కార్యవర్గ సభ్యత్వమిచ్చినందుకు ఒరిస్సా పి. సి. సి. అధ్యక్షుడు రేపు బొంబాయి ఎ. ఐ. సి. సి. కి రాను పొమ్మంటున్నాడు. మరికొందరు సభ్యులు రేపు డిసెంబరు 26 తేదిలోగా ప్రీవీపర్సులు రద్దు చేస్తేతప్ప బొంబాయి సభలకు హాజరు కాబోమంటున్నారు. సరే మన బ్రహ్మానందరెడ్డి సంజీవయ్యకు అధ్యక్షత నిస్తే చూడు పించేస్తానో అన్నాడనుకోండి.

ఇక పోతే పార్లమెంటరీబోర్డు సభ్యుల దగ్గరకూడా పెద్దపేచీలే ఎదురైనట్టున్నవి. ఇందిరమ్మ, చవన్, జగ్జీవనరామ్, ఫక్రుద్దీన్‌లను మాత్రం తాత్కాలికాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంగారు పార్లమెంటరీబోర్డుకు అపాయింట్ చేసి, మిగతా సభ్యుల దగ్గర పెద్ద గొడవేర్పడి - నా కెందుకీపీకి బొంబాయి సమావేశంలోనే తేల్చుకోండంటున్నాడట. చూడబోతే మళ్లీ పాతమామూలు ముఠా వ్యవహారాలే తాండవిస్తున్నట్టున్నాయి.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. ఖర్చు 2 లక్షలంటున్నారుగానీ ఇంకా ఎక్కువేనుం దొచ్చు. తవి లాభశ్చే మూడోవంతట.



ఇందిరమ్మ కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం.

ఏమైతేనేం, పైన రెండు కాంగ్రెస్‌లు తయారయ్యాయి. క్రమేణా క్రిందకు పాకుతుంది చీలిక. అతుల్యఘోష్ చేతుల్లో వున్న పశ్చిమబెంగాల్ పి. సి. సి. కార్యవర్గాన్ని రద్దుచేసేసి, ఆ స్థానంలో ఒక అడ్‌హాక్ కమిటీని వేశాను పొమ్మన్నాడు సుబ్రహ్మణ్యం.

అట్లానే సిండికేటీయుల చేతుల్లోవున్న తమిళనాడు, మైసూరు, గుజరాత్ పి. సి. సి.ల స్థానే అడ్‌హాక్ కమిటీలను వేయబోతున్నాడు. వాళ్ళు వీళ్ళనూ, వీళ్ళు వాళ్లనూ తీసేశాము పొమ్మంటూ పోతుంటే ఇక వాళ్ల కాంగ్రెసూ, వీళ్ల కాంగ్రెసూ వేర్వేరుగా పుట్టబోతాయి.

ఇక ప్రస్తుతానికి నిజలింగప్ప చేతుల్లో వున్న ఢిల్లీ జంతర్‌మంతర్ రోడ్డులోని ఏ. ఐ. సి. సి. కార్యాలయంలో పనిచేసే మొత్తం 80 మంది సిబ్బందిలో 68 మంది

—కొరవ 12 వ పేజీలో

జనవాణి

మద్రాసుకు నెల్లూరు బియ్యం-పర్మిట్ల కోత!

ముప్పయి సంవత్సరాలుగా మద్రాసులో ఉద్యోగరీత్యా కాపురంవుంటున్నాము. నాకు నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా ఇన్నపాళెం మజరా వల్లా ప్రోలులో వున్న భూములవలనవచ్చు మక్తా ధాన్యంనుండి నా కుటుంబసభ్యుల భోజనం కొనము మద్రాసుసిటీ రేషనింగు అధికార్లు లెక్క కట్టిన క్వి. 8-82 కిలోగ్రాముల బియ్యము ఒక సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్‌నుండి మద్రాసుకు తీసుకొనిపోవుటకు నో అబ్జక్షన్ సర్టిఫికేట్‌ను యిచ్చివున్నారు. ఇదే ప్రతిసంవత్సరము నో అబ్జక్షన్ సర్టిఫికేట్ యిచ్చుట, మేము నెల్లూరు డి. ఎస్. ఓ. గారివద్ద ఆ ప్రకారము దఫాలవారిగా పర్మిట్లద్వారా బియ్యం తీసికొనిపోవుట జరుగుచున్నది.

కాని ఈ సంవత్సరము మా నియమ నిర్ణయప్రకారం పర్మిట్లమీద 11-4-69 తేదిన 148 కిలోగ్రాములకు, 4-6-69 తేదిన 416 కిలోగ్రాములకు, కల్లు 564 కిలోగ్రాముల బియ్యము ఎత్తుకొని పోయివున్నాము. మరల కొరవబియ్యం 288 కిలోగ్రాములు 20-4-70 వరకు తీసికొనిపోవలసియున్నది. ఇందుకుగాను 15-11-69 నెల్లూరుజిల్లా సప్లయి ఆఫీసరువారి ఆఫీసుకుపోగా- మద్రాసుగవర్నమెంటువారు ఉత్తర్వుచేసిన క్వి. 8-82కి.గ్రా. బియ్యంలో 2/3 భాగము మాత్రమే ఆంధ్రప్రదేశ్‌నుండి ఎత్తుకొనిపోవుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వుత్తర్వులు సవరించినట్లు తెల్పబడినది. ఇప్పుడు వున్నట్టుండి ఈ ఉత్తర్వులు సవరించవల్సి

—కొరవ 12 వ పేజీలో

రాజకీయాలు మంచి రసకందాయంలో పడ్డాయి!

మన రాజకీయాలు మంచి రసకందాయంలో పడినవి. ప్రజలకు మళ్లీ రాజకీయాలంటే రుచి కలిగినది. రాజకీయ వాదులకు కొత్త పుంత దొరికినది; కేవలం పదవులు పొందుకోవడం లేక పదవులు పొందినవారిని పదవులు రానివారు ఈర్ష్యతో చూడడం - ప్రతిపక్షాలవారైతే తమ తమ దృక్పథాల ననుసరించి ఊకదంపుగా విమర్శలు దంచివేయడం, అప్పుడప్పుడు ఉమ్మడి కార్యం కోసమని కలియడం - అంతలో మళ్లీ విడిపోవడం - ఇటువంటి నిత్య నైమిత్తిక లాంఛన వ్యవహారం కాకుండా, మస్తిష్కాలను బాగా మరమ్మత్ చేసుకొని, గుండెలనేవి ఎక్కడ పారేశారో అక్కడికి వెళ్లి తెచ్చుకుని మళ్లీ తగిలించుకుని, రాజకీయవాదులంతా 'అశ్వరథ, అశ్వరథ' అనే ధోరణితో రంగప్రవేశం చేసినారు. నిరర్థక జీవనులు కాకుండా, ఈ సమయంలో చరితార్థులు కావలెనని వీరు సంకల్పించుకున్నారు. ఈ మార్పుకు మేము స్వాగతం పల్కుతున్నాము.

ఈ మార్పులోని విశేషాలను ఒక్కొక్క దానిని పరిశీలిద్దాం. ఆరంభంలో స్వతంత్ర-జనసంఘాలతో కాంగ్రెస్ ప్రెసిడెంటు కలిసిపోయినాడన్నారు. అదెంత వరకు నిజమో రూఢిగా మనకు తెలియదు గాని, ఈపార్టీలు రెండు ఆయనలో లీనమై పోయినవి. సిండికేట్‌వారు సోషలిజమును - ఇందిరాగాంధీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ తీర్మానిస్తూ వున్నా, ఈ పార్టీలు సిండికేటును వదలడం లేదు.

రెండవ విశేషం: సాధారణంగా రజాక్ తప్పిదాన్ని ప్రభుత్వం అంగీకరించి, దినేశ్‌సింగును డిస్మిస్ చేసివుండేది. అది కలహాకాండలో పడేటప్పటికి, ఓటలు అందు, అందు ఓటలు అనేది. సెక్యులర్ పంథాపై నడుస్తున్న ప్రభుత్వాన్ని హేళన చేసినవారంతా ఆ పంథాను ఎందుకు ప్రభుత్వం విసర్జించిందని గర్జించారు.

మూడవ విశేషం: సంయుక్త సోషలిస్టుపార్టీ (లోహియాపార్టీ) తన మూల విరాట్ నేర్పించిపోయిన పాఠాన్ని ఇంకా వల్లెవేసుకుంటూ, కాంగ్రెస్ రెండు ముక్కలైనా తృప్తిచెందక, కాంగ్రెసును విరోధించే శక్తులతో కలిసి పోరాడుతున్నది. ఇందులో ఒక చిత్రమున్నది. ఇంత దీక్షగా పార్టీ సంస్థాపకుని అడుగుజాడల్లో నడిచినా, దీక్షకు భంగం కలిగినది. ఈనాడు ఈ పార్టీ కేవలం కాంగ్రెస్‌పార్టీని విరోధించడంలేదు. అందులోని ఒక ముక్కను విరోధిస్తూ, రెండవముక్కకు పరోక్షంగా బలమిచ్చినట్లవుతున్నది.

టెక్నికల్‌గా రెండుముక్కలు సోషలిజంలోనే వున్నట్టున్నవి. కాని సంయుక్త సోషలిస్టుపార్టీవంటి సోషలిస్టు పక్షం ఇందులో ఏ ముక్కను సహజంగా బలపరచవలెననే సంగతికూడా గంభీరంగా విచారించవలసిన విషయం.

ఈ తగాయిదాలో, ఇతరులవలె గాక, తాము తటస్థంగా వున్నా కొంతవరకు బాగా వుండేదేమో?

నాల్గవ విశేషం: వీరనారీమణులు ఉభయపక్షాలా వున్నారు.

అయిదవ విశేషం: అశోకమెహతవంటి సోషలిస్టు (యువకులకు ఆదరణీయుడు) సిండికేట్ వైపున వున్నాడు. చవాణ్ ఇండికేట్‌వైపుకు వచ్చివున్నాడు. అనగా ఇటునుంచి అటు ఒకరు పోతే, ఒకరు అటునుంచి ఇటు పార్టీ వారు! తూకం సరిపోయిందో లేక మొగ్గ ఇండికేట్ వైపుకే పడినదో?

కమ్యూనిస్టుపార్టీలు రెండూ ఇండికేట్ పక్షాన్ని బలపరుస్తున్నవి కాని మార్క్సిస్టుల దృక్పథం విశిష్టంగా వున్నది. సాధారణంగా కమ్యూనిస్టు-మార్క్సిస్టు గ్రూపులలో కమ్యూనిస్టుల సామ్యభావం గమనించదగి వున్నప్పటికీ, ఈ విషయంలో దేశంలోని పార్టీలన్నిటికంటె సైంటిఫిక్ దృక్పథాన్ని మార్క్సిస్టులు కనపరచినారని చెప్పక తప్పదు. ప్రజాసోషలిస్టుపార్టీ

వారం వారం

కమారమి ఇటువంటి దృక్పథాన్నే వెల్లడించినది.

పల్లెటూళ్ళలో అంటూ వుంటారు - అన్నీ తెలిసినవాయన అమావాస్య పొద్దున్న ప్రయాణంచేస్తే, ఏమీ తెలియనివాడు ఏకాదశి పొద్దున్నే ప్రయాణమైనాడు - అని. ఆ విధంగానే రాజకీయాలలో ఆరితేరిన మహాయోధులు, కురువృద్ధులు, మహాపండితులు అంతా బోర్లపడిపోతే, ఉగ్రవాదులు - ఉద్దండపిండాలు అనిపించుకున్న వారే సరైన దృక్పథాన్ని వెల్లడించారు.

ఇందిరాగాంధి ప్రభుత్వం చేసేపనిని బట్టి దానికి సహకారం ఇస్తాము - ఇదీ వారన్నమాట. చక్కని విధానం. కాదంటారా?

ఐతే రాజ్యాంగాన్ని బద్దలుచేయడం తమ విధానమని మార్క్సిస్టులనకపోతే వారికి నిద్రపట్టదు. అదొక ఊతపదం.

నిజానికి, ఏ రాజ్యం వస్తే అందుకనుగుణమైన రాజ్యాంగం రానేవస్తుంది. మార్క్సిస్టుల రాజ్యంవస్తే వారికిష్టమైన రాజ్యాంగంవస్తుంది. ఈ లోగా రాజ్యాంగం మీద యుద్ధం ప్రకటించడం అనవసరం. ఐనా, ఆ విధంగా చేస్తేగాని తమ విప్లవ పూరత్వం ప్రకాశమానం కాదని, నిజాయితీగల మార్క్సువాది ఆ విధంగానే చేస్తూ వుండవలెనని వీరి అభిప్రాయం.

రాజ్యాంగంమీద వీరు ప్రకటించే యుద్ధం రాజ్యాంగానికి చేసే అపకారం కంటె వీరి పార్టీకే ఎక్కువ అపకారం చేస్తుంది. ఎదటివారు వీరిమీదకు దూకడానికి వీరు సాధన సామగ్రి తయారు చేసి ఇస్తున్నారు.

ఇదంతా ఎట్లా వున్నా, ఈ సమయంలో, ఈ సంక్షోభంలో మెదడుమీద తలకాయ నిల్పుకుని - ఇంద్రతో ఆలోచించి, సముచితమైన వైఖరిని ఒక ప్రతిపక్షరీత్యా ప్రకటించడంలో మార్క్సిస్టులే మార్కులు తెచ్చుకున్నారు! రాజకీయాలలో ఇటువంటి వింతలు - వినోదాలు ఎన్నో?

• • •

పూర్వం, నెహరూ జీవితకాలంలో పణిక్కర్ అనేవాడు: "మన దేశంలో ప్రభుత్వం, ప్రతిపక్షం రెంటికి నాయకుడు నెహరాయే!" అవిధంగానే సాగింది కథ.

స్వతంత్రపార్టీ వచ్చి సోషలిజమనేది ప్రజలకు గొప్ప సౌఖ్యాన్ని చేకూర్చదు - ఫ్రీ ఎంటర్‌ప్రెయిజ్ అనగా పోటీవుండే ఆర్థికవ్యవస్థలో ప్రజలకు న్యాయం జరుగుతుంది - ఇందులో కొందరు కోట్లకు పడగలెత్తినా అశేషమైన జనసామాన్యానికి ఆదరణీయమైన జీవనస్థాయి కలుగుతుంది - అని చెప్పేవరకూ, దేశంనిండా (కాంగ్రెస్ లోపల, వెలుపల) అందరు సోషలిస్టులే కదా!

ఇప్పుడు కాంగ్రెస్‌లోనే రెండు డెమోక్రటిక్ సోషలిస్టుపక్షాలు - అందులోనే టి.ఎస్. కొండయ్య ఒకదానిలో, కాట్లం శ్రీరామమూర్తి మరొకదానిలో చేరినారు. కొట్లం పక్షాన్ని కొండయ్య పక్షం ఎదిరిస్తుంది. అనగా ఒక సోషలిస్టుపార్టీని ఇంకొక సోషలిస్టు ఎదిరిస్తుంది.

ఇందుమూలాన ప్రతిపక్షాలలో మళ్లీ పెద్దపార్టీ సోషలిస్టుపార్టీగా సిద్ధమైంది.

అందువలన మనకిప్పుడు ప్రభుత్వంలో ఒక సోషలిస్టుపార్టీ, ప్రతిపక్షాన అనేక సోషలిస్టుపార్టీలు (నిజలింగప్ప కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీలు), ముఖ్యంగా మూడు, రెండు కమ్యూనిస్టులు + డి. ఎం. కె. (ఇది సోషలిస్టుసంఘాను అంగీకరించేదే!) జనసంఘంలోని ఆర్థిక కార్యక్రమం ఈ పార్టీల కార్యక్రమానికి చాలవరకు సమీపం. విదేశీ నీతికూడా అంతదూరంకాదు. త్వరలో జనసంఘంలోని రాడికల్ భాగం చీలి మిగిలిన సోషలిస్టుపార్టీలలో కలిస్తే మనం ఆశ్చర్యపడరాదు.

మిగిలింది స్వతంత్ర ఒక్కటి. ప్రతిపక్షాలలో సోషలిస్టు విధానాన్ని ఎదిరించి నిల్చేది!

• • •

ఇటీవల ప్రధానమంత్రి వర్గీయులలో అధికోత్సాహంగలవారు చూపిన దూకుడుకు జవాబుగా కాబోలు ప్రధానమంత్రి ఇంటిఎదుటకు జనసంఘం తన వలంటీర్లను పోగుచేసి తెచ్చి నిల్పి రాజీనామా యివ్వవలెనని కోరుతూ, ఇంట్లోకి పార్లమెంట్ మెంబర్లను పంపినది.

—కొరవ 10 వ పేజీలో

ఫుల్లర్ పథకం : గాంధీ బోధలు

అపోలో-12 అద్భుతంగా పని చేసినది. గాలివానలో పైకివెళ్ళిన వాహనం వ్యోమగాములను భద్రంగా చంద్రమండలాన దింపినది. మునుపు అక్కడ వదలి వచ్చిన సర్వేయర్ సాధనం దగ్గర దిగవలెనని అపోలో-12 వ్యోమగాములలో ఒకరనుకోవడం, సరిగా అతడనుకున్న స్థలంలోనే దిగడం జరిగింది. స్వప్నాలు నిజమవుతున్నవి.

ఇది అమెరికన్ల ఘనకార్యమైనా, రష్యన్లు శ్లాఘిస్తున్నారు. రష్యాపై అభిమానంగలవారుకూడా అమెరికన్ వ్యోమగాములకు జేజేలు పల్కుతున్నారు.

అంతరిక్షాన చేసే కార్యక్రమాలలో అమెరికన్లు రష్యన్లు కలవుగోలుగా కృషి చేయవలెనని లోగడనే అనుకున్నారు.

ఇది శుభమైన పరిణామం.

• • •

ఇంతేగాక, అతి భయంకరమైన మారణాయుధాల తయారీలో ఇద్దరు రాజీపడవలెనని ఆలోచిస్తున్నారు. కాని రక్షణశాఖల ముఖ్యులలో ఈ రాజీ అంగీకారంగా లేదు. ఎదటివారికంటె కాస్త పైచేయిగా వుండేవరకు ఆయుధాల వృద్ధిచేసి అపివేతామని వారి సలహా. ఎప్పటికప్పుడు ఆ సలహా వారిస్తూనేవుంటారు. రాజీ ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఆ సలహా వస్తూనే వుంటుంది.

ABM—MIRV—వీటిమీద ప్రస్తుతం చర్చ జరుగుతున్నది. ఎదటివారు ప్రయోగించే సాధనాలను కనిపెట్టి ముందుగానే దారిలో వాటిని అడ్డుకొనే విధానం మొదటిది. ఎంతదూరమైనావెళ్ళి అక్కడి లక్ష్యాన్ని ఛేదించే సాధనవిధానం రెండవది. ఈ రెంటిలో రష్యా అమెరికాలకు సామగ్రి-ప్రావీణ్యం కావలసినంత వున్నదిగనక ఇంతట ఆ బాపతు నిర్మాణం అవుతేతామని రాజ్యముఖ్యులు సంకల్పించారు. ఎందుకంటే, ఇది కొనసాగితే, ఆ రాజ్యాల ఆర్థిక విధానాన్ని కడకు దెబ్బతీయవచ్చును. విపరీతమైన ఖర్చుతో గూడినపని ఈ బాపతు నిర్మాణం.

ఐనా, లోపల మళ్లీ భయం. ఎదటివారు తమకు తెలియకుండా ముందుకు వెళ్తే? అందుకని ఉభయులం చర్చించు

లోకవృత్తం

కుని ప్రపంచ సముఖంలో ఒక ఒప్పందానికి వస్తామని అనుకున్నారు. రష్యా, అమెరికాల పరిపాలకులు. వారి, వారి రక్షణశాఖలు ఎంతవరకు వారికి ప్రోత్సాహమిస్తాయో తెలియదు.

అమెరికాలో అభిప్రాయం చాలవరకు ఈ విషయంలో రష్యాతో రాజీకి అనుకూలమైనది. ఇప్పుడు రష్యా రాకెట్‌సేనల కమాండర్ క్రియిలోవ్ చేసిన ప్రకటన అందు కనుకూలమనే మనం భావించవచ్చును. రష్యావద్ద యిప్పుడున్న సాధనాలు ప్రపంచంలో ఎక్కడనైనాసరే ఒక లక్ష్యాన్ని అతి శీఘ్రంగా, అనివార్యంగా తప్పిపోకుండా దెబ్బతీయగలవని క్రియిలోవ్ తెలియజేశాడు.

రష్యా, అమెరికాల శాంతిప్రియత్వం ఏ రూపంలో వున్నదో గమనించారా? ఎదటివారిని సంహారించడానికి అవసరమైనంత సామగ్రి పోగుచేసుకుని, నిర్భయంగా, శాంతివచనం పలుకుతున్నారు. ఆ శాంతి వచనానికి బలం వున్నది. దానికి ఫలితం కూడా వస్తుంది.

ఐతే ఇది ఎల్లకాలం కొనసాగే విధానం కాదు. ఈ రాజ్యాల పోకడలోనే మార్పు రావలసివున్నది. ఇతరదేశాల ఒత్తిడివలన, ప్రపంచ పరిస్థితుల ప్రాబల్యం వలన ఆ మార్పు రావచ్చును. అంతవరకు ఇంతే.

• • •

ఆ మార్పు బక్‌మాన్స్టర్ ఫుల్లర్ పథకం ప్రకారం రావచ్చును. జవాహర్‌లాల్ నెహరూ స్మారక ప్రసంగంచేస్తూ, ఈ సుప్రసిద్ధ భవననిర్మాత ప్రపంచ మానవ నిర్మాణం కోసం నవంబర్ 13 వ ఢిల్లీలో విజ్ఞానభవనంలో ఒక పథకాన్ని సూచించారు.

1985 లో ప్రపంచం కనివిని ఎరుగని జీవనప్రమాణాన్ని, ఈ పథకానుసారం అనుభవిస్తుంది.

ప్రపంచంలోని యువజనులంతా కలిసి వర్గరహిత సహకారపూర్వక, ఐక్యమానవ ప్రపంచంకోసం పాటుబడవలెనని ఆయన కోరినారు.


భవనాలు నిర్మించడంలో ఆనందించిన ఫుల్లర్ తన భవనాల సంగతి లోకంలో ఎందరు మానవులకు తెలుసును అనే విషయం ఆలోచించివుంటారు. మానవ మందిరం అనే భవనాన్ని నిర్మించడంలో ఆయన కవ్పటినుండీ అపరిమితమైన ఆనందం అనుభవానికి వచ్చి వుంటుంది.

ఈనాడు ఒక గంట శ్రమపడితే అమెరికాలో ఉత్పత్తి అయ్యేదాని విలువకు, ఆ గంట శ్రమకు ఇండియాలో ఉత్పత్తి

—కొరవ 10 వ పేజీలో

దుర్గా సిమెంటుతో

నిర్మాణపు పనులను త్వరితంగా, సక్రమంగా సాగించండి



DURGA CEMENT

దీ ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్ విజయవాడ

AC-102 (TEL)

రైతు లోకం

మెట్టతాలూకాల వ్యవసాయ సమస్యలు : రైతుల అవస్థలు

శ్రీ దొడ్ల బాల
భాస్కరచౌదరి
బి. ఎస్‌సి. (అగ్రి)

నేను యిటీవలే ప్యాసైన వ్యవసాయ పట్టభద్రుణ్ణి. దాదాపు 6 నెలలనుండి ఇంటి వద్ద ఖాళీగా వుంటున్నాను. ఈ గడువులో నా అనుభవాలను, పరిశీలనను, మా ప్రాంతాల దురవస్థనుగూర్చి చేతనైనంత వరకు వ్రాయాలనివుంది.

కావలి తాలూకాలోని పడమటి పల్లెలకు (అన్నలూరు, కలిగిరి, చింతలదేవి, గొట్టిగుండాల వగైరా) చెప్పుకోదగ్గ నీటి వసరులు, చెరువులు లేవు. మోపాడు ప్రాజెక్టు క్రింద కొద్దిమందికి మాత్రమే మాగాణివుంది. ఇదీ మూడో దఫాకొకసారి పండితేనే పదివేలనుకుంటారు రైతులు. మిగతావన్నీ చిన్న చెరువులు. వరుణ దేవుడు చిన్నచూపుచూస్తే, నియ్యం నైవేద్యానికికూడా కరువే! ఇదీ పరిస్థితి. కాకపోతే, ఒక్కొక్క రైతు ఎక్కువద్దుంతో తీరికలేనంతగా కిరాయి నేలలు, పట్టాలు దున్ని జొన్న, కాయధాన్యం, అరిక పైర్లు వేస్తారు. వీటివల్ల అసలు పెట్టుబడి, కష్టము తీరకపోగా నష్టాలకు లోనుకావల్సివస్తూవుంది.

ఇకపోతే, ఈ సంవత్సరం మామూలు అంచనాలనుదాటి వర్షాలు పడ్డాయి (ఆగష్టులోను, సెప్టెంబరు ఆఖరులోను). గత రెండుమూడేండ్లలాగే వరి పండదనే వుద్దేశ్యముతో నారుకూడా పోసుకోలేదుపాపం! నీళ్ల వచ్చాయన్న సంతోషంతో వ్యయప్రయాసలకోర్చి నెల్లూరు దరిదాపులకు పరుగెత్తి నార్లు కొని నాటావేసినారు. కొంతమంది డబ్బు వసతి వున్నవాళ్లు రసాయనిక ఎరువులుకూడా వేశారు.

ఇంత ఖర్చులుపెట్టి నాటారుగాని, ఈ సంవత్సరం విపరీతమైన తెగుళ్లు సోకాయి. కొన్నిచోట్ల పైర్లు పూర్తిగా దెబ్బతిన్నవి. ఈ పైర్లుచూచి, ఆందోళనతో రైతులు మందులకొరకు ఎగబ్రాకుతున్నారు. ఒక్క వ్యవసాయ విస్తరణాధికారిగాని, గ్రామసేవకుడుగాని, ఆపైరుకు సోకిన పురుగేమిటో, దానికి వేయవలసిన మందులేమిటో తెల్పలేకపోయారు. అసలు వాళ్లు హెడ్‌క్వార్టర్సు దాటిరానేలేదు. వ్యవసాయ పట్టభద్రులకోర్సు చదివేటప్పుడు ఎంతెంతో చేయాలని, వ్యవసాయాభివృద్ధి సాధించాలని తలుస్తాం. తీరా ఆచరణ దగ్గరకొచ్చేటప్పటికి ఏమనీ జరగదు. రైతులు అంగళ్లలో అడుగుతారు. వాళ్ళేదో యిస్తారు. వీళ్ళు చల్లేస్తారు. చల్లవలసిన పద్ధతి తెలియక, ఎంత చల్లాలో తెలియక యిష్టం వచ్చినట్లు మందులు వాడేస్తారు. కమచేలో పురుగు తొందరగా చావాలనే ఆతృతలో కొందరు ఒక డబ్బా ఎండ్రిన్ నాలుగు గాలన్ల నీటిలో కలిపి చల్లవలసింది, నాలుగుడబ్బాలమందు నాలుగు గాలన్ల నీటిలో కలిపిచల్లారు. ఈ తెగుళ్ళనైనా ముందుగా తెలుసుకొనలేకపోవటంవల్ల, పూర్తిగా చేయిదాటిపోయింది.

జిల్లా వ్యవసాయశాఖాధికార్లవంటి పెద్ద వుద్యోగులగూడా తరచు యీ ప్రాంతాలకు రాలేదు. వాళ్ళెప్పుడూ దగ్గరగాఉన్న నెల్లూరుతాలూకా, కోవూరు తాలూకాలలో ఎక్కువ— తిరుగుతున్నట్లుంది. మా మెట్ట ప్రాంతాల్లోకదా ముఖ్యంగా వాళ్ళ సలహాలు కావల్సింది. ఈ ప్రాంతంలో చదువుకున్నవాళ్ళు చాలా తక్కువ. అధికార్లు కొన్ని వ్యయాలవు యిబ్బందులు ఎదురైనా ఈ ప్రాంతాలు సందర్శించాలి. సలహాలివ్వాలి. పాటింపచేయాలి.

ఇక రాజకీయనాయకులు, మంత్రులు నెల్లూరు జిల్లాలోనికి వస్తారు. కాని కావలి తొంగిచూడలేరు. వారికెలా తెలుస్తుంది ఇక్కడి రైతులు ఎంత దురవస్థలపాలవుతున్నారో?

ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో గణనీయమైన పురోభివృద్ధి సాధించగలమనే నమ్మింది. దానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు నియమింపబడ్డారు. వారిద్వారా వ్యవసాయాభివృద్ధి సాధించాలని కలలుగన్నారు. కాని ఆచరణలోనికివచ్చేటప్పటికి కలలైపోతున్నాయి. విశేష

—తరువాత 8 వ పేజీలో

వేమనపై 'నార్ల' గారి రెండు ఆంగ్ల గ్రంథాలు

మొదటినుండి మన సనాతనులచేత అణగద్రొక్కబడుతూవచ్చిన వేమన– పాశ్చాత్య పండితులు చేసిన పరిశీలన

తెలుగు మహాకవి వేమన్నపై ఇంగ్లీషులో ఇటీవల రెండు మంచి గ్రంథాలు వెలువడ్డాయి. ఈ రెండూ కూడా ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ నార్లగారు వ్రాసినవే. ఒకటి – Vemana by V. R. Narla– వేమన జీవిత సాహిత్యాలనుగూర్చి వున్నంతలో సర్వసమగ్రంగా, సమ్యగవగాహనతో కూలంకషంగా దర్శించిన గ్రంథం. ఢిల్లీ, కేంద్ర సాహిత్య అకాడమీవారు –మేకర్స్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్ (makers of Indian literature)– శ్రేణిలో ప్రచురించిన గ్రంథం.

రెండవది– Vemana, through Western eyes: Edited by V. R. Narla– ఎం. శేషాచలం అండ్ కో వారు ప్రచురించారు. వేమనగూర్చి పాశ్చాత్య పండితులు– ఫ్రెంచి సన్యాసి జె. ఎ. దుబాయిస్ (J. A. Dubois), బ్రౌన్, మెక్డొనాల్డ్, గోవర్, కాంప్‌బెల్ హెన్రీబవర్స్ ముర్డాక్, టార్బెట్, గ్రిబిల్, సి. ఆర్. రెడ్డి వగైరాలు వ్రాసిన వ్రాతలన్నిటినీ ఎక్కడెక్కడో మరుగుపడిన వాటన్నిటినీ నార్లగారు సేకరించి విపులమైన పీఠికతో ఈ గ్రంథరూపంలో సంకలనం చేశారు.

ఇంతకాలం 'అణగద్రొక్కబడివుండిన' వేమన సాహిత్య సంపదనంతా నార్లగారు వెలుగులోకి తెచ్చారు.

వేమన ఇంతకాలం అణగద్రొక్కబడి వుండినాడా? కాకమరేమిటి– అంటారు నార్లగారే. మన తెలుగు సాహిత్య చరిత్రకారులెవరూ యిటీవలి కాలందాకా వేమనను 'మహాకవి'గా అటుంచి, అసలు 'కవి' గానే పేర్కొనలేదు–అనే సాక్ష్యాలను అందిస్తున్నారు చూడండి నార్లగారు:

గురజాడ శ్రీరామమూర్తిగారి "ఆంధ్ర కవుల జీవితములు"లో గానీ; 1899 లో కందుకూరి వీరేశలింగం పంతులుగారు వెలువరించిన 'ఆంధ్రకవుల చరిత్రము'లో గాని వేమన ప్రస్తావనే కానరాదు.

తన ఈ కవుల చరిత్రలో ఎందరో మైనర్ కవులనూ, పిల్లకవులనూ మరుగుపడిన మరుగుజ్జు కవులనుగూర్చి పేజీలు పేజీలు వ్రాసిన వీరేశలింగంగారు వేమనగూర్చి పూర్తిగా వదిలేశారు! ఎన్నో చేర్పులతో 1917 లో మళ్ళీ ఈ గ్రంథం ద్వితీయ ముద్రణ వెలువడి మొత్తం 220 కవుల చరిత్రగా కన్పట్టినా అప్పుడు సైతం వేమన ఎక్కడా కానరాడు.

ఇంకా ముందుకు వెళ్ళి ఈ గురజాడ శ్రీరామమూర్తి, వీరేశలింగంగార్ల కంటే ముందువెళ్ళి చూచినా అంతే. దాదాపు భారతీయులు వ్రాసిన తొలి ఇంగ్లీషు గ్రంథాల్లో ఖ్యాతికెక్కిన, కావలి వీరాస్వామిగారు 1829 లో ప్రచురించిన Biographical sketches of Deccan poets (దక్కనీకవుల జీవిత చిత్రణలు) లో మొత్తం 108 కవులను గూర్చి, అందులో తెలుగు కవులైనవారు 47 మంది గూర్చి వ్రాసివుంచినటువంటిలోకూడా మనకు వేమన కానరాడు.

ఇట్లా మన తెలుగు సాహిత్య చరిత్రకారులు, పండితులు వేమనపట్ల మౌనమే వహించారు. ఏదో ఉన్నావన్నట్లు ఆయన్ను తొత్తిగా ఎరగనట్టే దాటవేశారు. ఆయన్ను గూర్చిన రెపరెప్పు – ప్రశంసగాని, దూషణ కాని– మనకెక్కడా దొరకకుండా చేశారు. దీన్నే నార్లగారు 'amazing conspiracy of silence' అన్నారు. 1914 లో సి. ఆర్. రెడ్డిగారు తన 'కవిత్వతత్త్వ విచారం'లో తొట్టతొలుతగా వేమన్నకు మహాకవి బిరుదిచ్చి పేర్కొన్నంతవరకూ తెలుగు సాహిత్య విమర్శకులెవరూ వేమనపేరు వుచ్చరించనేలేదంటారు నార్లగారు. ఆశ్చర్యంగా లేదూ, కమవిచిత్రంగాలేదూ ఈ విషయం!


అంతేకాదు, ఈ అంశంకూడా గమనార్హమైనదే.

వేమన పద్యాలను క్రోడీకరించి

—తరువాత 8 వ పేజీలో

వేమన– వినుగ పట్టన్న

నెల్లూరు వర్ధమానసమాజ ఆధ్వర్యంలో జరిగే కవిజయంతుల శ్రేణిలో ఏటేటా వేమనజయంతి జరిపేందుకు శ్రీ వినుగ పట్టాభిరామరెడ్డిగారు వ్యక్తులకి 4 వేల రూపాయలతో శాశ్వతనిధి ఏర్పర్చి దానిపై వచ్చే రాబడితో వేమనసాహిత్యోపన్యాసాలను ఏర్పాటు చేసేందుకు అంగీకరించారు. ఈ పాతకాలి వేమన జయంతి వచ్చే జనవరిలో జరగవచ్చునని కూడా తెలుస్తున్నది.

coromandel
gromor
అన్ని పంటలకు అనువైంది
గ్రోమోర్ అమ్మోనియం ఫాస్ఫేట్ 28-28-0
పుష్కలమైన పంట—అధిక లాభం!

గ్రోమోర్ 28-28-0 మీరు పండించే ప్రతి పంటకు వాడుటవలన ఎకేటా అధిక లాభాలు పొందగలరు.
నత్రజని, భాస్వరామ్లము సమ పాళ్ళలో, అత్యధిక పోషక శక్తి కల్గిగిన రసాయనిక ఎరువు ఈ గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0. ఇందలి నత్రజని అమోనియా రూపంలో నున్నందున పైరుకు పూర్తిగా —వృధాకాకుండా — లభ్యమవుతుంది. ఇందలి భాస్వరామ్లము, అమోనియా రూపంలో నున్న నత్రజనితో కలిసి యున్నందున, పైరుకు కావలసిన భాస్వరము ఎక్కువగా లభ్యమవుతుంది.
గ్రోమోర్ వాడుట వలన రవాణా, కూలీ, నిల్వ చేయుటకగు ఖర్చులు తగ్గును.
ఈ బోర్డును ప్రదర్శించు డిస్ట్రిబ్యూటర్ల వద్ద రైతులకు కావలసిన గ్రోమోర్ ఎరువులు దొరుకును.
coromandel gromor కోరమాండల్ గ్రోమోర్ ఎరువులు
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
120, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్-3, (ఆం. ప్ర.)
CF-8443 TEL
వ్యాపార వివరములకు క్రిందివారితో సంప్రదించండి:—
ఇ. ఐ. డి. ప్యారీ లిమిటెడ్,
66, రాష్ట్రపతిరోడ్డు – సికిందరాబాద్-3. డేర్‌హౌస్ – మద్రాస్-1.



దర్శి టవునులో

జమీన్ రైతోద్యమ కర్త స్వర్గీయ రామానాయుడు విగ్రహ ప్రతిష్ఠాపనా కృషి

జమీన్ రైతుల విముక్తికి తన జీవితాన్ని అంకితం చేసిన చరితార్థుడైన స్వర్గీయ నెల్లూరు వెంకట రామానాయుడు గారి స్మృతి చిహ్నంగా వారి శిలావిగ్రహాన్ని దర్శిలో ప్రతిష్ఠించుటకు ఆ తాలూకా పెద్దలు పూనుకున్నారు. శాసనసభ్యుడు రావిపాటి మహానంద, ఆదమకంటి బ్రహ్మారెడ్డి, వి. అప్పనాచార్యులు, సూరా సుబ్బానాయుడు, షేక్ సులేమాన్ సాహెబు, కాపూరి వెంకయ్య, గొట్టిపాటి కొండయ్య, కాకుమాను సీతారామయ్యగారలు ఈ ప్రయత్నాన్ని ఉపక్రమించి, విరాళాలకు విజ్ఞప్తి చేస్తూ, కరపత్రాలు ప్రకటించారు. వీరి విజ్ఞప్తి సారాంశమిది:–



నల్లపాటి వెంకటరామానాయుడు. జమీందారీ ప్రాంతాల్లో, ముఖ్యంగా వెంకటగిరి ఎస్టేటు ప్రాంతాల్లో వారిని స్వయంగా తెలియని రైతుసోదరులే లేరనడం అతిశయోక్తి కాదు. జమీన్ రైతుల రక్షణకు, వారి సమస్యల వ్యక్తీకరణకు నల్లపాటి వారే 'జమీన్ రైతు' ను స్థాపించి, ఆ పత్రిక ద్వారా తన జీవితాంతం ఒక జ్యోతిగా వెలిగినవారు శ్రీ రామానాయుడుగారు. "మనకొద్దీ జమీందార్ల

నల్లపాటి వారే జమీందారీ విధానం రద్దయితే కాని జమీన్ రైతులకు మోక్షం లేదనే దృఢసంకల్పంతో రైతుసంఘాల ద్వారా తీవ్రమైన ఆందోళన సాగించిన మూలపురుషులు స్వర్గీయ నెల్లూరు వెంక

పాలన", "వారి దౌర్జన్యాల పూర్ణన్నా మన ఎన్నైనాళ్ళు దమ్మిడికి నష్టిరావన్నా" అనే పాటల ద్వారా, పదునైన తన రచనల ద్వారా రైతాంగాన్ని జాగృతం చేసిన వ్యక్తి శ్రీ రామానాయుడు. జమీందారీల రద్దుకు మూలపురుషుడైన నాయుడు గారు దివంగతులై దశాబ్ది కావస్తున్నది. అనుపమానమైన వారి సేవలకు ప్రతీకగా, వారి దివ్యస్మృతికి చిహ్నంగా దర్శి పట్టణంలో శిలావిగ్రహమును నెలకొల్పడం మన గ్రామీణుల విద్యుక్తధర్మంగా ఎంచి యథోచితంగా విరాళాలిచ్చి ఈ సత్కార్యసిద్ధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇదీ– దర్శి నాయకుల ప్రకటన సారాంశం. ఇంతకాలానికైనా ఈ తలంపు కలిగినందులకు, ఈ కృషి ప్రారంభమైనందుకు సంతోషిస్తున్నాము; మహానంద, బ్రహ్మారెడ్డి ప్రభృతులను అభినందిస్తున్నాము. రామానాయుడుగారు మాకు ఆత్మీయుడు కాబట్టి, 'జమీన్ రైతు' అనకుడు కాబట్టి వ్యక్తిగతంగా సంతోషించడంలేదు. ఒక మహోద్యమానికి, కాంగ్రెస్ మహాసంస్థ కూడా తలపెట్టని ఒక విప్లవకర సంస్కరణకు, వీటికి ఎదురీదడంగావుండిన రోజులలో మూలపురుషుడయ్యారు శ్రీ రామానాయుడు. కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య ఆశయాన్ని ప్రకటించినప్పుడు ఎట్లా పరిహాసంగా కనబడిందో, వెంకటగిరిలో జమీందారీలరద్దు ఉద్యమం ప్రారంభమైనప్పుడు కూడా అదేవిధంగానే ఎగతాళిగా భావించబడింది. దేశంలోని జమీందారీల రద్దుకు వెంకటగిరి ఉద్యమమే మూలమో కాదో మాకు తెలియదుకాని, అఖిల మద్రాసు రాష్ట్రంలో మాత్రం జమీందారీల రద్దుకు వెంకటగిరిలోనే బీజంపడిందని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఒక సామాన్యవ్యక్తి, అన్నిటిలో అతిసామాన్యవ్యక్తి, ఒక మారుమూల, ఒక చిన్న నిరసనగా ప్రారంభించిన ఆందోళన ఒక మహోద్యమంగా దావాగ్నివలె వ్యాపించి జమీందారీ వ్యవ

—తరువాయి 11 వ పేజీలో



★ నా మౌనం–ఒక సంజాయిషీ ★★ మాస్కోనుండి మిత్రుడి లేఖ ★★★ కావలికాలేజివారి కొత్తపత్రిక

ఆశ్లేషనుండి దాదాపు వారం వారం కనవస్తూవస్తున్న నీ 'కూనిరాగాల' శీర్షిక ఇటీవల అంతకరచుగా కనపడ్డంలేదేమి లోకలిస్టూ; అడపాదడపా కనపడ్తున్నా పూర్వమున్నంత పుష్టికరంగా లేవేమి నీ రాతలు–అంటూ నాకొరిద్దరు మిత్రులు ప్రశ్నించారు నన్ను.

సంజాయిషీ చెప్పుకోవల్సినట్లుగానే కనపడ్డది. ఎక్కడ ప్రారంభించాలో తెలియడంలేదు. ఎక్కడో వొకచోట ప్రారంభించాలిగాబట్టి ఆరంభిస్తాను.

పూర్వమెప్పుడో నారపరెడ్డి ఒక గేయం వ్రాశాడు:

"ప్రపంచంలో వ్యథమున్దైన
వ్యర్థజీవి కవి
తన్ను బ్రతికించలేని
తన కవిత్వం
లోకానికి నవజీవన
మిస్తుందని భ్రమిస్తాడు
మరణందాక వదలని
మనోహరవ్యాధి కవిత్వం"

అన్నాడు. కవిత్వం సంగతేమోకాని జర్నలిజం మాత్రం మహావ్యాధే; మనోహరమైన వ్యాధికాదు, సీరియస్‌గా తీసుకొనే వాడికి జర్నలిజం ముదనష్టపు వ్యాధి. ప్రస్తుతం ఈ 'లోకలిస్టు'కూడా అవ్యాధి బాధపడివున్నాడు. అవ్యాధి లక్షణాలు చెప్పమంటారా?

ఈమధ్యనే మరణించిన లియొనార్డ్ వుల్ఫ్ అనే ప్రఖ్యాత రచయిత తన ఆత్మకథలో ఈ జర్నలిజం వ్యాధి లక్షణాలను గూర్చి యిలా వ్రాశారు (దాన్ని తెలుగులోకి తర్జుమా చేయడం నటుజా తోచక యథాతథంగానే యిస్తున్నాను. మన్నించాలి).

Journalism is a highly dangerous profession. Among its many occupational diseases is... a kind of fatty degeneration of the mind. Only a few very strong minded men escape this disease, the nemsis of success. full Journalism. I have practised journalism, not unsuccessfully, for 50 years and have been an editor on three different papers... Its effect upon me and my mind was, I am sure, bad, and I resigned after six years, because I felt that it was destroying what mind I had......

—తరువాయి 11 వ పేజీలో

ఎన్నూరులో గూడూరు సొత్తులు పట్టుబడ్డాయి

మొన్న 10 వ తేది రాత్రి మద్రాసుదగ్గర ఎన్నూరులో లేల్యాండ్‌ఫ్యాక్టరీ వర్కరు కె అమరనాథ్ (30 సం॥) ఆయన భార్య ఇంద్రాణిఅమ్మాళ్ (25 సం॥) అమరనాథ్ బావమరిది విశ్వనాథన్ (35 సం॥) అల్లను–గూడూరు రైల్వేపోలిస్ ఎస్. ఐ. శ్రీ వి. పావన్న, రైల్వే పోలిస్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. ఎస్. భాస్కరరావు నాయుడు, సెంట్రల్ క్రయిమ్ బ్యూరో అధికారులు తదితర సిబ్బందితోవెళ్లి సోదాచేసి షుమారు 10 వేల రూపాయలువిలువ చేసే బంగారునగలు, చీరలు, ప్యాంట్లు, గోడగడియారం, బుష్ రేడియో వగైరా వస్తువులు స్వాధీనంచేసుకొని, వాళ్లను ఈనెల 12వతేది గూడూరు ఫస్టుక్లాసు మేజస్ట్రేటుకోర్టులో హాజరుపరిచారు. తర్వాత రిమాండుకు పంపబడ్డారు.

ఇంద్రాణిఅమ్మాళ్ పసిపాపతల్లి, గర్భవతికావడంవల్ల జామీనుపై విడుదల చేసిమిగతా యిద్దరు గూడూరులోనే వుండేటట్టు కండిషనల్ బెయిల్‌మీద విడుదల చేయబడ్డారు.

గూడూరు రైల్వే పోలిస్ సదరు ముగ్గురుపై ఐ. పి. సి. 411 సెక్షన్‌క్రింద కేసు రిజిస్టరుచేసినట్లు తెలుస్తున్నది. ఇదివరలో రైల్వే ఎస్. ఐ. శ్రీ వి. పావన్న, వారి సిబ్బందిచే పట్టుకోబడిన రాజా పురుష్ కరవాయిఅనే అతనికి, యీ ముఠాకు సంబంధమున్నట్టు పోలిస్ దర్యాప్తులో తేలినట్లు తెలుస్తున్నది. పైసొత్తులన్నీ రైలు ప్రయాణీకులకు చెందినవట.

...మా. వి.

గాంధీజీకి నివేదన

శ్రీ నారపరెడ్డి

ఇది నీ శతజయంతి సంవత్సర
మహోత్సవ వత్సరం
ఇది నీ ఆశయాదర్శాల
పరవోత్సవ సంరంభం
ప్రతిదినమూ రేడియోలు
నీ ఆశయాల వ్యాఖ్యానాలు
నీ జీవిత విశేషాలు
ధారావాహికంగా
బోధిస్తున్నవి.
పత్రికలన్నీ కూడా
అమూల్యమైన నీ సూక్తులు
అతి పవిత్రంగా
ప్రకటిస్తున్నవి
నీ ఆదర్శాలు నిండిన
జాతీయ మహాసంస్థ
నీ ఆశయాలు పండిన
కాంగ్రెసు మహాసంస్థ
నీ ఆశయాలు ఆదర్శాలు
ప్రజలకోసం వల్లిస్తూ
పదవీ వ్యామోహపీడితులు
కాంగ్రెసు సభ్యసేవకులు
అధికార పీఠాలకై సకుని
ప్రజాసేవ వ్రతాల పేరుతో
ప్రజాసేవ సిద్ధాంతాలపేరుతో
ఏ యెండకా గొడుగుపడుతూ
ఏ పాటకా తాళంవేస్తూ
మాతృసంస్థకే ద్రోహంచేస్తూ
మాతృభూమికే అపచారంచేస్తూ
పదవులు నిలుపుకోడానికి
ప్రజలకు బలిపీఠాలు
సృష్టిస్తున్నారు.
ప్రగతిశీలురైన అధికార
సోషలిస్టు రియలిస్టుల దృక్పథంలో
అగణ్యాన్యములైన
నీ ఆశయాదర్శాలు
అభ్యుదయ నిరోధకాలు
నీ ఆశయాల పాతరనాశకి
నిరంకుశపు కొత్తదనానికి
యింద్రప్రస్థ నగరంలో
రణరంగం ప్రారంభమైంది
అధికారశక్తి కురువంశలా
కులవృద్ధుని, మతపురోహి
ఎత్తులతో జిత్తులతో
పాచికలు నడపినవి
దేశ విధ్వంసకశక్తుల
అదృశ్య హస్తాలు
అధికారాని కండగానిలిచినవి
కారణజన్ముని ఎన్నికల్లో
పార్టీ అభ్యర్థిని బలపరచి
దేవ్యాలుచేసిన అధికారహస్తం
సత్యాన్ని హత్యచేసింది
తనెక్కినచెట్టు తనేనరుక్కుంది
ఆత్మవంచన చేసుకున్నది
అధికార అవదర్శాలతో
అంతరాత్మవాదం సృష్టించింది
పదవీ ఆరాధనాపరుల ముఠా
విజయదుందుభులు మ్రోగించింది
తల్లి పాలుతాగి
తల్లిరొమ్ము గుద్దినందుకు
శిష్టజనులు అభినందించారు.
వందసాంవత్సరైన మందిరసంలా
కాంగ్రెసుపార్టీ ఛాయలావర్షరి
బాధలు భరించలేకపోయింది
అంగచ్ఛేదములో చికిత్సకుడు
దుష్టాంగాన్ని ఖండించాడు
దుష్టాంగమే నేడు శరీరమన్నారు
రోగకారక క్రిములు
అర్ధరాత్రి అహ్వానితులు
కరుణాపయోధి ఆచార్యక్రమంలో

—తరువాయి 8 వ పేజీలో

పైసలైంది అమ్మ పాలనంలో!

శ్రీ శివారెడ్డి

చెప్పిచెప్పి నోరు నొప్పి, వార్తాపత్రికలకు రాసిరాసి కాగితాలు
అప్పు, కలిసి తెలిసె కాంగ్రెసు లీడర్లు
లెక్కతెలియని పిడో తిక్క తెగులు!

నగమయిందిగాంధి స్వర్గానికేగాక,
పాతికాయె నెహ్రూ పదిలుండు
కన్నుమూసినాక కాంగ్రెసు యీనాడు
పైసలైంది అమ్మ పాలనంలో!

పిరుదాటి వద్దుతేరి తెప్పను అగ్గి
పాలు జేసినట్లు, పైకిలొయ్యి
కాంగిరేసువలన, కాంగ్రెసుపార్టీకె
యెసరుపెట్టినారు యెరుపదొరలు!

ఒకకులమా, వొకగోత్రమా
కలకలమ్ముల చెత్తసరుకురాజ్యానికి పా
లకులైరి, యీ స్వరాజ్యము
యిక దక్కేదెందో దేశమేంగానుందో!

వల్లుగదలకుండ ఢిల్లీకోగూర్చొని
పీకమేసి పెద్దపెద్ద తలలు
పావులాట్టికొలుకు పాతిపెట్టాకాయి
కాంగిరెసుకు గోరికట్టినాయి!

పేనుకు పెత్తనమిస్తే
కానక తలగొరికినట్టికరణి, యిమ్ము రా
జ్యానికి ప్రభువులచేస్తే
పూనందెవ్వారు పదవి పులాటంతో!

కదిలి ప్రజుంగుసేట్ల కాంగ్రెసుపడిపోతె
ప్రత్యుంకిలె కాంతి ప్రదతలకు
ముప్పురాకపోదు, చప్పట్లుతడతారు
యిరుగుపొరుగు, లేదు తిరుగుమొరుగు!

దేశగానితనము జాతీయకాంగ్రెసు
మూలగొట్టి తాము పీకగడగి
వంచుకుంటె దీర్ఘ పరితమేముంటు–దో
బోధపడదు రెడ్డి బుజ్జగొర్రి!

ఒక్కట్టి యిమ్ము పెదపెద
సీట్లకు బంపించినాము కిగ్గకొగ్గాక
పోట్లాట, రాజ్యపాలన
యేట్లోగలిపారు, ప్రజలు యేశ్యం దొరకె

కరము యిభేద్యము కాంగ్రెసు
దొరతనమును గద్దెకించు బొమ్మలుబట్టా
వరులకు, మనకై మనమే
కొరికినాము గొంతు, వుదికొనవపూపిరితో

ఆచార్య రంగా

రంగా అన్నదినమ్మను
సంగతి గుర్తించలేము నమయమువాటెన్
కొంగు బంగారమగుసై
కాంగ్రెసుతండు పార్టీ తరహావేరే!

పేరు మ్రోగిపోద్ది పెరుగద్ది నీ హోదా
యింతలోనె లేదు యింతాసైము,
రానురాను రైతు రాజ్యాంగమారద్ది
రాసిపెట్టుకోండి రంగాగారు!

పెళ్ళకూరు జమున

అందగాడైనాని అబ్బాయి బ్రాహ్మణ
సోమిరెడ్డి, జమున సుందరాంగి
పూలు అద్దముపెట్టి పూర్తిగా సేవార్చ
అంతమయుకైవాళ అంతనేల!

పెళ్ళిమంటపంలా వెళ్ళిందివేళాకు
మంత్రశాస్త్రమెల్ల మందివక్త
ఆయనేవిరాగాని అది గిట్టుబాగోదు
నవయుగంలో పెంగ నాగరికము!

నెల్లూరు వాడుచ్చట్లు

విమర్శకుడు

బ్యాంకు ఎన్నికలు– ఇద్దరు మంత్రులు

మన మంత్రులిద్దరూ వెంకురామా నాయుడు, సంజీవరెడ్డిగారలు నెల్లూరులో మకాం వేసివున్నారు.

కార్యక్రమం ప్రకారం సంజీవరెడ్డిగారు 26 తేది హైదరాబాదుకు బయలుదేరవలసింది; ఈరోజువరకు వున్నారు. నాయుడుగారు కార్యక్రమం లేకుండా కందుకూరు, కావలి మీదుగా నెల్లూరుకు చేరివున్నారు. ఊరక రారు మహాత్ములన్నట్లు వీరూ పూరకే రాలేదు. బ్యాంకు ఎన్నికలకోసం తిష్టవేసివున్నారు. సంజీవరెడ్డిగారు సూళ్లూరుపేట గిల్లాకుపేటలు తిరిగివచ్చినట్లున్నారు; ఓటర్లను గిటర్లను చూదినస్తే వున్నారు. నాయుడుగారుకూడా అదేమాయిషీ చేసుకుంటూవచ్చి, నెల్లూరులో అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నట్లున్నారు. మంత్రులనేవాళ్ళు ఇటువంటి వ్యాప విషయాల్లోకూడా పాల్గొనడమనేది ఆరోగ్యకరమైన విషయంకాదు. మన ప్రజాస్వామ్యమే అనారోగ్యంతో బాధపడుతుంటే, ఇక్కడ ఆరోగ్యం ఎక్కడనుండి వస్తుందనుకోండి!

* * *

బ్యాంకికి సంబంధించి గత వారం మేమొక సూచన చేశాము. అది బాగుపడాలంటే ఏవర్గానికీ చెందని ఒకవ్యక్తికి దాన్ని అప్పగించడం బాగుంటుందని సలహా యిచ్చారు. ప్రస్తుతం మనకున్న వారిలో వర్గాతీతుడుగా చెప్పుకోదగినవారు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి తప్ప మరొకరు కనపడంలేదు. అందువల్లే ఆయన్ను పిలిచి అప్పచెప్పమని కోరాము. సంజీవరెడ్డిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశాము. మా సూచన ఎన్నికలతో సంబంధంలేనివారి హర్షామోదాలను పొందిందిగాని, రాజకీయ వాదుల మనసుకు ఎక్కినట్లులేదు. అది చదువుకోదగ్గదేకాని, ఆచరించదానికి కాదని వారు అభిప్రాయ పడినట్లుంది. సంజీవరెడ్డిగారైనా కనీసం ఆలోచిస్తారని ఆశించాము. ఆయినా అవసరం లేదనుకొన్నట్లుంది! బోటు ఎంత దండగ చేసుకున్నామా అని ఇప్పుడు ఆవేదన చెందుతున్నాము.

మా సంబాలో బ్యాంకు శ్రేయస్సే కాదు; సంజీవరెడ్డిగారి శ్రేయస్సుకూడా మిళితమైవుంది. అధికార కేంద్రీకరణం ప్రజలకేకాదు, అది కోరుకునేవారికికూడా మంచిదికాదు. తాత్కాలికంగా అది కారం, ఆడంబరం ఆనందదాయకంగా వుండవచ్చు; కాని క్రమంగా అది బిదారహేతువు కాకుండాపోదు. చరిత్ర పునరావృతం కాకూడదనే సదుద్దేశ్యంతోనే, సంజీవరెడ్డి వెలుగులో వుండాలనే సహృదయంతోనే ఆ సలహా యిచ్చాము. అది హితవు కాలేదు; ఏం చేస్తాం?

ఆర్. ఎల్. రెడ్డిగారు తమను అడగలేదని ఒక సాకు. మేనకూరు గోపాలకృష్ణారెడ్డి వగైరా తమ ప్రత్యర్థుల ప్రోత్సాహంతో రంగంలోకి దిగాడనేది మరోవంక. అర్హతకలవాడని తమ మనసుకు వచ్చినప్పుడు, తామే ఆహ్వానించి యిస్తే ఎంత వుదాత్తంగా వుంటుంది? ఆవ్యక్తికి వీరిపట్ల గౌరవం ఎంతగా ఇనుమడిస్తుంది? లక్ష్మీనరసారెడ్డిగారికి కొన్ని 'డ్రా బ్యాక్స్' వున్నాయి; అందులో కామనగా వదలినియాదించలేకపోవడమనేది ఒకటి. వాస్తవంగా అది అభినందనీయమైన వైఖరి. దానికి హర్షించవలసిందిపోయి, లోపంగా భావించడం ఓదార్యం. అందువల్లే బ్యాంకి వదులుకోవడం ఇష్టంలేక, దీన్నొక సాకుగా చూపుతున్నారనవలసి వస్తున్నది. ఆర్. ఎల్. రెడ్డి గోపాలకృష్ణారెడ్డికి కాదు గదా, బ్రహ్మదేవుడుకుకూడా లొంగని వ్యక్తిత్వంగల స్వతంత్రుడు. ఆ దృష్టినుండిగూడా ఆయన అర్హతకు సంకోచం కానక్కరలేని అవసరంలేదు.

అసలు ఎన్నికవదవులు, సంస్థలు చేజిక్కుచున్న సంజీవరెడ్డివర్గంవారు; ఈ ఒక్క సంస్థను తమ ప్రత్యర్థులకు వదలిపెట్టగలిగితే, ఇంకా మహోదాత్తంగావుండేది; ఆనరంజకంగాకూడా వుండేది. మన రాజకీయాలు, ప్రజాహిత సేవారంగమూ ఇంకా ఆ వున్నత ప్రమాణాలకు రాలేదు. ఎవరు వాప్పుకున్నా వొప్పుకోకపోయినా, చంద్రశేఖరరెడ్డిగారు ఒప్పుకోరేమో–జిల్లా నాయకత్వభారాన్ని భుజాలమీద పెట్టుకొని మోస్తున్నవాడుకదా!

ఇక ఈచర్చ ఎందుకు; వదిలేస్తాం!

విద్యార్థుల సమ్మె

వి. ఆర్. కాలేజి సమ్మె. వుమెన్స్ కాలేజికూడా పాకింది. అంతేకాదు; ఓదవలూరు, కావలి కందుకూరు కాలేజిలలో కూడా సమ్మె. గూడూరుకాలేజి విద్యార్థులు మూడురోజులు సమ్మెచేసి మానుకున్నారట. విద్యానగర్, వెంకటగిరిలి మాత్రం ప్రశాంతంగా జరుగుతున్నట్లుంది. నెల్లూరులో వి. ఆర్. కాలేజి 30 తేదివరకు, వుమెన్స్‌కాలేజి డిసెంబరు 4 తేదివరకు మూయబడినవి. అంటే ఇవి వరుసగా 1, 5 తేదులలో తెరువబడవలసివుంది.

సమ్మె హైస్కూళ్లకుకూడా వ్యాపించింది. 10 వ తరగతి సీలింగ్ కాస్తట. ఆకారణాలతో వి. ఆర్. హైస్కూలు విద్యార్థులు మొన్న సమ్మెకువక్రమించారు; ఈరోజు శ్రీ కస్తూరిదేవి విద్యాలయాన్ని కూడా మూయించారు. టవునులోని దాదాపు అన్ని హైస్కూళ్లు సమ్మెలో వున్నట్లే. ఈ రోజు రోవూరుకుకూడా పోయిందంటున్నారు.

అన్నికాలేజిలు, అన్ని హైస్కూళ్లు సమ్మె చేయడం, తాము చేయకుండడం బాగులేదనిగాబోలు, నెల్లూరు వేద సంస్కృత కళాశాల విద్యార్థులకూడా 19 తేదినుండి సమ్మెచేస్తున్నారు. వీళ్లకు కూర్చోదానికి బల్లలు లేవట. అవి వేసేవరకు మేము అడుగుపెట్టం పొమ్మన్నారు.

ఇదీ విద్యార్థుల–విద్యాలయాల పరిస్థితి.

ఇరువురు న్యాయవాదుల కాలధర్మం

నెల్లూరు న్యాయవాదులు కానతేల రామారావు టి. ఆర్. వరమశివంగారలు ఇటీవల కాలధర్మం చెందారు. ఇరువురూ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతునే వుండినారు.

శ్రీ వరమశివం న్యాయవాదేకాదు; రంగస్థల నటుడు. ప్రథ్స్ యూనియన్ అని, ఇరవై ముప్పయి ఏళ్లక్రితం, ప్రసిద్ధి చెందిన ఔత్సాహిక నాటక సమాజం వుండేది. దాని నిర్మాతలలో, నిర్వాహకులలో శ్రీ వరమశివం ఒకరు.

ఒక ప్రశంస

హైదరాబాదునుండి ఒక మిత్రుడు ఇలా వ్రాస్తున్నాడు. ఇది 17తేది వుత్తరంలోని భాగం– "వుద్యమం ప్రారంభమైన వుటినుండి తెలంగాణాలో ఒక బహిరంగ సభలో వుపన్యసించిన మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి ఒక్కరే. శ్రీ సంజీవరెడ్డి 13 తేది ఖమామాబాద్ సభలో వుపన్యసించారు. 16 తేది ఖమ్మం సభలో కూడా మాట్లాడారు. ఒక్క వెంగళరావుగారిని మినహాయిస్తే, తెలంగాణా జిల్లాలలో పర్యటించడానికి తెలంగాణా మంత్రులుకూడా సాహసించలేదు".

నెల్లూరు పత్తేఖాన్‌పేట (టెక్కేమిట్ట) లో

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

30–11–69 తేది ఆదివారం రాత్రి 7 గంటల ఆటతో


మునిసిపల్ ఛేర్మెన్

గౌరవనీయులు శ్రీ ఆనం వెంకటరెడ్డిగారి అధ్యక్షమున

బ్రహ్మాండమైన ప్రారంభం.

1–12–69 తేది నుండి రోజు 2 ఆటలు సా. 6–15 రా. 9–30 గం.

శని, ఆదివారములు మధ్యాహ్నము 3 గం. లకు మ్యాటినీ కలదు.



అద్భుతాలైన ప్రదర్శనలుచేయగల 60 మంది అపురూప సుందరీమణులు, 150 మంది అంతర్జాతీయ పేరుగాంచిన యువకులు, 65 సింహములు, పులులు, 9 ఏనుగులు, ఆఫ్రికా జీబ్రాలు, గుఱ్ఱములు, ఒంటెలు అనేక అడవిజంతువులతో విమ్ములచకితులచేయగల క్రొత్తఫీట్సుతోకూడియున్న బ్రహ్మాండమైన సర్కస్.

☞ రేట్లు: రిజర్వుడు: రు. 3–50; 1వ తరగతి: రు. 2–50; 2వ తరగతి: రు. 1–50; గ్యాలరీ: రు. 1–00. స్త్రీలకు గ్యాలరీ: 0–75 పైసలు.

10 సం. లోపు పిల్లలకు తక్కువ రేట్లు.

ఉదయం 8-00 నుండి 12-00 గంటలవరకు రిజర్వుడు, 1వ తరగతులకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

నవదంపతులు



డాక్టరు గుజ్జుల రామచంద్రారెడ్డి – పెళ్లకూరు సుందరరామిరెడ్డి కుమార్తె డాక్టరు జయప్రద.



శ్రీ సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి కుమారుడు శ్రీ వెంకటశేషారెడ్డి, పెళ్లకూరు సుందర రామిరెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి జమున.

వీరి వివాహాలు నవంబరు 6, 21 తేదులలో నెల్లూరులో జరిగాయి.

ఈవార్త వ్రాసినాయన ఒక్క మాట సంజీవరెడ్డిని అభినందించనైనా లేదు. అవని మేమైనా చేస్తాము.

సర్కస్ తేదీమార్పు

28 తేది ప్రారంభంకావలసివుండిన గ్రేట్ ఓరియంటల్ సర్కస్ 30 తేదికి మార్చబడింది. ఈ మార్పును గమనించవలసి ఆ మేనేజరు కోరుతున్నారు.

స్వతంత్రపార్టీ

జిల్లా పార్టీ అధ్యక్షుడుగా శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి, కార్యదర్శిగా శ్రీ వేమన వెంకటరమణరావు, కోశాధికారిగా శ్రీ తిక్కవరపు రామచంద్రారెడ్డిగారలు ఎన్నుకోబడినారు. ఈ ఎన్నిక సమావేశానికి శ్రీ వనువులేటి కోటేశ్వరరావు అధ్యక్షతవహించారట.

ఇంతకు పూర్వమైతే కాంగ్రెస్ సాహచర్యంకలిగిన రామచంద్రారెడ్డి, కొండయ్య చౌదరిగార్లను కాంగ్రెస్‌లో చేరిపోతే పోలేదా అని సలహాచెప్పి వుండుముగాని ఈ గందరగోళంలో చెప్పడం ఎట్లా?

గ్రామోద్యోగులకు భూదానమట!

27 తేది జరిగిన స్టాఫ్‌కౌన్సిల్ మీటింగులో; భూములులేని గ్రామాధికార్లు తమ తమ గ్రామాలలో దరఖాస్తు పెట్టుకుంటే, తక్కిన అందరివలెనే, భూములు మంజూరు చేయుటకు కలెక్టరు, డి. ఆర్. ఓ. గార్లు అంగీకరించారట; కాటాకాకేంద్రంలో ఇండ్ల నివేశనానికి 10 సెంట్ల స్థలం మంజూరు చేయుటకు కూడా సమ్మతించారని; ఈ అవకాశాన్ని గ్రామాధికార్లు వినియోగించుకోవాలని జిల్లా వైస్ ప్రెసిడెంటు శ్రీ ప్యాటి దశరథరామమూర్తి కోరుతున్నారు.

కలెక్టరు, డి. ఆర్. ఓ. ల ఈ దయార్ద్రత గ్రామాధికార్లు మరచిపోలేరు.

బెయిల్ నిరాకరణ

దక్కా మహాలక్ష్మమ్మ హత్య సందర్భంలో అరెస్టుగావించబడిన శ్రీమతి సక్కవతి పక్షంగా దాఖలుచేయబడిన బెయిల్ పిటీషను మేజిస్ట్రేటుగారు నిరాకరించారు. శ్రీ అనంతరామయ్య దరఖాస్తు పెట్టారు.

కొత్త వరిరకాలు– మార్కెటు

అధిక దిగుబడినిచ్చేదిగా రోజుకొక వరి రకం వస్తున్నది. రైతులూ ఆతృతగా సాగుచేస్తున్నారు. కాని అధికశ్రమ, అధికఖర్చు పెట్టి పండిస్తే అలాకు అమ్ముకోదానికి కొనేవారికి అన్నపాలు కావలసివస్తున్నది. ఐ. ఆర్. 8 రకం కొనడానికే కష్టంగా వుంది; మిల్లర్లు ఇతరరకాలకు వచ్చినట్లు ముందుకు రావడంలేదు. అందువల్లనే అన్ని కష్టంతో పొలిస్తే కో 29 వంటి రకాలే మేలనేఅభిప్రాయం రైతుల్లో కలుగుతున్నది. గతసంవత్సరంతో పోలిస్తే ఈసంవత్సరం ఐ. ఆర్. 8 సాగు విస్తీర్ణం తగ్గిపోవడానికి కారణం అనిపిస్తూనే. మందంగానైనా మార్కెట్ కలిగిన ఐ. ఆర్. 8 సంగతే అట్లుంటే; పద్మ, హంస రకాలను బతిమలాడినా కొనుకొనేవారు లేరు. వాటిధర ఎంతైందికూడా తెలియదు. ఆయ పంటకూడా రాబోతున్నది.

ఈ పరిస్థితినిగూర్చి నిన్న శ్రీ ఆనం సంజీవరెడ్డిగారితో ముచ్చటించగా ప్రస్తావించగా, వారు దానిలోదిని వదలివేయకుండా డి. ఎస్. ఓ. గారితో చర్చించి మాకు వివరణ ఇప్పించారు. ఐ. ఆర్. 8 కాని, ఇతర అధికదిగుబడినిచ్చే రకాల ధాన్యంకాని మిల్లర్లు కొనుక్కోనికుంటే, తనకుతెల్పితే తాను కొనుగోలుకు ఏర్పాటు చేయగలనని డి. ఎస్. ఓ. చెప్పారు. ఐ. ఆర్. 8 కు ప్రభుత్వధర క్వింటాల్ రూ 51 లు. అంటే పుట్టి రూ 433-50 అన్నమాట. పద్మ, హంస రకాలకు ధరసంగతి డి. ఎస్. ఓ. గారి కూడా తెలియదు. పుడ్ కార్పొరేషను పుడ్ అధికారి ఎవరో వస్తారని, వారినుండి తెలిసికోవలసివున్నదని వారు చెప్పారు.

ఐ. ఆర్. 8 వంటి వాటికి సేద్యపు ఖర్చు ఎకరాకు ఐదువందల మొదలు ఏడువందల వరకు అవుతుంది. ఇంత ఖర్చు పెట్టి పండించినవారికి కాపాడి, రూ 480 లకు అమ్మాలంటే రైతుకు కన్నీరే గతి.

—తరువాయి 7 వ పేజిలో

బ్యాంకు ఎన్నికలు

ఆనంవారివర్గం 7 పోటీలేని స్థానాలతో ప్రారంభమవుతున్నదికాని, నాయకుని స్థానం అనుమానమంటున్నారు

ఎట్టయితేనేం బ్యాంకు ఎలక్షన్లహడావుడిగా జిల్లాలో ముఖ్య రాజకీయాలు హీటెక్కి రంగరంగ తాండవం చేస్తున్నాయి. కార్లు, జీపులు తిరుగుతున్నాయి. బ్యాంకు డబ్బు అవసరమైనవారు రావాలన్నాయి. డబ్బు ఎరపెట్టే జిలకమైనవోట్లు కొనడం కూడా ధారాళంగానే జరుగుతున్నది. ఎలక్షన్లంటే ఎన్ని జరుగుతాయో అన్ని అనవాయితీ తప్పకుండా జరుగుతున్నాయి. ఎవరి ముఠాల్లోయోజనాలు వారివి, ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారివి మరి!

బ్యాంకు పునర్ధ ఆనంగారి దేవు డెంగు దాన్ని హస్తగతం చేసుకొని తమ పీఠంలోకి తెచ్చుకొని తమవర్గ ప్రాబల్యాన్ని నిలుపుకోవడమెట్లా అనేది మూల సమస్య.

అప్పటికీ అనంవర్గీయులదే 'లీడ్'. మొత్తం 21 స్థానాల్లో 3 పోటీలేకుండా మొదటే దక్కాయి ఇంకో నాలుగుకూడా వాళ్ళకే తర్వాత అమర్నాయి— గూడూరు తాలూకా బి.వ. ఛైర్మన్ చంద్రశేఖర రెడ్డి ఏకగ్రీవంగానే వచ్చారు. పొదిలి నుండి పి. వెంకటరెడ్డి, ఇతర సొసైటీల స్థానం నుండి దువ్వూరు వీరరాఘవరెడ్డి, దర్శి నుండి మేరవ నాగిరెడ్డి అనం వర్గంలోకి జమపడిపోయారు. అంటే ఆనంవారికి అప్పుడే 7 స్థానాలు దక్కాయన్న మాట. వెంకటగిరివాళ్ళు హైకోర్టు లో కేసు వెళ్ళారుగాని 'స్టే' యివ్వలేదు; 4 తేదీకి కాబోలు వాయిదాపడినట్లున్నది. అది విచారణ అయ్యేలోగా ఎలక్షన్ జరిగిపోతుంది. వెంకటగిరి స్థానం అనంవారికి వెళ్ళినట్లే లెక్క. ఇప్పటిదాకా ఇక పోతే కావలిస్థానం వొకటి ఒదితిత్యంగా పరిష్కారమైంది. ఇరువర్గాలనాయకులు రంగంలో నుండి తప్పుకుని తల్లవనేని పెరుమాళ్ళ నాయుడుగారికి పూలమాలవేశారు. అయన మాతానంతే మా మనిషి ఇరువర్గాల వారూ 'క్లెయిమ్' చేసుకుంటున్నారు. నేను సదా మీవాణ్ణిగానే వుండగలనని బి. కాం. వర్గానికి వ్రాతమూలకంగా వ్రాసియిద్దా రటకూడా. అంతర్యంలో మా మనిషే అనలు వాళ్ళమనిషైతే వ్రాతమూలకంగా వ్రాయించుకోవల్సిన అవసరమేమిటి వాళ్ళకు అంటున్నారు అనం వర్గీయులు. ఇదీ ఈ స్థానాలకథ.

ఇకపోతే ఇరువర్గాల అధ్యక్ష అభ్యర్థుల— అనం వెంకటరెడ్డి, రేబాల లక్ష్మీనరసారెడ్డిగారల వొకే స్థానంనుండి పోటీ చేస్తున్నారు. అనలు మూలంలోనే దెబ్బ కొట్టబోతున్నాం చూడండి అంటున్నారు బి. కాం. వర్గీయులు. ఫిక్సెడ్ డిపాజిటర్ల స్థానంనుండి ఇద్దరు డైరెక్టర్లు ఎన్నికో బడాలి. అనం వెంకటరెడ్డి, వల్లవరెడ్డి సుబ్బరామరెడ్డి వొక జోడీ అయితే రేబాల లక్ష్మీనరసారెడ్డి, ఆర్. డి. ఆర్. ఇంకో జోడీ. ఈ స్థానాలు మావేనంటున్నారు బి. కాం. వర్గీయులు. ఎంత అమాయికం, అదంత సులభమా అంటున్నారు అవతలివారు. అంతకూ ఈస్థానంలో వుండే మొత్తం వోట్లు 40 లోపే. రేబాల లక్ష్మీనరసారెడ్డి గారు గెలవవచ్చుగాని, అనం వెంకటరెడ్డిగారు మాత్రం వోడిపోరేమో నంటున్నారు మధ్యేమార్గులు. ఏమైనా అనంవారికి ఇది పెద్ద బ్రేక్ గానే వుంది.

ఇక అట్లాగే షేర్ హోల్డర్ల స్థానంనుండి ఇద్దరు డైరెక్టర్లు— బొమ్మలగడ్డ నారాయణయ్య, బషీరుద్దీన్ అహ్మద్ వొక జంట అయితే పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, అల్లూరు ఆదిశేషారెడ్డిగారలు ఇంకో జంట. ఈ స్థానాలకూడా ప్రైవేటి మోన్తరుగానే పుంజుగల వంటున్నారు.

ఇక తాలూకాలవారీగా సొసైటీల స్థానాల్లో గట్టి— రెండ్రు పోటీ— పార్శ్యంబారేమో. కోవూరు, సూళ్ళూరుపేట పోటీలు చాలా టీవ్ గా కనపడుతున్నాయి. కందుకూరులో నరేమంత్రి వెంచురామానాయుడుగారి ప్రెస్టేజి సీటు— పైగా సమితి రాజా లిద్దరూ వట్టాభి, సుందరయ్యా పోటీ చేస్తున్న ప్రాంతం. పోటీ టీవ్ గానే వున్నా ఫలితం వూహాతీతంకానేకాదు; నాయకులుగారు తమ స్వస్థానంలో వోడిపోవడమంటూ అంతవరకూ జరగలేదు.

మిగతా తాలూకాల్లో పోటీలో వున్న అభ్యర్థుల వివరం:

సూళ్ళూరుపేట: పెమ్మారెడ్డి సుబ్బరామరెడ్డి (అనం అభ్యర్థి) గంధవరం నారాయణరెడ్డి (బి. కాం. వర్గం)

నెల్లూరు: దశిరెడ్డి వెంకటరమణారెడ్డి (అ. అ.) వేమరెడ్డి వెంకటసుబ్బారెడ్డి (బి. కాం.)

కోవూరు: కామిరెడ్డి వెంకురెడ్డి (అ. అ.) పోలంరెడ్డి వెంకురామరెడ్డి (బి. కాం.)

ఉదయగిరి: త్రికోణం పోటీ— బసిరెడ్డి సుబ్బారెడ్డి (అ. అ.), గునపాల వెంకటరామయ్య (బి. కాం.) ఎం. మాలకొండారెడ్డి (స్వ)

కనిగిరి: గజ్జల వెంకటేశ్వరరెడ్డి (అ. అ.) కంచర్ల వెంకట సత్యనారాయణ (బి. కాం.).

మార్కెటింగ్ సొసైటీల స్థానం: దువ్వూరు బలరామరెడ్డి (అ. అ.) మోటపోతుల శంకరయ్య (కం. బి. కాం.).

రూరల్ బ్యాంకుల స్థానం: బింతంరెడ్డి వెంకురెడ్డి (అ. అ.), కె. దామోదరారెడ్డి (బి. కాం.)

తాలూకాల స్థానాల్లో కోవూరు, సూళ్ళూరుపేట, కనిగిరి ష్యూర్ అంటూ, ఇంకో మూడుకూడా గట్టిగా తమవే అంటున్నారు. బి. కాం. వారు ఇకపోతే రూరల్ బ్యాంకులు, మార్కెటింగ్ సొసైటీ స్థానాల్లో వొకదానిపై అప్పుడే బి. కాం. వర్గీయులు ఆశవదులుకొని అనం వర్గీయుల ఖాతాలో వేసినా, ఇంకొకస్థానం తమకే రావచ్చునంటున్నారు. పోతే ఫిక్సెడు డిపాజిట్ స్థానాలు రెండూ తమవేనంటూ; షేర్ హోల్డర్ల స్థానంలో వొకటిమాత్రం తప్పక తమదేనంటున్నారు.

అనంవర్గీయులుమాత్రం చాలా వుత్సాహంగా వున్నారు. ధీమాగావున్నారు. ఏమైనా మొగ్గ వారివైపేవున్నది. ఇంక మిగిలిన 48 గంటల్లో పెద్ద వ్యత్యయం సంభవిస్తేతప్ప బి. కాం. వర్గీయులచేతుల్లోకి బ్యాంకు రావడం కలగనిమాటే. అయితే అధ్యక్ష అభ్యర్థి అయిన అనం వెంకటరెడ్డిగార్ని మాత్రం గెలవనీయకుండా చేయగలమనే సంతృప్తిలో వున్నారు. ఇదీ సంగతి.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువ)

వదతాయి. ఈ రకాల పరకైనా ఎగుమతి నిర్బంధాలు సడలి చటంతే, ఇక ఏ రైతూ వీటిని సాగుచేయడు.

సైన్సు ప్రదర్శనం

నెల్లూరుజిల్లా సైన్సు ఫేర్ డిసెంబరు 12, 13, 14 తేదులలో నెల్లూరు వి. ఎ. ఎం. హైస్కూలులో జరుగుతుంది; 12, 13 తేదులు విద్యార్థులకు; 14 తేదీ ఇతర ప్రజల దర్శనార్థం కేటాయించబడినవని కన్వీనరు శ్రీ కె వి వేణుగోపాల్ తెలియచేస్తున్నారు.

మంత్రి శ్రీ పెరుమాళ్లు

సోషల్ వెల్ఫేర్ మంత్రి శ్రీ దామెర పెరుమాళ్లు 26 తేదీ తిరుపతిపోతూ గూడూరులో దిగి ముందుగా ఏమాత్రం ఏమీ లేకుండా మామూలుగా వొక్కరుమకుపోయి ఆ సంస్థలను తిలకించారు. పూలమాలలు, స్వాగతపత్రాలు, ప్రశంసావాక్యాలు ఏమీ లేకుండా మంత్రికి స్వాగతమిచ్చారు శ్రీ బాలకృష్ణారెడ్డి అంతా చూసి ఆయన ఈవిధంగా వ్రాసి పోయ్యారు: I am very happy to visit the institutions maintained by Mr. Balakrishna Reddy on my way to Tirupati. May God bless Mr. Balakrishna Reddy the founder of these institutions with long life and prosperity to feed these hostels for poor boys.

మంత్రిగారి సందేశాన్ని యథాతథంగా రావాలనే యిస్తున్నాము. సోషల్ వెల్ఫేర్ మంత్రిగారి ఈ ఆశ్చర్యకర రాకవెనుక కారణాలేమిటో తెలియదుకాని; ఇటువంటి రాకలు అనేకమందికి చాలమంచిది.

. . .

పెరుమాళ్ళుగారు తిరుపతికి పోయి తిరుగు ప్రయాణంలో కోటసమితిని సందర్శించారు. శ్రీనివాసులు రెడ్డిగారు పెద్దసభ జరిపి, హరిజనులను వాల గుడిశెలనుండి ఎక్కువగానే రప్పించారు; మూలపడవ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల గ్రాంటు— వెంటనే 25 వేల విడుదల వాగ్దానాన్ని పొందారు మంత్రిగారినుండి. కొండగుంట, కాండ్ర, వెదిచెర్ల, చిన్నూరు, చిల్లకూరు, చిన్నమాల వగైరా కార్యక్రమాలలోకూడా మంత్రి పాల్గొన్నారు. కుమారస్వామిరెడ్డి గారి గూడూరు సమితి సభలో వుపన్యసించారు.

బస్ ప్రమాదంలో హెల్పర్ దుర్మరణం

16 తేదీ పగలు నెల్లూరు సమీపంలో రాజుపాలెం నుండి నెల్లూరుకు సైకిల్ లో వస్తుండిన విద్యుచ్ఛక్తిశాఖ హెల్పర్ కావేటి వీరరాఘవులమీద, నెల్లూరునుండి పోతుండిన మాచర్లవారిపాలెం బస్సు (ఎ. పి. జి. 2686) ఎక్కినకారణంగా, అతను అక్కడికక్కడే మరణించాడు. అతని వయస్సు 26 సంవత్సరాలట. డ్రైవరు మాచర్ల రామకృష్ణయ్య అరెస్టు గావింపబడినాడట.

ఈ దుస్సంఘటన కోడూరు రోడ్డులో రాజుపాలెం క్రాంచిరోడ్డు సమీపంలో జరిగింది.

స్టేట్ బ్యాంకి వార్షికోత్సవం

స్టేట్ బ్యాంకు నెల్లూరు టౌన్ బ్రాంచి ఏర్పడి అప్పుడే సంవత్సరమైందా అనిపిస్తున్నది ఇంత స్వల్ప వ్యవధిలో అది నెల్లూరుకు ఎంతో ఆత్మీయమైన సంస్థగా చేశారు పి. టి. రామయ్యగారు.

ఈ సంవత్సరకాలంలో ఈ స్టేట్ బ్యాంకు ఋణాలతో 14 మంది రైతులు ట్రాక్టర్లు కొనుక్కొగలిగారు. 1800 మంది సన్నకారు రైతులకు 6-7 లక్షల రూపాయల ఋణసౌకర్యం లభించింది. మరో 300 మంది మధ్యతరగతి, మోతుబరి రైతులకు దాదాపు 50 లక్షల రూపాయలు ఋణాలు యివ్వబడ్డాయి.

రావూరుతాలూకాలోని రెండు గ్రామాల్లో ఎలక్ట్రిసిటీకి కూడా అప్పు సౌకర్యం లభించి 30-40 పంపుసెట్లు పెట్టుకోగలిగారు. నాయుడుపేట ప్రాంతీయుడైన వొక వ్యవసాయ పట్టభద్రుడికి ప్రత్యేక స్కీముక్రింద ఋణం యివ్వబడింది. ఇక పోతే పూలవ్యాపారస్తులకూ, వడ్ల వ్యాపారస్తులకూ, గుడ్డలుకుట్టేవాళ్ళకు, చేపలు పట్టేవాళ్ళకు ఇంకా ఇతర రకాల షాపులవారికి అనేకరకాల ఋణాలు యివ్వబడ్డాయి.

ఇట్లా లెక్కవేస్తే ఈ సంవత్సర కాలంలో ఈ స్టేట్ బ్యాంకు డబ్బు దాదాపు 70, 80 లక్షలరూపాయలు నెల్లూరుజిల్లాలో ప్రవహించింది. ఒక కొత్త జాగృతిని కల్గించింది.

రామయ్యగారు అత్యంత వుత్సాహంగా పనిచేయటమే యింతటి కృషికి దారితీసింది.

సంవత్సరమైనందుకు సూచనగా వొకచిన్న వార్షికోత్సవం ఏర్పాటుచేశారు. ఆర్. ఎల్. రెడ్డిగారు అధ్యక్షత వహించారు. బ్యాంక్ లీగల్ అడ్వయిజరు అక్కాల రామనాథంగారుకూడా మాట్లాడారు. బ్యాంకులోపల్నే చిన్న స్టేజి అమర్చి సంగీత నాటక కార్యక్రమాలుకూడా ఏర్పాటుచేసి సత్కాలక్షేపం కల్గించారు.

నెల్లూరు ఒక్కదానిలోనూ గెలువలేదు!

15 తేదినుండి 25 తేదీ వరకు ఇంటర్ కలాశాలల ఆటలపోటీలు విద్యానగర్ లో జరిగాయి. ఆటలమంత్రి శ్రీ రాజనరసింహ వీటికి ప్రారంభోత్సవం జరిపారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని 22 కళాశాలలు ఈ క్రీడోత్సవాలలో పాల్గొన్నవి. ఎనిమిది ఆటలలో పోటీలు జరిగితే, ఒక్కదానిలోనూ నెల్లూరుజిల్లాలోని కాలేజీలు గెలువలేదు. నాలుగింట్లో వి. ఆర్. కాలేజీవారు, ఒక్కదానిలో కావలికాలేజీవారు రన్నర్సుగామాత్రం వచ్చారు.

ప్రిన్సిపాల్ విలియమ్స్, లోకల్ సెక్రటరీ బాబెన్ ఈ వుత్సవాలను అత్యంత వుత్సాహంగా నిర్వహించారు.

మేస్త్రీలు, మజ్దూర్లు

పంచాయతీరాజ్ శాఖలోని మేస్త్రీల మజ్దూర్ల రాష్ట్ర సభ నెల్లూరు టి. వి. హాలులో జరిగింది. ఇతర జిల్లాలనుండి కూడా ప్రతినిధులు వచ్చారు. శ్రీ బొప్పరవు సుబ్బారావు అధ్యక్షత వహించారు. నెల్లూరుజిల్లా సంఘానికి శ్రీ చెంబి రమణయ్య అధ్యక్షుడుగ, శ్రీ చింతా అబ్బయ్య కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	680-00
దొంగసంబర్లు	}	520-00 నుండి 550-00 వరకు
బి. ఆర్. 8		490-00
తెల్లశీనర్లు		490-00

స్థాపితం : 1969.
ఫోను : 335.

V. S. ప్లాస్టిక్స్

ఫ్యాక్టరీ: ఇండస్ట్రియల్ ఎస్టేటు.
ఆఫీసు: 182, సంతపేట, నెల్లూరు.

పాలిథిలిన్ సంచులు, ట్యూబ్, షీటు, ప్లాస్టిక్ కేన్, P.V.C. కేబుల్సు, అన్ని సైజులవి తయారుచేయుచున్నాము. సరసమైన రేట్లకు దొరుకును.

దరిశి డి॥ ము॥ మే॥ కోర్టులో

Sc. No. 141 of 1969.

తన్నీరు అక్కయ్య — వాది.

సనిశెట్టి సుబ్బరాయుడు — ప్రతివాది

ప్రతివాది అయిన సనిశెట్టి సుబ్బరాయుడు అనేవారికి:— యీ నెంబరున వాది సీపైన దావా వేసినందుకు నోటీసుజగాను 6-12-69 తేదికి వాయిదావేసినారు నీవు ఏమైనా అక్షేపణలున్నయెడల పై కోర్టులో తెల్పుకోవలసినదిగా ఆజ్ఞాపించడమైనది

—గొంట్లా సత్యనారాయణగుప్త, వాది అడ్వకేటు—దరిశి

ఖాళీస్థలం విక్రయించబడును

నెల్లూరు వెంకటాచలపురం అగ్రహారం. మల్లికార్జునరావుగారి యింటి యెదుట గల సుమారు 45 అంకణముల ఖాళీస్థలము విక్రయించబడును.

వివరములకు:—

పెళ్ళకూరు సుందరరామరెడ్డి,

జేమ్సుగార్డన్—నెల్లూరు-2.

అమలాపురం ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

అ॥ అ॥ ము॥ మే॥ కోర్టు:

Sc. 541 of 66. E. P. 48 of 69.

వరదా సత్యనారాయణమూర్తి —వాది-డిక్రీహోల్డరు.

కమిడి కల్లక్క —ప్రతివాది.

తూర్పు గోదావరిజిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రారుగో చేరిన, ఉప్పలగుప్తం గ్రామం తాలూకు ప్రతివాదికి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములుగల ప్రతివాది తాలూకు వేలం కావలసిన స్థిరాస్తివివరం:—

1-వ వ్రతి జప్తి షెడ్యూలు దాఖలా తిరాయితీ కల్లం రివిజను సర్వే నెం 928/2 రు పూరాయ 4-64 సెంట్లులో వుత్తరంవైపు య 0-91 ట్లు, అనగా 3682 - 64 చదరపు మీటర్లు భూమికి హద్దులు:- [తూ] లిక్కి నారాయణగారి భూమి [ద] దావర వెల్లయ్యభూమి [ప] పంచే మారెమ్మభూమి [వు] మురుగుకాలవ. ఈ హద్దులుగల య 0-91 సెంట్లు, అనగా (3682 - 64 చదరపు మీటర్లు) భూమిన్ని.

2-వ వ్రతి జప్తి షెడ్యూలు దాఖలా అమలాపురం సబ్ రిజిస్ట్రారులో చేరిన, సూరసానియానాం గ్రామము తాలూకు తిరాయితీ కల్లం రివిజను సర్వే నెం 1 రుకో య 0-71 ట్లు అనగా (2878 - 27 చదరపు మీటర్లు) భూమికి హద్దులు:- [తూ] లిక్కి నారాయణగారి భూమి [ప] శీని మరిడి భూమి [ద] వుంత [వు] ప్రతివాది భూమి. ఈ హద్దులుగల య 0-71 సెంట్లు అనగా (2878 - 27 చదరపు మీటర్లు) భూమిన్ని. వెరశి రెండు గ్రామములు కూ య 1-62 ట్లు అనగా (6555 - 91 చ. మీటర్లు) భూమిన్ని, అందలి నానా ఫల వృక్షములువగైరాలునూ. ప్రతివాది వాది పేర 30-12-64 తేదిన వ్రాయిచ్చిన రిజిస్టర్డు ఆస్వాధీనం తనఖాదస్తావేజు బాకీ రమారమి రూ. 786/- లన్నూ దరిమిలా వడ్డిన్నీ యిప్పుడునేవడ్డకి యేకలాటుగా పై కోర్టువారివలన 22-12-69 తేదీ పగలు 11 గంటల లగాయతు యాలము వేయబడును. గనుక వేలము పాడుకోదలచినవారు సొమ్ముతోనహా వచ్చి యాలము పాడుకోవలెను.

—వర్కారుపాట రూ. 1000/- లు.

—ఆకెళ్ళ సూర్యనారాయణ, వాది అడ్వకేటు.

In the Court of the District Munsif, Chittoor.

O. S. 56/67. O. E. P. 110/69.

BETWEEN:—

Kanchi Andappa Reddy —Decree Holder.

AND

Munemma and Others —Judgment Debtors.

— NOTICE —

The Properties of the J. D will be sold on 15—12—69 in court auction for the realisation of the decree amount. Intending bidders may get the necessary particulars in the Court Notice Board.

—T. KUMARASWAMI, Advocate for D. H.

ఆంధ్ర రైతుడిపో

మిట్టపాళెం - హాస్పిటల్‌రోడ్డు,
గూడూరు

మాన్‌ద్ద సేషనల్ సీమ్స్ కార్పొరేషన్ వారిచే నర్పిపై చేయబడి నిర్మాయించబడిన ధరలకే అధిక దిగుబడినిచ్చు I R 8 68, జయ-పద్మ-హంస వరిత్రములు C 8 H-1 జొన్న-వ్వర్ H B. 3 & 4 నవ్వ, వలురకముల కూరగాయలు విత్తన ములు దొరకును. మరియు నశ్యరక్షణకు అనేక రకములైన మందులు, స్ప్రేయరు, స్ప్రేయరు విడిభాగములన్ను దొరకును.

దున్నపోతుల వేలము

అనలం మురా, బాది దున్నలు - బండికి పనికివచ్చునవి - శేకవి. 7-12-69 శేది వద్యాహ్నం 2 గంటలకు వద్దూరుపల్లెలో యాలము వేయబడును. యా లములో నరిలయిన ధర రానియెడల యాలము నిలిపివేయబడును.

వెల్లూరు వెంకటరెడ్డి,
మద్దూరుపల్లె—రాపూరు తాలూకా.

రామచంద్రపురం

ప్రిన్సిపల్ డిఖ ముఖ కోర్టులో
O. S. 214/1968. E P. 397/1969.
ముత్యాల సత్తెయ్య —వాది.
యేలూరి బిట్టిబాబ్బాయి } —ప్రతివాది.
అనే నేరేళ్ళ

పై నెంబరు డిక్రీకి ఈ దినమన షెడ్యూలు ఆస్తి పై కోర్టువారి యెదుట 16-12-1969 శేది పగలు 11 గంటల లగాయతు యాలము జరుగును. కాన కావలసినవారువచ్చి పాడుకొనవచ్చును.

ఆస్తివివరము:—

తూర్పు గోదావరిజిల్లా, ద్రాక్షారామ నఖి డిఈ లో చేరిన, ద్రాక్షారామ గ్రామం తాలూకు రివిజన సర్వే నెం. 252/1 రు వూరా య 0-74 ట్లలో తిర్వులో దక్షణం వైపు య 0-8½ ట్లకు హద్దులు:- [తూ] ప్రతివాది వ్రళం [ద] రోడ్డు [వ] యండ మూరి సత్యనారాయణ యిల్లు [వు] పైడా వారి వ్రళం. నదరు హద్దులమధ్య నిశేషన వ్రళం య 0-8½ ట్లు, ఆందలి పెంకుటి యిల్లు, తలవులు, ద్వారబంధములు, పైకప్ప నహా. వాదిపేర ప్రతివాది 16-6-66 శేదిని వ్రాయించియిచ్చినతనఖా పత్రంతాలూకు 2, 3, 4 వాయిదాసొమ్ము రు 1875/- కు వడ్డీకలిపి రు. 2400/- లుకు లోబడి వేలము కాబడును. లోబడి వాదితిమ్మతు రూ. 1000/- అమినాతిమ్మతు free of encumbrance Rs. 15,000.

—వి. వి. క్రిష్ణారావు—వాది ప్లీడరు.

ఒంగోలు డిఖ ముఖ కోర్టులో

S. C. 108/1968. E. P. 95/1969.
వూల వెంకటసుబ్బమ్మ —డిక్రీహోల్డరు
మద్దిరెడ్డి వెంకటేశ్వర్లు —జె డెబ్టరు

గుంటూరుజిల్లా, నర్సరావుపేట డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆలాకా, ఒంగోలు నఖి రిజిష్టరులో చేరిన, మల్లేశ్వరవరం అగ్రహారం గ్రామంలో ప్రతివాదికి మాగ్మ అనుభవం కలిగి వేలం కావలసిన స్థిరాస్తి వివరం:— నె 104 రు వట్టా దాలా సర్వే నె 11/2 రు విస్తీర్ణం య 4-68 ట్లలో య 2-84 ట్లకు హద్దులు:- [తూ] ఈతని హరిప్రసాదరావు తూమి [ద] దేవరపల్లి సుబ్బమ్మ తూమి [వ] డొంక [వు] నలమాలపు వెంకారెడ్డి తూమి. ఈ లోని య 2-84 ట్లు తూమి (లేక) 94 సిర్లు. 68 చఁ మీఁ యిందుపై వరాదీనములు లేవు.

డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 1000/-
అమినా కిమ్మతు రూ. 1650/-
వేలము వాయిదా 12-1-1970 శేది.

—M. శివరామవెంకటక్రిష్ణారావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

★★★ వేమన ★★★

(4 వ పేజీ కొనవ)

ఇంగ్లీషు కర్టస్‌తో మొదట ముద్రించిన మహానుభావుడు సి. పి బ్రౌన్. బ్రౌన్ గారి యీ వేమన పద్యాలగ్రంథం- 'The verses of Vemana: Moral, Religious and satirical'- 1829 లో మొట్టమొదట ముద్రాను కాలేజి బోర్డు తరపున 500 కాపీలు అచ్చువేయడం జరిగింది. రచయిత బ్రౌనుకు బహూమాన పురస్సరంగా యిచ్చిన 50 కాపీలు పోను మిగతా 450 కాపీలూ మార్కెట్‌లోకి పోకుండానే డిస్టిరియస్‌గా మాయమై పోయాయి. వదేళ్ళు పట్టింది బ్రౌన్ ఈ విషయం కనుక్కునేందుకు -కాలేజి బోర్డులోవుండే నానాతన వండితుల లోపాయికారీ కనంతో అకాపీలన్నీ చేస్ట్ పేపర్‌క్రింద కట్టలుకట్టి లైబ్రరీ లుబర్ గదిలో వడేయడం జరిగిందట. 1866 లో వ్రాసిన తన అత్మకథలో బ్రౌన్ గారి స్వంత వాక్యాలే యిందుకు సాక్ష్యం:

"In 1829 I had printed Vemana. As this author satirizes Brahmans they dislike or scorn his volume, and at their desire the College Board shelved it, and it was forgotten. About 50 copies were given me, and 450 disappeared. After ten years, I discovered these rolled up as waste paper in the library. I then took steps to publish Vemana; the book became popular among those who were learning either Telugu or English. It was a juvenile effort, and I have since remodelled several pages.....My publishing Veman's diatribes against Brahmans, and my cherishing Jangam literature, which they shun, proved my antipathy to Hindu idolatry...".

1839 లో ద్వితీయ ముద్రణపొందిన సి. పి. బ్రౌన్ గారి వేమన పద్యాల గ్రంథంపై నమీక్ష పూర్వకంగా మెక్డొనాల్డ్ 1866 లో 'మద్రాను జర్నల్ ఆఫ్ లిటరేచర్ సైన్సు' పత్రికలో చాల నుదీర్ఘమైన వ్యాసం నుండి నాలగు వేమన పద్యాలను తప్ప మరొకర్ని వుల్లేఖించలేక పోయారు.

తర్వాత 1898 లో 'మద్రాను ట్రిప్లియన్ కాలేజి మాగజైన్' లో రబ్బు. హెచ్. కాంబెల్‌గారు వేమనపై మరొక వుదాత్తమైన వ్యాసం నుదీర్ఘమైనది ప్రచురించారు.

మెక్డొనాల్డు వేమనగూర్చి వ్రాసిన వాక్యం చూడండి: In the whole range of Telugu literature there is perhaps no author whose writings have attracted so much notice among Europeans- as those of Vemana- మొత్తం తెలుగు సాహిత్యంలో యూరోపి యన్లను వేమన రచనలు ఆకర్షించినంతగా మరొకరివి లేవేమో. ఈనాట బహూశా ఈనాటికి నిజమే.

ఇటీవలికాలంలో వేమనగూర్చి ఇంతటి అధునికమైన అవగాహనతో కొనసాగిన పరిశోధన, పరిశీలన మరొకటి లేదేమో. నార్లగారు ఇందుకు బహూధా అభినందనీయులు. వైనపేర్కొనబడిన అయన వ్రాసిన యీ రెండు గంథ్యాలూ అందే తరులకు వుద్దేశించబడినవే అయినా ఇంగ్లీషునెల్సిన తెలుగు సారస్యతేయులు అవశ్యం చదవల్సిన వుత్తమ గ్రంథాలు.

నార్లగారు పేర్కొన్నట్లు – తిరవళ్ళువార్‌ను రాజాజీ, కబీరును టాగూర్ అనువదించినట్లుగా; వేమనవద్యాలను అంగ్లంలోకి దక్షతతో తర్జుమా చేయగలిగిన అనువాదకుడు ఇంతదాకా లేకపోవడం పెద్ద కొరతే. ఆ కొరత నమీప భవిష్యత్తులో తిరగలదనే ఆశిద్దాం.

—బం. గో. రె.

రైతులోకం

(4 వ పేజీ కొనవ)

లెవల్‌వర్కర్లుగాని, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షను అపీసర్లు (ఎ. ఇ. ఓ. లు) గాని వ్యక్తావ్యక్తిదులుగాని ఎవ్వరూ వట్టించుకోరు. వాళ్ళంతా యిలా మారిపోవడానికి కారణం ఏమిటో? ఈ లోపాలన్ని ఎక్కడ నుండి వస్తున్నాయో? వీటిగురించి యిప్పుడు, చిక్కాలు పరిశీలిద్దాం.

1. వి. ఎల్. దబ్బు :(ఎ)వీళ్ళకు పై నుండి సరైననాయకత్వం (గైడెన్స్) లేదు. పైగా వీళ్లకు కావలసినంత సాంకేతిక పరిజ్ఞానంకూడాలేదు. మన రాష్ట్రం లోవరి, తొన్న ముఖ్యమైనపైర్లుగదా! కనీసం వాటికి వ్యాధివచ్చే ఎరువులూ, తెగుళ్ళు, వాటి నివారణకూడా ఎక్కువమందికి సరిగా తెలియదు.

(బి) పై అపీసర్లు వీళ్ళ విధులు సర్వ హీందులాగునా చూడాలి.

(సి) ముఖ్యంగా వీళ్ళకు మెజీరియల్ ఎయిడ్ లేదు. క్రొత్తగా కనగొనబడున్న వంగడాలు, వంగడాలు తెచ్చే సారస్యతం ఎవ్వరికవ్వరు అందజేయవలెను. ఒక్కొక్క వి. యల్. దబ్బు. కు రెండేసి ట్రేస్సియర్లు; డస్టర్లు యివ్వాలి.

(డి) వాళ్ళు పనిచేయాల్సిన విస్తీర్ణం శగ్గించారి కొంతమందికి 15-25 వూళ్లు కూడా వున్నాయి. అ వూరికి, యా వూరికి తిరగలేక, ఎందుకొచ్చిన గొడవన్నట్లు వూర్తిగా మానేస్తున్నారు.

2 ఎ. ఇ. ఓ :- వీళ్ల పరిస్థితికూడా వైవాల్లాగానే వుంది.

(ఎ) వీళ్లకూ విస్తీర్ణం ఎక్కువై పోయింది. నమితికి ఒక్కొక్కరుగాక, కనీసం ఐదుగురైనా వుండడం ముఖ్యం (నిజంగా విజీకాంతో పోతే యింకా దాడు) ఒక్కొక్కరికి 100-200 వూళ్ళు వుంటే ఏమిచేయగలడు? ఎక్కడని తిరగగలడు? పైగా వీళ్లకు తీవులాంటిదీ లేదు! వ్యయాణ సౌకర్యాలూలేవు. కొన్ని వూళ్లదైతే వడిచేపోవాలి వూర్తిగా! అందువల్ల చేసేదేమిలేక గమ్యస్థానానికి దగ్గరలో వుండే ఒకటి రెండు వూళ్లకు వెళ్లొస్తారు. మిగతావాటికి సున్నా! దీనికి సాక్ష్యం మా వూరే! ఇలాంటి అపీసరు వుంటాడనే మా గ్రామస్థులకు తెలియదు.

బి) వీళ్లదగ్గరకూడా సామగ్రి ఏమి వుండదు. ఒక్క నమితిలోకూడా మైక్రోస్కోవు (Microscope) లేదట! ఇక వీరైనా బూతద్దాలు కనుగొనాలంటే ఎలా? నమితి బడ్జెట్టులో వ్యవసాయవు పెట్టుబడులకు డబ్బు తేవాయిస్తున్నారా? లేదా? అని అనుమానం వస్తుంది. కాక పోతే మట్టిరోడ్డు. అపీసు బిల్డింగులు కట్టి స్తారు. ట్రేస్సియర్లు, డస్టర్లు వీళ్లదగ్గరా తగినన్ని వుండవు ఉన్నవాటినాడకం సరిగా వుండదు. మందిత్తనాలకూడా దొరకవు, వున్నా తగిన సీజనుకు అందవు! అందువల్ల రైతువారికి యీ అపీసర్లమీద చెడ్డ అభిప్రాయము కలగుతుంది.

వీళ్లేదైనా రీజల్ట్ డెమాన్‌స్ట్రేషన్‌గాని, మెతడ్ డెమాన్‌స్ట్రేషన్‌గాని చేయాలంటే డబ్బుకోసం తారు. అందువల్ల మొదలుపెట్టి అపేస్తే వరువు పోతుందనే భయంతో వాటి జోలికి కొంతమంది పోనేపోరు. చేసినా వీ నమితి సెంటర్‌లోనో, లేక ఒక మైలు లోపలనో చేస్తారు.

క్రొత్త వంగడాలు, వాటిని వండించే విధానాలు ఎరువులు, తెగుళ్లమందుల వాడకం మొదలగు విషయాలమీద పాంప్లెట్స్, పోస్టర్లు తయారుచేయించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు డబ్బు కేటాయించాలి.

ని) ఉన్నంతలో తమ తమ విధులు నిర్వహించడంలో వీళ్లమ అప్రమత్తులను చేయాలి.

4) ప్రజా ప్రతినిధులు: అందుబాటాల్లో వీళ్లు ముఖ్యం. ప్రజల అవసరాలేమిటో తెల్సుకొని, వైవారికి తెలియజేయాలి. నలహాలు పొంది, రైతులచేత ఆచరింపజేయాలి. ఇందుకు చదువుకున్న యువకులు ముందుకు రావాలి. ఎన్నికల నమయంలోనే కాక మిగతారోజుల్లోకూడా ప్రజల ఎదుటకు వచ్చే అలవాటు చేసుకోవాలి.

ఈ నాలుగుమాటలు వ్రాయడానికి వున్నిగొల్పింది- మా ప్రాంతం రైతుల అవస్థలే! నాకు తెలిసినంతమటుకు యీ ప్రాంతవు వరికి సోకివుండే తెగుళ్ళు, వాటి నివారణలు తెలియజేస్తున్నాను. తప్పులుంటే క్షమించండి (అనుభవంలేదు).

ట్రైపోరైజా పురుగు

ఈ పురుగుయొక్క రెండవదశ (Larva) అకు మొదలు తినివేయును. అందువలన అకులు ఎండిపోయి, ఎఱ్ఱగా మారిపోవును. రైతులు మామూలుగా ఎండిన అకులేమోనని మొనపోవటకూడా జరుగుతుంది. తర్వాత మిదలుకుప్పకి దివరి అకునుదంవును. దీనినే 'డెడ్‌హార్ట్' అంటాయ. తెల్లవెన్నులు వస్తాయి.

ఈ పురుగువల్ల దాదాపు 30 శాతం నష్టము నంభవించింది. పురుగు వను వు వవ్వరంగు రెక్కలుగలిగి పైరెక్కల మధ్యలో వల్లని మచ్చవుంటుంది.

నివారణ: దాలాపరకు చేయకూడి పోయింది దాడులోనే నిర్మూలిస్తేమంచిది. అనా వ్యాప్తం 15 రోజులకొకసారివంతున 'పారాథియాన్' రెండుపాడ్లు కల్లాలి. (ఒక బొమ్మమండి 8 గ్యాల్ల నీటిలో కలిపి, ఎకరానికి 15-20 గ్యాల్లు వుపయోగించాలి)

స్పోడోప్టెరా

అకులను విపరీతంగా తినివేస్తుంది. వవ్వని పురుగులు అకులోకలిసి కనిపించవు. దీని పెంట అక్కడక్కడా వుంటుంది.

నివారణ: కాతులను వరిలో వడిన పురుగులనుతింటాయి. గమనిక: మందులు చల్లకముందు వడలాలి.

డి. డి. టి. కాగా పనిచేస్తుంది. శేక పోతే పారాథియాన్ వాడండి.

నెఫలోక్రోసిస్

ఈ పురుగు అకులు ముడిచి, ఆ ముడతలోనుండి పచ్చని పదార్థము (క్లోరోఫిల్)ను తినివేస్తుంది. నివారణ: మెంటికి గాని, మందనుగాని చేము లో లాగాలి. తర్వాత ముడికపండివల్లాలి.

పచ్చ జాసిడ్స్

దీని గ్రుడ్లు, పెద్దలు చెట్టురసమును పీల్చివేసి బలహీనము చేస్తాయి. డి డి టి. 1 % చల్లాలి.

తిగర్స్, హిస్పా మొదలగునవికూడా వున్నాయి. ముడతపండిగాని, పారాథియాన్‌గాని, డెమిక్రాన్‌గాని చల్లవలెను.

— —

గాంధీజీకి నివేదన

(5 వ పేజీ కొనవ)

అవును నిజమేనన్నాడు.
వదవులుపోయిన పాతవండితొక్కులు
కామరూపులైన వరాన్నభుక్కులు
పదవీపీఠాల వలుకుబళ్ళు
వంటిళ్లనిండా వదుచుకున్నాడు.
రదుజనిధితో పాటు
రాజకీయ పొరకార్యాల పాపాటునంది
ఉడాకంటాళ్ళ వన్నుల యిరుకుదారి
వెలికివచ్చిన కృష్ణమూదారి
కొత్త కాంగ్రెసుబండా నెగురవేశాడు
ముచ్చటగా మూడు మాటలన్నాడు
ఇందిరకణ్ణము రాగెన్నేవ్వాడు
ఆమె పూర్వుల త్యాగాలవ్యతివలం
పార్టీ వ్యక్తుక్యాధికారాలన్నాడు
సోషలిజాన్ని కావ్య స్తోవేయమన్నాడు
ఈ జాతర సిశతయంతికి కామక
జాతి విధ్వంసపరుల వేడుక
ఇంత కల్లోలం వ్యాపలపేర
దారకప్పుల కోరికమేర
జరిగినట్టు వల్లిస్తున్నాడు
సోషలిస్టు తంత్రాలవారు
ఆకాశవాణి కబే నేర్పారు
ఇలా ఎన్నని న్యాయము కావు!
సోషలిజంవద్దు పాశవికంవద్దు
ఇంత కూడుగుడ్డా వుంటేచాలనే
సామాన్య మానవుడి గోడు
వినేవాడు లేనేలేడు
ఓ స్వతంత్ర భారతకత
ఈ దేశ స్వజలువిడే వ్యధ.

వెంకటగిరి డిఖ ముఖ కోర్టులో

O. S. No. 45 of 1969.
వుట్టా చిన్నయ్య .... —వాది.
వైరా బలరామయ్య —ప్రతివాది.

పై నెంబరున దావా షెడ్యూలు దాఖలా ఆస్తిని స్వాధీనపరచమని వాది నిమిత్త దావా దాఖలుచేసి యున్నందుకుగా నీకు నోటీసునియిత్తమై 6-12-69 శేది పగలు 10 గంటకు పై కోర్టులో హాజరై నీకేమైన ఆక్షేపణలున్న తెలుపుకోవలసినది. అట్లు హాజరుకాని యెడల నీ వరోక్షమున దావా తీర్మానింపబడును.

—పై. రామారావు—వాదిఅడ్వకేటు.

మనకూవున్నారు-పబ్లిసిటీలో సిద్ధహస్తులమనుకునేవారు!

పోస్టర్లు, బానర్లుకూడా పబ్లిసిటీయేనా?

ఒక చిత్రం విజయవంతమయేందుకు అందులో నటించిన ఎంతఅవసరమో పబ్లిసిటీకూడా అంతముఖ్యమే మన నిర్మాతలు చిత్రం పూర్తిచేయటమే కష్టమైపోతోంది. హైయిమాక్సు సీను తీసేటప్పటికే నిర్మాత కళ్లు తేలేస్తారు. ఏదోవిధంగా తీసేసి దేశమ్మీదకు వదలాలనే చూస్తారుగాని దానికి సరైన ప్రచారం వస్తుందా లేదానని చూసేవారు తక్కువ.

చిత్రంలో ఏ కాస్త సరుకున్నా, పబ్లిసిటీ బాగా పనిచేస్తుంది. ఈ విషయంలో హాలీవుడ్ నిర్మాతల తర్వాత హిందీవారిని చెప్పుకోవచ్చు. దక్షిణాదిలో తెలుసినవారిని చెప్పుకతీరాలి.

కే. కే. వాసన్ చంద్రలేఖ, అవ్వయార్ చిత్రాలకు చేసిన పబ్లిసిటీ మరువరానిది. అవ్వయార్ చిత్రం తొలిరోజుల్లో జనాన్ని ఆకర్షించలేదు. దెబ్బతిన్నదనుకున్నారు. ఆ పరిస్థితుల్లో వాసన్ అవ్వయార్ రంగుల బొమ్మను ముద్రించి, వనువు కుంకుమతోసహా ప్రతియింటికి పోస్టుద్వారా పంపారు. జనంలో సంచలనం కలిగింది— ఏమిటి మనకు పచ్చిందేనని.

అలాగే — యిప్పుడు 'మనుషులు మారాలి' చిత్రానికికూడా చేశారు. చిత్రంలోని విజయపాత్రచేత కన్నీటిగాథను చెప్పించి, 'యిలాంటి దుస్థితి మీకు కలగాలా? నన్నేంచేయమంటారు? చెప్పండి' అనే వుత్తరాలు ఆంధ్రదేశంలోని ప్రతి స్త్రీకి పంపారు. అంతే ఎన్ని లక్షల ఉత్తరాలు వంపివుంటారో ఆలోచించండి.

ఈ ఉత్తరం చూచిన పియిల్లాలు ఆ సినిమా చూడకుండా వుంటుంది? తప్పక చూస్తున్నారు. అందుకే ఏ పూళ్లోచూచినా ఆ పిక్చరు ప్రదర్శింపబడుతున్న థియేటరంతా ఆడవాళ్లే!

అయితే—యిదంతా ప్రయాసతోకూడిన పని. మంచి మార్గాంతరాలి. అన్నిటికన్నా ముఖ్యకావాలి. అవన్నీ తెలుసినవారికి వున్నాయి కాబట్టే 'కేష్' చేసుకుంటున్నారు.

మనకూ వున్నారు— పబ్లిసిటీలో సిద్ధహస్తుల మనుకునేవారు! ఏంలాభం— పోస్టర్లు అంటించటం— బేనర్లు కట్టడమేనా పబ్లిసిటీ!

ని శ్రీ కొలను బ్రహ్మానందరావు

విజయ విదేశయాత్ర

ప్రజలకు సినిమాతారలపై గ్లామర్, కామూ తెరతారలవాలనే ఆరాటమూ పెరగటానికి కారణం లేకపోలేదు. ఈ నాడు అనామకులై ప్లాట్‌ఫారంమీద తిరిగే వారూ, ఏ కోడంబాకం గుడిసెల్లోనో నేలబాడుగయిస్తూ కాలక్షేపంచేసే అమ్మాయిలూ, అమాంతంగా 'స్టార్స్' అయిపోయి, ప్రేక్షకులచే ఆరాధింపబడుతుంటే— తామూ ఏదో ఒకనాడు అంతటివారమైపోలేమా అని ఆశపడతారు! సినిమాపిచ్చి వున్నవారికి అది సహజం!

—కాకపోతే, కె. ఎస్. గోపాలకృష్ణ 'కర్పగం' (మన 'కోడూ సిరా') చిత్రంలో కె. ఆర్. విజయను పరిచయంచేసేరోజుల్లో ఆమె పరిస్థితి ఎలా వుంది—ఇప్పుడెలావుంది! ఆ గోపాలకృష్ణనే తటస్థపడకపోతే కె. ఆర్. విజయ ఈ నాడు విదేశయాత్ర చేసేదేనా?

'కర్పగం' చిత్రం హిట్ అవటంతో విజయ 'స్టార్' అయింది. ఆమెలో నటనా నుభవము, చక్కని కనుముక్కుతీరూ వుండికాబట్టి ప్రేక్షకుల్ని ఆకర్షించింది. పెద్ద సినిమాస్టార్ అయినతర్వాత కోటీశ్వరుణ్ని పెళ్ళిచేసుకుంది.

అతనితో ఇప్పుడు విదేశాలు తిరిగొచ్చింది. వెళ్ళేముందు ఎవరికీ చెప్పకుండా రహస్యంగానే వుండాలనుకుంది. కాని చాలామంది శ్రేయోభిలాషులకు తెలిసిపోయి, విమానాశ్రయందగ్గర వీడ్కోలిచ్చారు. అలాగే బొంబాయిలోకూడా.

ఆమె కువాయిట్, బీరూట్, రోమ్, వాటికన్, జనీవా, ఫ్రాంకుఫర్టు, హాంబర్గు, పారిస్, లండన్ చూచి స్వదేశానికి తిరిగొచ్చింది.

లండన్‌లో మిత్రులంతా వీడ్కోలిచ్చారు. ఇది ఆమె 'ప్రైవేట్ విజిట్' కాబట్టి అధికార లాంఛనాలేమీలేవు. అక్కడిప్రజలను, వారి నాగరికతలను అవగాహనచేసుకుంది. "పారిస్‌లో పబ్లిగ్గా ప్రేమవ్యవహారాలు నిరాటంకంగా సాగిపోతుండడం నాకు కొంచెం ఎబ్బెట్టుగా కనిపించి ఆశ్చర్యపరిచింది" అంటుంది కె. ఆర్. విజయ.

మనుషులుమారాలి: వ్యాసరచన పోటీ

'మనుషులుమారాలి' చిత్రంపై నెల్లూరు ఫిలింక్రిటిక్స్ అకాడమీ, నెల్లూరు వారు వ్యాసరచనపోటీని ఏర్పాటుచేశారు. ఈ చిత్రం మీకు ఎందువల్ల నచ్చిందో; చిత్రంలో ఏ అంశాలు, హంగులు ముఖ్యంగా నచ్చాయో, వివరిస్తూ రచయితలు నవంబరు 30 తేది లోగా కార్యదర్శి, వెఫ్కా, నెల్లూరుకు పంపాలి. వీటిలో ఉత్తమంగా నిర్ణయించబడిన ప్రథమ, ద్వితీయ, తృతీయ రచనలకు బహుమతులివ్వబడుతాయి. డిసెంబరు మొదటి వారంలో ఈ చిత్రంలోని నటీనట, సాంకేతికబృందాన్ని నెల్లూరులో సన్మానించేందుకు కమిటీకూడా నిర్ణయమైంది.

ఖడ్గ వీర

శ్రీ విజయరాణీ కంబైన్స్‌వారి జానపద చిత్రానికి 'ఖడ్గవీర' అని పేరు పెట్టారు. కాంతారావు, రాజశ్రీ, జ్యోతిలక్ష్మి, రాజనాల, విజయలలిత తదితరులు నటిస్తున్న యీ చిత్రానికి నిర్మాతలు కె. ఎం. కృష్ణంరాజు, కె. శోభనాచలం. మండ్ర సూర్యనారాయణ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని కె. ఎం. నాయుడు నిర్వహిస్తున్నారు.

—కొరవ 10 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

లక్ష్మినారాయణశర్మ నెల్లూరు

ప్ర: 'అగ్గివీరుడు' చిత్రాన్ని గురించివ్రాస్తూ విఠలాచార్య 'నేనంతేనేనే' చిత్రాన్ని తీసి దెబ్బతిన్నాడు అన్నారు. ఆ చిత్రాన్ని వారేనా తీసింది?

జ: అది పొరపాటు. విఠలాచార్య తీసింది 'నిన్నే పెళ్ళాడుతా' 'నేనంతేనేనే' తీసింది డూండీ, సుందర్లాల్.

ఓ. చెంచయ్య నెల్లూరు

ప్ర: రామారావుగారు ప్రతిసారి మన తుఫాను బాధితుల సహాయార్థం ఆంధ్రలో దండెత్తతారే ఈసారి ఇంకా బయిలుదేరలేదేమండి? ఏమైనా మరచిపోయారా?

జ: నిత్యం వచ్చేవారిత్ర పిడిచేవారెవరుంటారు— అని సామెత వుండిగదా! ఈ సంవత్సరం ఆంధ్రకు మూడుసార్లు తుఫాను! ఎవరిస్తారు డబ్బు?

ఓ. చెంచయ్య, కనకం నెల్లూరు

ప్ర: ఈమధ్య మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రామారావును జాతీయ పాదువుకాలకు ఉపాధ్యక్షునుగా నియమించిందన్నారు. రామారావు యిప్పటికి పాడువు ఎంతచేశారో కాస్తతెలపండి.

జ: ఆశర్లచేత పాడువు చేయించాలి. అయినా రామారావు చాలా పాదువరి.

చెంచుకృష్ణయ్య విద్యానగర్

ప్ర: ఎన్. టి. రామారావుగారితో శ్రీమతి కృష్ణకుమారి నటించడం మానుకున్నట్లైనా?

జ: అప్పుడే నమ్మకండి. ఈ పరిశ్రమలో అనంతవారేమీలేవు. ఇవ్వాళ తిట్టుకున్నవారు రేపు టపాలు రాసుకుంటూ కారల్లో తిరగ్గలరు.

బాలాజీసింగ్ ముత్తుకూరు

ప్ర: బీటూరి నిర్వహణలో జానపదచిత్రం నిర్మిస్తున్న "విజయలలితా" పిక్చర్స్ అధినేత "సెక్స్‌బాంబ్" విజయలలితేనా?

జ: కాదు. ఆమెలాంటి అదృష్టం తనకూ రాకూడదా అని నిర్మాత వుద్దేశ్యమై వుంటుంది.

ఏ. వి. సుబ్బారావు నెల్లూరు

ప్ర: 'మనుషులుమారాలి' చిత్రం చూచిన తర్వాతనైనా మన తెలుగు నిర్మాతలు బుద్ధికలిగి ఆదరిస్తారో లేదో?

జ: మళ్ళీ ఏ మళయాళీవాడో అలాంటి మాయచేస్తే మనవాళ్ళు అనుకరించటానికి సిద్ధమే.

యం. సునీత రావలి

ప్ర: ఏమిటండీ! 'జ్యోతిలక్ష్మి, విజయలలిత' చిత్రాలలో అసభ్యకరమైన దుస్తులతో కన్పించి మా స్త్రీ జాతికే తీరని అవమానం కలిగిస్తున్నారు. ఈసారి మీరైనా అలా నటించొద్దని హెచ్చరించకూడదంటండి?

జ: ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. మీ ఆడవాళ్లుకూడా ఆనందించేవారు లేరంటారా? మహిళా సమాజాలు అనవసరంగా ఉపన్యాసాలు యిచ్చేకంటే యిలాంటి సమస్యలపై ఆలజడి లేవదీయకూడదూ?

టి. సుధాకర్‌నాయుడు తోటపల్లిగూడూరు

ప్ర: 'సిపాయిచిన్నయ్య'లో నాగేశ్వరరావు కె. ఆర్. విజయను గూడెంలో కారులో దించినపుడు నల్లచీర, నగలతో చూపిస్తారు. తర్వాత సత్యనారాయణ బుజావు చేసేటప్పుడు తెల్లచీర, నగలు చూపిస్తారు. ఇది డైరెక్టరు లోపము కదా?

జ: రంగుపోయింది, అది ఫాస్ట్‌కలర్ కాదేమోననుకోకూడదా?

ఎస్. కె. జిలాని రావూరు

ప్ర: ఇటీవల జమీన్‌రైతులో రామారావుగార్కి పద్మశ్రీ బిరుదు ఇచ్చుట వృధా అని వ్రాసిరిందినారు. ఎందువలన? శ్రీ రామారావుగారు రాయలసీమ కరువుకు ఆదుకున్నాడు ఇటీవల జరిగిన తుఫాను బాధితులకు పూరుపూరు తిరిగి విరాళాలు దండి సహాయపడినందుకా! నాగేశ్వరరావుగారు ఏ ఒక్క మంచిపని అయిన చేసినాడా? రామారావుకు కాదు నాగేశ్వరరావుగార్కి పద్మశ్రీ బిరుదు ఇచ్చుట వృధా అవుతుందిగా?

జ: మీరు నా సమాధానాన్ని సరిగాచదివి అర్థం చేసుకోకుండా ఈ ప్రశ్న వేశారు. ఇద్దరికీ యిచ్చినందువల్లగాని, ఏ ఒక్కరికి యిచ్చినందువల్లగాని నాకు నష్టమేమీలేదు. అసలు — యీ పద్మశ్రీ బిరుదులకే విలువలేదని నేనన్నాను.

> **ప్రశ్నోత్తరాలు**
>
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపండి
>
> కొలను బ్రహ్మానందరావు,
> 7—నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు-17.

ఏ. సుధాకరరావు గూడలి

ప్ర: పాఠకులందరు ఎక్కువభాగము సినిమాను గురించి ప్రశ్నలు అడుగుతుంటారుకదా! ఇక ఏ ఇతర ప్రశ్నలు అడగరు. కారణం?

జ: అడుగుతున్నారు. కాని ఇది సినిమా శీర్షిక కాబట్టి ఆ ప్రశ్నలకే సమాధానాలిస్తున్నాను.

ఇ. సులోచనారాణి కావలి

ప్ర: ఈ సంవత్సరం విడుదలయిన (ఇంతవరకు) రామారావు, నాగేశ్వరరావుల చిత్రాలను పరిశీలిస్తే రామారావు వెనుక బడ్డారని, నాగేశ్వరరావు రాకెట్‌లా ముందుకు దూసుకుపోతున్నారని అర్థమవుతుంది. రామారావు నటించిన సాంఘికాలు, జానపదాలు ఏవీ జనం చూడలేదు. స్వంతచిత్రం 'వరకట్నం'ను ప్రజలు తిరస్కరించారు. కథానాయకుడు నాలుగువారాలు మించి ఏ కేంద్రంలోకూడ ఆడలేదు. తల్లితండ్రులు, ప్లాప్. నిండుహృదయాలు అంతే. విచిత్ర కుటుంబం పర్వాలేదు. జానపదాలు అన్నీప్లాప్. నాగేశ్వరరావు చిత్రాలన్నీ గ్రాండ్ గ్రాండ్‌సక్సెస్ అయ్యాయి. వచ్చే సంవత్సరంకూడ నాగేశ్వరరావుకు ఏ డోకాలేదు. 'తల్లా పెళ్ళామా' రామారావును మళ్ళీ దెబ్బకొడుతుంది. ఏమంటారు?

జ: మీరేదో అభిమానంతో రాస్తున్నట్టుగా వుంది. నాగేశ్వరరావు చిత్రాలుగా దెబ్బతిన్నవి లేకపోలేదు. 'కథానాయకుడు' విషయం ఏమిటి? 'నిండుహృదయాలు' బాగానేపోయింది.

—కొరవ 10 వ పేజీలో

మంచి సెంటర్‌లోని అంగడికొట్టు అమ్మకము

నెల్లూరు శిఖరంవారివీధిలోని 86/A కొట్టు (ప్రస్తుతం రాయల్ పేపరు కంపెని బాడుగకు వుండేది) వెడల్పు 20 అడుగులు, పొడుగు 30 అడుగులుకలది. పదరు కొట్టుకు 4 ద్వారబంధములు పేకు బి, కరెంటు, కప్పుపైన రూ. 5 వేలు విలువ గల జింకురేకులూ, దానిపై కళ్ళికోటి పెంకులుకప్పి, రంగూన్ టేకుదూలములు గల 8½ అంకణములు కలది.

సంప్రతించు పలెను—
గునుపాటి రాజా
C/o కెన్నప ఏజన్సీస్,
శిఖరంవారివీధి — నెల్లూరు.

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో
O. S. 38/67. E. P. 59 of 69.
సుంకరి అప్పారావు వగైరాలు —వాదులు-డిక్రీహోల్డర్సు.
అవాల గోపాలం —ప్రతివాది-జె. డి.

1-వస్తువు:- పై నెంబరులో వాదులకు ప్రతివాది యివ్వవలసిన అమలు మొత్తం వగైరాలకుగాను శ్రీకాకుళం కాలూకా, నెల్లివర్తి గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవములు కలిగినటువంటిన్ని, పాత 1-శి రు 4-50 లు శిస్తుచెల్లే సర్వే 270/4 నెంబరు పూరా యు 0-30 టున్నూ, సర్వే నె 244/8 రు పూరా యు 0-45 సెంట్లు. వెరశి:- యు 0-75 సెంట్లు విస్తీర్ణముగల గం తి వల్లం భూములన్నూ.

2-వస్తువు:- డిటో కా॥ డిటో గ్రామం పెద్దవీధి ఉత్తరశ్రేణిలోయున్న ప్రతివాదికి హక్కు అనుభవములుగల [తూ-ప] సుమారు 7½ మూరలున్నూ [ఉ-ద] 50 మూరలు కొలతగల స్థలములో యుండుకున్న పూరిగృహ నివేశనావర్ణ స్థలము లున్నూ 22-12-69 తేదిన పగలు 11 గంటల లగాయతు యాలము కాబడును. గనుక పలయువారు అనరికి హాజరుఅయి పాడుకోవచ్చునని ఇందుమూలముగా ప్రకటన చేయడమయినది.

షరా: 1-వస్తువుకి 12-6-67 తేదిన పిడ్డపు రెడ్డి అప్పారావుగారి పేరను ప్రతివాది రూ. 1000/- లకు వ్రాయించియిచ్చిన తనఖావత్రం కా॥ అసలు వృద్ధులకు లోబడి యాలము కాబడును.

వాద్లు-డిక్రీహోల్డర్సు కిమ్మతు 1-వలాటు: రూ. 750/- లు 2-వలాటు రూ. 800/- అమీనాకిమ్మతు 1-వలాటు: రూ. 1500/- 2-వ లాటు:- రూ. 600/- లు.

—పుప్పాల కామేశ్వరరావు, వాదుల అడ్వకేటు.

బాపట్ల సబ్ జడ్జిగారి కోర్టులో
Sc. 231/59. E. P. 112/69.
ఉరమా వెంకట్రావు —డిక్రీహోల్డరు.
షేకు మహమ్మద్‌ఖాశింవగైరా-జె. డెటర్సు.

గుంటూరు డి॥ చీరాల సబ్ డి॥ లో చేరిన, ఉప్పుటూరుగ్రామంలో ప్రతివాద్లుకు హక్కుగలిగి వేలం కావలసిన స్థిరాస్తి వివరం:- (1) డి॥ నె 338/4 రు యు 0-75 టు మెట్టభూమి. సర్కారుపాట రూ. 1000/- (2) డిటో గ్రామంలో ప్రతివాద్లు కా॥ ఇల్లు, స్థలముకు హద్దులు:- [తూ] గట్టు బుల్లెమ్మ వగైరాలస్థలం గ. 15 లు [ప] షేకు అక్బర్ సాహెబు వగైరాలస్థలం గ. 15 లు [ఉ] గట్టు బుల్లెమ్మ వగైరాల స్థలం గ. 11 లు [ద] రాజబాటు గ. 11 లు. ఈ హద్దులలోని స్థలం, యిందులోని పూరియిల్లు, యిందుకు సంబంధించి యావత్తు కల్ప సామానులు సహా.

సర్కారుపాట రూ. 300/- లు.
వేలంవాయిదా 12-1-1970 తేది.

—బి. నారాయణరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

ఆంధ్రదంత వైద్యశాల

నెల్లూరు.

తిప్పరాజువారి వీధిలో జమీన్‌రైతు ఆఫీసు దగ్గరకు మార్చబడినది.

డాక్టర్ కె. మోహనరావు.

మదనపల్లి డి॥ ము॥ కోర్టులో

O. S. 111/51. O. E. P. 140/69.

యస్. యజ్. రామానుచార్లు —వాది.

సుంకు వెంకటప్పవగైరా—ప్రతివాదులు.

పై నెంబరులో 40 ప్రతివాదియగు చెన్నంశెట్టి నారాయణప్పగారికు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 19-1-1970 తేది పగలు 11 గంటల లగాయతు యాలం వేయబడును. సవాలు దారులు సవాల్ చేయవచ్చును.

షెడ్యూలు:-

చిత్తూరు డిస్ట్రిక్టు, మదనపల్లి తాలూకా, రంగసముద్రంగ్రామం దాఖలా చెన్నంశెట్టి నారాయణప్ప తాలూకు స్థిరాస్తి వివరం:-

(1) సర్కారు డి॥ నె 1344 రు తూర్పు డి॥ నె 448 రు దక్షిణం వాదికి ఈదావాలో యిదే నెంబరులో వాది భాగమునకు వచ్చి వుండే య 0-71½ ట్లు జమీను, పడమర డి॥ నెం. 1342 రు.

(2) డిటో డి॥ నె 1345/2 రు తరి పైకి య 0-60 ట్లు, (0 - 243 హె) వుత్తరం నెం. 1345/1 రు వాది భాగమునకు వచ్చిన జమీను, తూర్పు డి॥ నె 447, 448 దక్షిణం ఇదేనెంబరులో వాది భాగమునకు వచ్చిన య 0-60 ట్లు జమీను, పడమర డి॥ నె 1342 రు ఇదే నెంబరు 1345/2లో బాయింటుగా వుండే భూమిన్ని, అందుకు అనుకొని వుండే బావి.

(3) డిటో డి॥ నె 1345/3 రు తరి పైకి య 0-75 ట్లు (0 - 304 హె.) వుత్తరం డి॥ నె 1345/2 రులో వాది భాగమునకు వచ్చివుండే జమీను, తూర్పు డి॥ నె 1447, దక్షిణం యిదేనెంబరు డి॥ నె 1345/3 లో వాది భాగమునకు వచ్చివుండే య 0-75 సెంట్లు జమీను, పడమర డి॥ నె 1342 రు.

(4) డిటో డి॥ నె 1345/3 రు తరి పైకి య 0-36½ ట్లు, (0 - 148 హెక్టార్లు) వుత్తరం ఇదే నెంబరు 1345/3 లో వాది నిర్నీ, 49-వ ప్రతివాది అగు చెన్నంశెట్టి నారాయణప్పకు బాయింటుగా వుండే 15 సెంట్లు జమీను, దక్షిణం ఇదే నెంబరులో వాదిభాగమునకు వచ్చివుండే య 0-36 సెంట్లు జమీను, పడమర డి॥ నె 1342 రు.

(5) డిటో డి॥ నె 1345/1, 1345/2 పెరుల్లో పడమరదిశలో వుండే 0-12 సెంట్లు (0 - 49 హె.) జమీనులో వుండే బావి. బావిలో బాయింటు అర్థభాగము.

పై జమీనులున్ను, అందులోవుండే నా నా తి వృక్షములున్ను, సిటి పారుదల, కాల్వలు అధారములున్ను.

ఇందుకు ఇ. సి. 1-1-57 TO 28-9-69 తేదివరకు దాఖలు చేసి, ఇ. సి. దాఖలా కాకట్టు పిమిస్సిరేషుగాన, విలంబవలెను.

—యస్. వి. వరదాచార్యులు, వాది అడ్వకేటు-మదనపల్లె.

పసిరికలు -

- కామెర్లు

★★★ లోకవృత్తం ★★★

(3 వ పేజీతరువాయి)

అయ్యేదాని విలువకు గలతేడా విపరీతం. ఈ అగాధాన్ని పూడ్చేవారెవరు? తర, తమ భేదాలతో దేశదేశాలకు మధ్య ఇట్టి అఖాతాలున్నవి. ఇవి పోవలెనంటే వృద్ధికి వచ్చిన దేశాల యువకుల్లో నవచైతన్యం రావలెను.

ఆ యువకులు తమ సంపన్నత్వాంతై తాము చెల్లించే మూల్యాన్ని పక్కగా గణించుకోవలెను. ఎన్నెన్ని పర్వణలు, ఎంతటి హింసాకాండ, ఎన్ని మారణాయుధాలు, ఎక్కడికక్కడ ఎన్ని యుద్ధోన్మాదాలు, ఆశయరహితమైన జీవనాలు గడప లేని యువకుల వక్రమార్గాలెన్నో—ఈ విధంగా ప్రపంచం పాక్షికంగా సంపన్నంగా వుండి బాధపడిపోతున్నది. ఈ సత్యం గ్రహించిన సంపన్నదేశాల నవ యువకులు నవ్య ప్రపంచ నిర్మాణానికి ముందుకువస్తే, ఆశయపూర్ణమైన జీవనాలు గల ఆఫ్రోసియా ప్రజలలోని అభ్యుదయ శక్తులన్నీ వారికి సాయపడగలవు.

ఉదా: పాస్‌పోర్ట్ లేకుండా చేయమన్నాడు ఫుల్లర్. పాస్‌పోర్ట్ అనగా దేశాలు దాటివెళ్ళే రాదారిచీటీ. ఈ రాదారి చీటీకి విరుద్ధంగా డి. శే. లోహియా పోరాడినాడు.

పాస్‌పోర్ట్ లేని ప్రపంచానికి ఇండియా దారిచూపిస్తే బాగా వుంటుందని ఫుల్లర్ సూచించారు. 'భారత ప్రపంచ మానవపత్రం' పొందినవారంతా భారతదేశంలోకి రాకున్నా, చుట్టుప్రక్కల ఎక్కడైనా వుంటారు. నవ్య ప్రపంచ నిర్మాణానికి తోడ్పడతారు.

దేశదేశాలు గోడలు కట్టుకుని ఎన్నాళ్లు భోగించడం? ఈ గోడలకు పెద్దపేర్లు పెట్టుకున్నారు. నిరాటంకమైన పెత్తనానికి రాచలావణి ప్రాంతంగా ఒక దేశాన్ని చేయడం కోసం ఈ గోడలు నిర్మించారు. ఒక్కొక్క ప్రజకు ఒక్కొక్క దేశంలో సార్వభౌమత్వం!

ఫుల్లర్ కోరేది ప్రపంచాన్ని శాసించే సార్వభౌమత్వం; పూర్వపు సార్వభౌముల సామ్రాజ్యం వంటిదికాదు. ఇందులో ప్రపంచ ప్రజలంతా సార్వభౌములు.

సామ్రాజ్యవాదాన్ని ఓడించడానికి దేశశక్తి కావలసివచ్చింది. అన్నిదేశాలు రమారమిగా (మిగిలినవి నేడో రేపో, విమోచనం పొందక తప్పదు) స్వరాజ్యం అనుభవిస్తున్నవి. ఇందులో సంపన్న సీమలకు, బడుగు సీమలకు మధ్య జీవన ప్రమాణాలలో, ద్రవ్యార్జనలో, అంతరం పెరిగిపోతున్నది. ఉత్పత్తి, వ్యాపారాదులలో నూతన దృష్టి రానిదే Unctad (ప్రపంచవ్యాపారంలో, పరిశ్రమాదులలో నన్న, లావుపాటి దేశాలకు సమైక్యం చేయడానికి యత్నించే ప్రపంచసంస్థ) సఫలం గాలేదు.

యుద్ధోన్మాదం పోయిందిగాని ప్రపంచంలో యుద్ధభీతి పోలేదు. సంఘర్షణకు గల పునాదులు పూర్తిగా సడలలేదు. ఒక నూతనదృష్టి ప్రపంచానికి రానిదే అది సాధ్యం కాదు.

గాంధి శతాబ్ది మొన్ననే ముగించిన మనం ఒక్కసారి ప్రపంచానికి గాంధీజీ యిచ్చిన సందేశాలన్నీ చదివితే, ఇటువంటి నూతనదృష్టినే ఆయన ప్రబోధించినట్లు స్పష్టమవుతుంది.

బక్‌మిన్‌స్టర్ ఫుల్లర్ పథకం, అందువలన, మనకు పూర్తిగా కొత్తదిగాదు. అపరిమితమైన కోర్కెలు, విపరీతమైన పారిశ్రామికప్రవృత్తి, మారణాయుధాలవృష్టి గాంధీజీకి గిట్టవు. ఆయన ఆనందించే ప్రపంచంలో సరళమైన మానవులు సేవానిరతిగల్గి నిరాడంబరమైన జీవనాలను, పరిమితమైన కోర్కెలు గల్గి వుంటారు. దానిని స్వీకరించడానికైనా గాంధికిమ్మలు సైతం అంగీకరించరు. వారు అంగీకరించినా, క్రియలో పూజ్యం. అందరిదీ ఒకే దారి. అమెరికన్, ఆఫ్రికన్, రష్యన్, ఇండియన్, అరబ్ — అంతా సమృద్ధిని స్వీకరించుకొని, భోగించవలెననే దారిన పోతున్నారు. ఇందులో గాంధీమార్గం సాధ్యంకాదు. కాని గాంధీబోధ సారాంశం ఆచరణయోగ్యం అవుతుంది.

విశ్వమానవ కల్యాణం, ఉత్పత్తి సంపిణీలు చేసేవారంతా పైనిపులవలె, జీవర్ధవలె ధర్మానుసారంగా సేవాభావంతో కృషిచేయవలెననే భావం, కలవారు లేనివారికి ధర్మకర్తలనే భావంతో వర్తించడం—ఇవన్నీ మనం శ్రమపడిఅలవర్చుకోదగిన అంశాలు.

ఎంతవరకు మనకు ఇవి పట్టుబడగలవో అమేరకు ఫుల్లర్‌వంటి మాన్యుల పథకాలకు ఆదరణవస్తుంది.

ఎవరికి దొరికింది వారు భాజేయడం అలవాటైన ప్రపంచంలో ప్రగతి దుర్లభం. ఈ వ్యవస్థస్థానే ప్రజలందరి సౌఖ్యాన్ని గుర్తించి మానవులంతా నడుచుకునే ప్రవృత్తి రావలెను.

కుటుంబంలోవుండే దృష్టి ప్రపంచానికి అవలంబన కావలెను. పృథివి మన కుటుంబం.

జై జగత్!

వారం....వారం

(3 వ పేజీతరువాయి)

ఢిల్లీ జనసంఘం కి పట్టుగొమ్మగా వుంటూ వుండినది. ఇందిరాగాంధి నూతన పోకడ వచ్చినప్పటినుంచీ, దానికి సవాల్ వచ్చి పడినది.

ఈ రెండు శక్తులకు సంఘర్షణ తప్పదు. సంఘర్షణ తీవ్రంగా జరిగితేగాని ఒకర్నొకరు అర్థంచేసుకుని సహజీవనం చేయరు.

,   ,   ,

ఎన్ని శక్తులు ఎటు పోర్లినా, కాలపురుషుని అనుగ్రహం ఇందిరాగాంధిపై ప్రసరిస్తున్నది. అది తథ్యం. ఆమె శ్రద్ధానిగా వుండవచ్చు, వుండకపోవచ్చు, కాని ఆమె లేవదీసిన ఉద్యమం ఆగదు. ఎవరో ఒకరు రాడికల్ శక్తులను కలిపి దేశానికి ఒక నూతన కార్యక్రమాన్ని యివ్వవలసి వున్నది. ఆ పాత్రను ఇందిరాగాంధి నిర్వహిస్తున్నది. ఆమె నిమిత్తమాత్రమే. చరిత్ర కొరకు అల్పారి అల్పమైన సాధనం.

ఈ ఉద్యమం విజృంభిస్తే, నేడు ఇందిరాగాంధిని అభిమానించే వారిలో కొందరికి దుఃఖం కలగవచ్చును. వారు దారిలో జారిపోతారు. వారి స్థానాన్ని మరొకరు ఆక్రమిస్తారు.

సిండికేట్ వైపున జోరుగా జరిదే శక్తులకు కొన్నింటికీ, ఇండికేట్ వైపున తలదాచుకున్న శక్తులకు కొన్నింటికీ పోలిక లున్నవి. మధ్యేమార్గాన ఈ శక్తులు రాలిపోక తప్పదు.

లోగడ M. N. Roy (యమ్. యన్. రాయ్) కాంగ్రెస్ సంస్థను వశం చేసుకుని దానిని విప్లవసాధనంగా వినియోగించవలెనని ఒక పట్టుపట్టినాడు. తదుపరి, కాంగ్రెస్ అధ్యక్షుడుగా సుభాష్ చంద్రబోస్ తీవ్రంగా కాంగ్రెస్ కార్యక్రమాన్ని నడిపించాలన్నప్పుడు రాయ్ అనుచరులు దానికి సంపూర్ణమైన ఆమోదాన్ని తెల్పినారు. ఆ నాటి నెహరూ-తదితర కాంగ్రెస్ లోపలి సోషలిస్టులు గాంధీజీ మొగ్గను పరిశీలించి, భయపడి, మితవాదుల వైపునే వుండిపోయినారు. నాడే గనక రాయ్, బోస్, సోషలిస్టులు ఐక్యాదులు కలిసి కాంగ్రెస్ సంస్థను స్వాధీనం చేసుకునివుంటే, తదుపరి గాంధీజీ ఆశీర్వాదం కూడా లభించేది. విప్లవం ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకునే వారము. పవర్ అప్పగింత బేరాలు, జిన్నావంటివారికి స్థానం, పాకిస్తాన్ స్థాపన వీటికి అవకాశం ఏవీ వుండేదికావు. ఆ తర్వాత నేతాజీ మహాయత్నం విఫలంగావడం మన దౌర్భాగ్యం.

ఆ రెండు ప్రయత్నాలు వీగిపోయినందున వచ్చిన ఫలితాలను మనం మహాఘోరంగా అనుభవించాం.

ఐనా మనకుకనువిప్పకాలేదు కమ్యూనిస్టు బూచికి మనం భయపడి ఇందిరాగాంధికి బలమివ్వక జారవిడిస్తే అమేరకు పురోగామ ఉద్యమానికి మనం చేటుకులా భంగం చేసుకున్నవారం అవుతాము.

బాగా గమనించండి. ఏదో ఒకశక్తి తమ్ము ఆవేశించకపోతే, ఇన్ని విజయాలను ఇంత శీఘ్రంగా ఇందిరాగాంధి సాధించలేదు. ఆశక్తికి మా నమస్కారము.

అది దేశాన్ని కదిలించింది, రాజకీయ చైతన్యాన్ని మళ్ళీ కలిగించింది, ఒక రాడికల్ స్థాయికి మన రాజకీయాలను తీసుకపోతున్నది. ఇందులో తోడ్పడేభాగ్యం మనకు లభించినందుకు మనం గర్వించవలెను.

అదీ మా మాట. అపైన మీయిష్టం.

చిత్రజగత్

(9 వ పేజీతరువాయి)

మద్రాసులో నెఫ్కా నాటకకళాపరిషత్

నెల్లూరు ఫిలిం క్రిటిక్స్ అకాడమీ (నెఫ్కా) ఆధ్వర్యాన 1970 మార్చి నెలలో మద్రాసులో నాటక, నాటిక, ఏక, బహుపాత్రాభినయాల్లో పోటీలు నిర్వహించబడుతాయి. దరఖాస్తులు 1970 జనవరి 31 తేదిలోగా స్వీకరించబడుతాయి. వివరాలకు కార్యదర్శి, నెఫ్కా నాటక కళాపరిషత్, నెల్లూరుకు రాయాలి.

తెలుగు చిత్రానికి ఫిలిం ఫైనాన్స్‌కార్పొరేషన్ సహాయం

'నేనేమొనగాణ్ణి' చిత్రానికి దర్శకత్వం వహించిన ఎస్. డి. లాల్ చైతన్యచిత్ర అనే బేనర్‌లో సందేశాత్మకచిత్రాన్ని నిర్మించే ప్రయత్నాల్లో వున్నారు. ఈ చిత్రంలో అనేకమంది కొత్తనటీనటులను పరిచయం చేస్తున్నారు. ఈ విస్మృతిలోబడిన నటీనటులందరూ, ఎస్. డి. లాల్‌కు కృతజ్ఞత తెలియచేశారు దినపత్రికల్లో ప్రకటనల ద్వారా!

లాల్ గుండెనిబ్బరంగల వ్యక్తి. మంచి ఆర్గనైజర్. అందుకే హంగులన్నింటిని ఏర్పాటు చేసుకుని ఫిలింఫైనాన్స్ కార్పొరేషన్‌కు దరఖాస్తు పెట్టుకోగా వారు సహాయం చేస్తామని అంగీకరించినట్లుగా తెలిసింది. తెలుగులో కార్పొరేషన్ సహాయం పొందే తొలిచిత్రం యిదే అవుతుంది. లాల్ ఆదర్శప్రాయంగా దీన్ని వినియోగిస్తాడని, మరో పదిమందికికూడా యిలాంటిసహాయంఅందుతుందని ఆశిస్తాం.

బలేపాప

నటి భానుమతి ఐకలాదార్య దర్శకత్వం వహించిన తెలుగు చిత్రాలను తమిళంలోకి 'డబ్' చేసి మంచి వ్యాపారదక్షత సంపాదించింది. ఇప్పుడు తమిళంలో నిర్మించబడ్డ 'కన్నెపాప' అనేచిత్రాన్ని తెలుగులో 'బలేపాప'గా నిర్మిస్తోంది. అదు దరానిన ఒకపాట విజయాగార్డెన్స్‌లో రికార్డయింది. ఇటీవల శారదా స్టుడియోలో షూటింగ్ కూడా ప్రారంభమైంది.

రంగారావు, హరనాథ్, కృష్ణంరాజు, రేలంగి, రమణారెడ్డి, అల్లురామలింగయ్య, కె. ఆర్. విజయ, నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు పి. రామచంద్రరావు

గర్వపతి జయంతి

జయంతి తెలుగు పిల్లయినా, యిప్పుడు కన్నడంలో పెద్ద హీరోయిన్. పేకేరి అమె పురోభివృద్ధికి ఎంతో కృషిచేశారు. ఇప్పుడామె పిడునెలల గర్భవతి. మొన్నిమధ్య తమిళ సాంప్రదాయం ప్రకారం 'పళ్ళికాప్పు' పండుగచేసింది. ఆరోజు గర్భవతికి గాజులు తొడుగుతారు. వచ్చిన పేరంటాళ్లకు గాజులు వేస్తారు. సినిమాతారలు పెద్దగాఎవరూ వెళ్ళినట్టులేదు.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ తరువాయి)

కృష్ణారెడ్డి — అక్కంపేట

ప్ర: అక్కియులు ఎ. ఎన్. ఆర్. స్వంత చిత్రమా, కాదా?

జ: కాదు. సారథీస్టుడియోవారిది.

ఎల్. మల్లికార్జునరెడ్డి — ఆదోని

ప్ర: 'గజదొంగ గంగన్న' అను చిత్రమును చూచిన తర్వాత నాకు వున్న మతి పోయినది. ఈ చిత్రంలో ఏముందని డబ్ చేశారండి?

జ: పామరజనరంజకంగానైనా వుండదా అని నిర్మాత అభిప్రాయం. ఆ పామరులా వంచితులైనారని ఆయనకు తెలియదు.

వెంకటేశ్వర్లు — బుచ్చిరెడ్డిపాళెం

ప్ర: మన తెలుగు చిత్రసీమలో కామెడి పాత్రలు ఈ క్రిందివారిలో ఎవరు బాగా పోషించగలుగుతారు? మన రాజబాబు, పద్మనాభం, రేలంగి, రమణారెడ్డి, చలం, నాగేష్.

జ: ఒక్కొక్కరిది ఒక్కొక్క తరహా! రమణారెడ్డి హాస్యంలో ఒరిజినాలిటీ వుంది. మిగతా వారంతా ఇంగ్లీషు హాస్యనటుల అనుకరణే.

శివశంకర్ — బుచ్చిరెడ్డిపాళెం

ప్ర: ప్రస్తుతం రమణారెడ్డిగారు ఏ సినిమాలోనైనా నటిస్తున్నారా!

జ: లలితాఆర్ట్సువారి చిత్రంలో వున్నారు. ఇంకా ఒకటి రెండు చిత్రాలూ లేకపోలేదు.

ఏ. దశరథ్ — మల్లూరు

ప్ర: నేను ఒక హీరోయిన్‌ను పెండ్లి చేసుకోవాలనుకొంటున్నాను— కట్నం ఎంత అస్తారండీ?

జ: కట్నంక్రింద మీకు బట్టలు కట్టిస్తారు. ఇంట్లో కూర్చోకుండా తిరిగేందుకు కారిస్తారు. అన్నంతినేందుకు ప్రత్యేకంగా గదియిస్తారు. పడుకునేందుకు ప్రత్యేకమైన బెడ్‌యిస్తారు. అయితే యింట్లోకి వచ్చిన తర్వాత మీ గదిలోకిమాత్రమే వెళ్ళాలి.

పంచాంగం

ముహూర్తం

నవంబరు 29 తేదీ, డిశంబరు 1, 3, 4, 5 తేదీలు పెళ్లి ముహూర్తములు.

జ్యేష్ఠకార్తె

డిశంబరు 2 తేదిరాత్రి గం. 12-10 నిమిషములకు జ్యేష్ఠకార్తె ప్రవేశం.

నవంబరు తిథులు

29 శని పంచమి మ. 11-52 గం. ప.

30 ఆది షష్ఠి మ. 1-47 గం. ప.

డిసెంబరు తిథులు

1. సోమ సప్తమి మ. 3-36 గం. ప.
2. మంగళ అష్టమి సా. 5-10 గం. ప.
3. బుధ నవమి రా. 6-23 గం. ప.
4. గురు దశమి రా. 7-16 గం. ప.
5. శుక్ర ఏకాదశి రా. 7-33 గం. ప.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

** కూనిరాగాలు **

(5 వ పేజీ తరువాయి)

There are two great mental dangers in journalism. The first is most virulent among editors. It creates a kaleidoscopic, chaotic, perpetual motion rhythm of the mind. As soon as you have produced one number of your paper, you have to begin thinking of and planning the next. Your mind gets into the habit of opening and shutting at regular intervals of 24 hours or seven days like the shells of a mussel or the shutter of a camera, and everything in your mind—and indeed in your life—gets to be determined and conditioned by this interval. What you wrote for or published in last week's or yesterday's issue was written or published for a moment of time, last week or yesterday; it is now dead and forgotten and now all that concerns you is what you are publishing or writing for this week or for to-day. Your mind thus develops a curiously feverish habit of regular and ephemeral opening and shutting. You become a shell fish or a camera, but, unlike them, you soon delude yourself into thinking that the opening and shutting of your mind and the contents of the mollusc or camera are of immense importance. Nearly all good editors—like the owners of some of them, the great news-paper owners—become megalomaniacs.....

...Generally habitual or professional journalism destroys any ability to write literature... every now and again a serious writer is destroyed or maimed by journalism... Journalism is the opiate of the artist; eventually it poisons his mind and his art.....

వ్యవస్తతం లోకమిత్రుకూడా యీ క్లిష్ట పరిస్థితిలో వున్నాడు, ఇది మనోవ్యాధికాదు, వేదోవ్యాధి. ఈ వ్యాధినుండి తప్పుకొని బయట పడేందుకు బహుశా యింకొంత కాలం పట్టవచ్చునేమో. ఈలోగా మౌనమే శరణ్యమనుకోవడం లేదా రాగాలాపన మానుకున్నాను.

' ' '

ఈ మౌనంలోకూడా వీడో విషయం మీద వాద్ధామనకొంటూ నతనమైన నెల్లూరు ముద్దపల్ పాఠకుద్యోగుర్ని వాద్ధామనుకుంటుండగా – మాస్కోనుండి వొక మిత్రుడు వుత్తరం వ్రాశాడు. ఆ వొత్తరంలో వేసే వాలు మనమెంత హేయమైన పారితుద్ధ్య రాహిత్యంలో వున్నామో అర్థమవుతుంది.

"...మొత్తంమీద మాస్కో బాగానే వుంది. అందమైన నగరం అని చెప్పలేను గాని శుభ్రంగావుంది. విశాలమైనవీధులూ, దాదాపు అన్ని ఇళ్ళ నమూనాలోవున్న ఏకరూపమైన యిండ్లు అంతస్తుల బిల్డింగులూ, రాత్రిపూటకూడా దాదాపు పగలులాగే వుండే విధిదీపాలూ–రాత్రిపూట యే వెహికల్‌కూ హెడ్ లైట్స్ వేసుకోరు–అన్నిటికీ చలికాలం వచ్చేసింది గనుక యిన్యర్‌మెంట్లమీద చిట్టువున్నాయిగాని, మరీ పెద్దదెబ్బకు తప్ప పర్చుని అసలు అంటూ యిక్కడాలేదు, కొద్దిగా పొవురాలూ, అంతకంటే తక్కువగా పిసుకులూ తప్ప వక్షులేదీ కనిపించవు, పెంపుడు కుక్కలు-అవైనా అరుదుగా తప్ప– అంతవు అనేది లేదు యిదీవరన.

అంతా శుభ్రంగా, పద్ధతిగా అమర్చి నట్లు వుంటుంది; యింత పద్ధతిగా అంటే నిగరాబీ పీకుడుకూడా యివ్వరూ రోడ్డు మీద సాధారణంగా వడవేయరు. గతి 20, 30 గజాలకూ ఒకొక్కలాంటి దివి వున్నాయి. యింగిరి వూయడానికీ, సిగరెట్ పీలా కాగితాలుమక్కలూ వగైరా వేయడానికీ.

శేషరతుగా ఒకరకం నేర్చుకున్న మన బోటి వాళ్ళకు యింత వద్దతి ఒకోసారి కాస్త యిబ్బందిగానే వుంటుంది. ఉదాహరణకు దుకాణాల్లోకూడా క్యూలో నిలబడడం మనకు రోతగా కనుపిస్తుంది. కాసియిక్కడి మనుషులకు అది అతినహజం. ఇద్దరు మనుషులు ఒక కౌంటర్‌దగ్గరచేరితే అటోమేటిక్‌గా ఒకరివెనుక ఒకరు నిలబడతారు.

ఒక ఆర్డర్‌కూ, ఒక సిన్హంకూ జనం అలవాటువడి పోయినారు. ఐస్ క్రీమ్ కొట్లు యిచ్చేనుషి వుంటాడు డబ్బాలో మనమే 4 కోపెక్కుల వేసి బిళ్ళెట్టు దించుకోవాలి. అది 'స్లాట్ మెషీన్' కూడా కాదు; డబ్బు వేయకపోయినా బిళ్ళెట్టు దించుకోవచ్చు. బిళ్ళెట్టు తీసుకోకుండా వ్రయాణం చేసినా నిన్ను 'చెక్' చేసేమనిషి యెవడూ లేడు. కాని అందరూ బిళ్ళెట్టు తీసుకుంటూ వుంటారు. ఇలా వుంటుంది జీవితం..."

మామూలుగా ఆటాబును వుల్లేఖించడం యింతటితో ఆపడం సబబుగా వుంటుంది గాని యింకా కిందటూడా కొన్ని కుతూహలకరమైన అంశాలున్నవి గనుక మరికొంత భాగంకూడా వుల్లేఖిస్తాను.

"....మేము వచ్చేటప్పటికే సెంట్రల్ రేవర్ 'టీరోడిగ్రీ' చేరింది. మంచుపడుతూ వుండింది. 'మైనస్‌వన్' డిగ్రీవరకూపోయి మళ్ళీ సెంట్రలేవర్ పెరగడం ప్రారంభించి వారంరోజులుగా 'టీరో'కూ 'వన్'కూ మధ్యన వుంటున్నది. ఇనుగా మంచు పడడంలేదు. చిటిలోకిపోతే మంచునైనా భరించవచ్చుగాని, యీనూత్నంగాలివీచినా భరించరాని చలిగా వుంటుంది; రోటుమీద ఓవర్‌కోటూ, తలకట్టోపీవున్నా చేతులకు గ్లౌవ్స్‌వున్నా, ముఖంకత్తుతో కోసినట్లు వుంటుంది. మంచు పడడంకూడా ఒక అందంగా వుంటుంది. ఆకాశంనుండి ఉదానంగా, తీరుబడిగాపడే తెల్లని పూలవానలాగా వుంటుంది. కాస్త గాలివుంటే యింకా అందంగా వుంటుంది– మంషారుగా గాలిలో తేలిపోయే తెల్లని సీతాకోకచిలుకల్లాగా.

సాయంత్రం 4-45 అయింది. అప్పుడే పీపీ లైట్లు వెలుగుతున్నాయి. దినంబరు ఆఖరు అయ్యేటప్పటికి బహుశా 8 గంటలకే పొద్దుగూకుతుందనుకుంటాను. అనగా 6 గంటలు వగలూ, 18 గంటలు రాత్రితోనూ ఒకటి. ఎంత చిత్రంగావున్నా యిలాంటివి బాధకలిగించవుగాని, చలి మాత్రం బాధగానే వుంటుంది. 'వోడ్కా' (అంటే తెల్సుకదూ) తప్ప దీనికి మరొక విరుగుడులేదు..."

–వీడో అబ్బాయి, ఇకదాలు.

' ' '

కావలి కాలేజీ ఇవ్యార్ భారతివారికి నంకల్పాలు మందివే కల్లుతుంటాయి; వ్యయక్షాలు మందిగానే చేస్తుంటారు. అయితే ఎందువల్లనో తుదిదాకా కొనసాగవు. మధ్యలోనే ఎల్పిపోతుంటాయి.

వ్యయకరణాలు ప్రారంభించి మేలి వున్న కాలు ముడిస్తామన్నారు. ఒక ఇంగ్లీషు వున్తకం అచ్చేశారు, ఇంకో తెలుగువున్తకం; కృష్ణశాస్త్రిగారి రవనలన్ని సంపుటాలుగా కైస్తామన్నారు, రెండు సంపుటాలతోనే ఫ్లేక్‌పడ్డది. మూడోటి కావ్యమన్నా మూడోది వెలువడనేలేదు. ఇట్టా యెన్నో చెప్పుకోవచ్చు.

ఇప్పుడు మళ్ళీ ఇవ్యార్ భారతి 'క్యాంపస్ ఐస్సుల్' అనేపేర వొక 'పత్రిక' ప్రారంభిస్తామన్నారు. కరకు అది మాన 'వత్రిక'గా వెలువడింది. అది వాస్తున్నగా బిళ్ళ రెండు సంచికలుమాత్రమే వెలువడ్డాయి సంకల్పమూ, వ్యయక్షమూ, పత్రికాధోరణీ బాగానే వున్నా యి. దీని బాగోగులనుగూర్చి దర్శించుటోవలసింది చాలావుంది తర్వాత మరోసారం తాపీగా చర్చించుకుందాం.

— —

పల్లెలు

(5 వ పేజీ తరువాయి)

స్థను నిర్మూలనం చేయగలిగిందనేది గుర్తించదగిన నత్యం. స్వాతంత్ర్యోద్యమంలో దూకడానికి నవ్యానం స్వీకరించిన నాయుడుగారు, జమీందారైతోద్యమానికి అంకితమైపోయి, దాని అధ్యక్షులు మహాత్మగలిగారు నాయుడుగారు. స్వాతంత్ర్యోద్యమం వ్యాపారం వుత్తేజితుల్ని చేస్తుండినా, వత్రికద్వారా అవద్యమంలో మునిగి తేలుతుండినా; కాను వ్యక్తిగతంగా అందులో పాల్గొంటే, జమీందారైతోద్యమం వెనకబడిపోతుందని, అవుద్యమ వాణియైన జమీందారైతు వత్రిక నిల్చిపోతుందని, తన ఆశయం చివలమైపోతుందనే అభిప్రాయంతో, సత్యాగ్రహాలు నిత్యాగ్రహాలకు దూరమై, ఆశల అకాంక్షలు చంపుకొని ఒక్క లక్ష్యసాధనకు దృఢచిత్తంతో కదల కుండా నిలబడిన వ్యక్తి. వి జమీందారీ ప్రాంతానికి పోయినా చం పి పీడవది లించుకోవాలనే వదంతులు, వ్యయక్షాలు వుండినా, జంకుగొంకు లేకుండా తిరిగి ధైర్యంగా నిల్చి వుత్తేజితుల్ని చేసినవాడు నాయుడుగారు. జమీందారీల రద్దుకోసం మద్రాసు కాంగ్రెస్ వ్రభుత్వంచుట్టూ తిరిగి తిరిగి, మద్యానులోనే మంత్రి పెట్టి దివిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారికి అనుక్షణం శిరోవేదన కలిగించి, ఆ బిల్లు కళ్ళాబుల్లా, ఆ కానసం అమలుచూచి గట్టూర్సు విడిచిన వ్యక్తి శ్రీ నాయుడుగారు. జమీందారైతు వత్రికనుపెట్టి దాని నిర్వహణ బాధ్యతలకుతోడు, ఇటు జమీందార్లు, అటు బ్రిటిష్ వ్యభుత్వపు బాధలను ఎదుర్కొని వత్రికకు శాశ్వతత్వాన్ని కల్పించిన వారు నాయుడుగారు. జమీందారైతుల విముక్తికే కాకుండా, ఇనాందారైతుల హక్కులకు కూడా తీవంతం పోరాడినవారు నాయుడుగారు. స్వాతంత్ర్యోద్యమానికి, కాంగ్రెస్ సంస్థకు నాయుడుగారు చేసిన సేవ అల్పమైనదికాదు. ఒక సామాన్య వ్యక్తి ఇంతటి మహోద్భుతమైన పాత్రను నిర్వహించడమనేది అసామాన్యమైన విషయం. స్వార్థం ఎరుగనివాడు కాబట్టి అల్పాతంగా వుండిపోయారుగాని, ఇంతటి ఫలనంతమైన జీవితం గడిగిన నురెవరైనా, ఎంతగానో వుజ్వల స్థితికి పోయివుండేవారు. రాజకీయవాదులకు జ్ఞాపకం వుండవలసిన అనంతరం లేకపోయినా, జమీందారైతులు మాత్రం నాయుడుగారిని మరచిపోయి వుండకూడదు.

నాయుడుగారి స్మృతిచిహ్నమంటూ వుంటే ముందు వెంకటగిరిలో వుండడం వుచితమనేది మా అభిప్రాయం. నాయుడుగారి కార్యకలాపాల కేంద్రస్థానం వెంకటగిరి. జమీందారైతోద్యమం ప్రారంభమైంది వెంకటగిరిలో. జమీందారీ వ్యవస్థ రద్దుకు వునాది పడింది వెంకటగిరిలో. అటువంటి వెంకటగిరిలో ఒక్క నాయుడుగారే కాదు; కటికనేని కళ్యాణరావుగారి వంటి జమీందారైతోద్యమ నాయకులు, త్యాగమూర్తులందరి స్మృతిచిహ్నాలు నెలకొల్పబడడం వుచితం. అది చారిత్రక విలువ కలిగిన విషయం ఆదార్యరంగావంటి నాయకులు అవుద్యమానికి ఎంతో బలాన్నిచ్చారు, నడిపారు. వెంకటగిరివారు వీళ్ళందరిని మరచిపోయారు. అదే శోచనీయమైన విషయం.

అందుకే దర్శి చాట్ల నాయుడుగారి స్మృతి చిహ్నాన్ని వెంకటగిరిలో వ్యయపరిస్తున్నారంటే, సేవలకు గుర్తింపు అనూరుమాత్రమైనా వున్నందుకు సంతోషంగా వుంది.

ఉదయగిరి స్వతంత్రపార్టీ

ఉదయగిరి కాలాకాస్వతంత్రపార్టీ అభ్యర్థులుగా బసినేనబల్లి నర్సింహ శ్రీ సి. వీరారెడ్డి వీరగ్రీవంగా ఎన్నికైనారు. వీరి పేరును శ్రీ మాదాల తిమ్మయ్య వ్యతిపాదించగా, శ్రీ గురిజాల వెంకట్రామయ్య గారు బలపరచారు. కాగా కొందరు తమకు నకాలంలో నోటీసు ఇవ్వనందున ఎన్నిక నమావేశంలో పాల్గొనలేకపోయామని అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక నుకొందరు నవాల్ చేశారని, అందువల్ల మరొకసారి ఎన్నిక జరిపించుటకు వీలుగా కాను రాజీనామా ఇస్తున్నానని శ్రీ వీరారెడ్డిగారు వ్యాస్తున్నారు.

వీరారెడ్డిగారి వైఖరి వుదాత్తంగా, అభినందనీయంగావుంది.

రావూరు వీడ్కోలు

బదిలీఅయిన తాసిల్దారు శ్రీ ఎన్. గోపాలకృష్ణయ్యకు వీడ్కోలుగా, కొత్త తాసిల్దారు శ్రీ కె వి రంగయ్యశెట్టిగారికి స్వాగతంగా రావూరి క్లబ్‌వారు 15 శనివారం, అల్పాహారవిందు జరిపారు డాక్టరు జి. వెంకటేశు అధ్యక్షతవహించిన సభలో వై విరంజీవి, గయాజ్‌బేగ్, జి. పెంచలయ్య ప్రభృతులు వుపన్యసించారు. కార్యదర్శి శ్రీ వి. పాండయ్య వందనసమర్పణం జేశారు.

రావూరు వి. డి. ఓ. గారుకూడా మారిపోయినారట. వీరి బదిలీకూడా బహుశా బసినేనగారి సంతోషంలోనే జరిగినట్లున్నారు.

మర్రాపురం బస్సు

ఇదివరకు రెండు బస్సులు వచ్చిపోయేది; ఇప్పుడు ఒక్క బస్సుమాత్రం రోజూమార్చిరోజు వస్తున్నదట; రోజూ బస్ సౌకర్యం లేనందువల్ల రోడ్డుకు నాలుగు మైళ్ళదూరానవున్న తాము ఇబ్బందిపడిపోతున్నామని; కావున కడప బస్సు బసులు ఇంకో బస్సును ఏర్పాటు చేయవలసిందని గ్రామస్తుల పక్షంగా వాస్తున్నారు.

రవాణాశాఖ గమనించగలదని ఆశిస్తాము.

కనిగిరి విశేషాలు

నాగార్జునసాగర్ నీరు మాకు వస్తుందో రాదోకాని, కృష్ణగుంటూరు తిల్లాలవారు ముట్టడించి ఎకరా నూరు నూటయాభై రూపాయల వంతున ఎవ్వరో కొనేసి పెట్టారు. ఇప్పుడు ఈ తూములగిరాకి పెరిగింది. దళారులు పెరిగారు. ఉవ్వాలో లాడ్డీం మొదలు లాడీల్‌వరకు అనం ఖ్యాకమైపోయ్యాయి. తూములు చేతులు మారిపోతున్నవి; నబ్‌రిజిస్ట్రారువారి వంట పండిపోతున్నది!

' ' '

ల్యాండ్ మార్టిగేజ్‌బ్యాంకిలో అందరికీ వ్యవహారంలేదు; అది ఒకవేగానే వుట్టింది. అందువల్ల అక్కడ వ్యవహారంలేని వర్గం వారు స్టేట్ బ్యాంకిమీద పడుతున్నారు. వాల్యూయేషన్ సర్టిఫికేట్లు, ఇన్. లోవం తాలూఫీను, రిజిస్ట్రాఫీనుల మట్టూ ఎగబ్బాటున్నారు. నబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో 'అర్జినల్' 'అర్జుటు' రేట్లుకూడా పిక్సీ పోయాయంటున్నారు.

పీసలు-బాణసిడూములు సంరంభం ఒరుస్తున్నది. ఆ గొడవల వివరాలు నాకు తెలియదు

' ' '

కాయింతు పట్టాల విరజనకు సంబంధించిన సందడొకటున్నది. నబ్ రిజిస్ట్రార్ ఫీజు వాటగు రూపాయలైతే, ఇంకోఫీజు పదిరూపాయలట!

రేట్లు మరీ ఎక్కువగా వున్నా యి. తగ్గించుకోవడం మంచిది.

' ' '

ఇన్ని సంరంభాలు, సందడుల మధ్య ఒక సంతోషవార్త. ఆర్. డి. ఓ. గారి ఆధిపత్యంలో ప్రారంభమైన సంతాన నిరోధకేంద్రం సార్థకంగా వ కేస్తున్నది. ఎంతోమంది స్త్రీ పురుషులొచ్చి వసతి వస్తు చేయించుకుంటున్నారు. ఈ విషయంలో ఆర్. డి ఓ గారి శ్రద్ధానక్తులు మాత్రం ప్రశంసనీయాలు.

అటరుగా ఒకమాట: నాగార్జునసాగర్ కాల్వలు రాకముందే మా కనిగిరి కళ తప్పిపోయింది, మారిపోతున్నది. ఇక నీరు వచ్చినవాడు కనిగిరి కాస్తా కనకగిరి అయిపోతుందనడంలో సందేహంలేదు.

—ఓ. వి.

కనిగిరి జీవు గొడవ

నయిని స్టాఫ్ సిలింగులో ఒక గొడవైతే, జీవుది మరొక పెద్ద గొడవైంది. జీవులాభాలు పెనసెడుతు తన్కరిందాడు అని వ్యత్యర్థులమాట. అది వచ్చిఅబద్ధం, జీవునుగూర్చి పెనసెడుతు– వి. డి. ఓ. ల గుండాలాంతో, డ్రైవర్ మార్కులో అని పాయ్యాయి అని ఇంగో వాదం.

ఈ వాదాల సంగతి ఎటుపోయినా, నయినిమాత్రం గబ్బునబ్బిపోతున్నది- ఈ పరిస్థితి కొనసాగడం మాత్రం మంచిది కాదు.

—

CENTRAL WARE-HOUSING CORPORATION
(A Govt. of India Undertaking)
Central Ware House, Nellore

Tender Notice

Sealed quotations are hereby invited for the work of Annual Repairs and Maintenance of the Central Warehouse-Nellore on or before 6-12-69 and the same will be opened in the presence of contractors on the same day at3-30 p. m. at Central Ware House, Nellore, by Storage and Inspection Officer. The estimated cost of the work is Rs. 10030/-. An amount of Rs. 200/- should be deposited as earnest money in cash by each contractor prior to tendering. The prescribed form for tenders and other relevant information may be obtained from the undersigned during the working hours on or before 5—12—1969.

—P. Gangadharan Nair,
Storage and Inspection Officer,
Central Ware House, Nellore-2.
Telephone : 64 Kovur.



వివాహమునకు – ముందు–వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీవ్యాధి వీరకమైనను దిగులువడవద్దు- వురుషత్వం తక్కువ ఇంద్రియబలహీనత, కాల్యంలోవృద్ధత్వం, నవ్వన్నక్షితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రన్నక్షితం, మాత్రంలోఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు, శృంగార రహస్య నివుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరిడి స్పెన్సరి, కో-ఆపరేటివ్ బ్యాంకుఎదుట, 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు

అందరూ సోషలిస్టులే!

(మొదటిపేజీ కొరవ)

అందులో మరొక అంశం ప్రాధాన్యతకు రాకపోవడం ఆశ్చర్యకరం. తాతల తండ్రుల కాలంనుంచీ కాంగ్రెసు అనే కన్నీటిధారతో పానుపుకట్టి కొలిచింది చూడటం మరీ దయనీయంగావుంది. భారత స్వాతంత్ర్యోద్యమంలో లక్షలాది కుటుంబాలు, వారినంతటి, సర్వస్వం ధ్వంసమైపోయినవారి సంగతేమిటి? ఒకసారి ఎల్లాగో అధికారంలోకి వస్తే- అది రాజరికంలో లాగా వారసత్వం కావడం ప్రజాస్వామ్యము- సోషలిజము కాబోలు!

సోషలిజంతని పూరికే పూసరపెట్టుతూ ఢిల్లీసభలో ఏమీ వ్యాఖ్యానించకపోవడం బాగుండదనుకున్నారేమో శ్రీ కృష్ణమూర్తిచేత సోషలిజంపై పురస్కారం చేయించడం మహానందాగావుంది. "సోషలిజం అంటే ఉత్పత్తి సాధనాలను ప్రభుత్వ స్వాధీనం చేసుకొనడం. అంటే ప్రభుత్వ అధికారుల పెత్తనంలో పెట్టడం" అనే కాదు. ఢిల్లీసభ వూహించే సోషలిజం రూపమేమిటో వారు చెప్పిందాకా మనకు తెలియకపోయినా - నేడు సోషలిజం క్రింద చలామణి అవుతున్న విధానంమాత్రం కృష్ణమూర్తిగారి చెప్పిందే. ప్రభుత్వరంగాలుగా నడుస్తున్న సోషలిజంలో ఉత్పత్తి పడిపోవడం, శ్రామికుల పరిస్థితి మెరుగేమిటాకపోగా- నిరంకుశ అధికారుల దౌష్ట్యం అధికం కావడానికి రోతపుట్టిన యంగ్ టర్క్ శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వ "అధీనంలోకి పోయిన ఉత్పత్తిరంగాలు అధికార్ల నిరంకుశ నిలయాలు అయిపోయినాయి" అని అడగకతప్పలేదు. "అంతేమరి! సోషలిజం అంటే ఆస్తులపై ప్రభుత్వ యాజమాన్యం. అంటే అధికార్ల పెత్తనం. అంటే వారి బ్యూరాక్రసీ" అని కృష్ణమూర్తిగారికి తెలిసిన సోషలిజాన్ని నిజంగానే చెప్పేశారు. ఆయన వూహించే సోషలిజంలో మరొక లక్షణాన్నికూడా చెప్పడం సంతోషమయింది. "ఉత్పత్తిని ప్రభుత్వ స్వాధీనంలో వుంచుకొని, సరకులపంపకం స్వేచ్ఛామార్కెట్టుకు వదలితే సోషలిజం కాదు. కావున మొత్తం సరకులను ప్రభుత్వమే కంట్రోల్ చేసితీరాలి" అని తెలిపారు. "ఇది సోషలిజంకాదు. ప్రభుత్వ బ్యూరాక్రసీ అధీనంలో ప్రజాజీవితాలను ఇరికించడం" అని చంద్రశేఖర్ పాపం విలపిస్తాడు!

బెంగుళూరునుండి ఢిల్లీనగరవరకూ నడిచిన సంఘటనలు- కాంగ్రెసులో తమదే అధికసంఖ్యాకుల బలంఅని చాటుకొనను అనుసరించిన ఎత్తుగడలు చూచిన తర్వాత ఏదో పాలసీవాదం వున్నదని చెప్పుకోవాలి కావున "సోషలిజం" అని అదే పనిగా రేడియోలో, పత్రికల్లో- ప్లాట్ ఫారంపైనా వాపోవటం మినహా ఇందులో సత్యంలేదు. ఈ విషయం అర్థంచేసుకొనను- అధికారంలో వుంది కావున ఇందిరాగాంధీచుట్టూ మూగిన వర్గాలను పరిశీలిస్తే చాలు. పార్లమెంటు సభ్యులు, పి. ఐ. సి. సి. సభ్యులుగా వున్న రాజ్యాంగ- రాజకీయ మినహాయింపులు లేకుండా ఆమెవైపు చేరారు. ఇక రాష్ట్రాలలో అంతర్గతంగా కాంగ్రెసులో పెనుగులాడే గ్రూపులు చాలావరకు ఆమెకోనే చేరాయి. కొత్తగా ఏర్పడిన కార్యవర్గం తిరిగి పాతవారితోనే నిండిపోయింది. కొత్తవారెవరయినావుంటే- వారు కమ్యూనిస్టు అభిమానులేకాని- కనీసం సోషలిస్టు అభిమానులకు అవకాశం దొరకలేదు. ఇదీ అసలు కథ. కాంగ్రెసు విచ్ఛిన్నం కావాలికావున ఒక వర్గాన్ని బలపరచి ఇంకొకరిని తుడిచివేసి- తర్వాత దీని సంగతి తేల్చుదామని కమ్యూనిస్టులు. అధికారం నిలబెట్టుకుంటే తన పార్టీ తనకు దక్కదుకావున, రాజులకు రాజాంమాటు, పెట్టుబడిదార్లకు వారిమాట, కాంగ్రెసులో విభిన్నవర్గాలకు లోపాయికారి ఆశలు, నన్ను బలపరచకుంటే పార్లమెంటు రద్దుచేసి ఎలక్షన్ తెస్తాననేభీతి అందరికీ కలిగింది నెట్టుకపొయ్యే పద్ధతి అవకాశవాదం మినహా ఈ గొడవలో పాలసీలున్నవనుకోవడం పద్ధతి భ్రమమాత్రమే అవుతుంది. అధికారమును నిలుపుకొనను సొంతపార్టీని వమ్ముచేసి రాష్ట్రాలలో-ఢిల్లీలో ప్రతిపక్షాలపై ఆధారపడటంలోని పరస్పర వైరుధ్యం పార్టీని ఎలా నిలవగలదో దురూహ్యం. అప్పుడే 60 మంది ఏ.ఐ.సి.సి. సభ్యులు, వ్యక్తిగత ఆస్తిపై రాజ్యాంగ చట్టములోవున్న రక్షణను తీసివెయ్యాలని నోటీసు యిచ్చారు.

ఇక యీ పరిణామమును ఎదిరించను అర్గనైజేషన్ వర్గం ఇదే వైఖరి చేపట్టితే- దాని భవిష్యత్తూ అంతే. సోషలిజం- ప్రజాస్వామ్యం అంటే ఏమిటో విస్పష్టంగా అర్థచేసుకుని, విశ్వసించి ప్రజల ముందువుంచి- వారిని చైతన్యయుతులుగా చేయుటకు మారుగా- ఇండికేటు ప్రజాకర్షణకు ఏవో నినాదాలు వల్లించుతుంది కావున అంతకన్నా అతిగా కేకలెయ్యడమే తమ కర్తవ్యమనుకుంటే మాత్రం వారి వలనే మీరూ దెబ్బతినక తప్పదు. సోషలిజం విశ్వాసమేకాని, చవకనినాదంకాదు. అలాగే సోషలిజం అంటే సమాజ ఆస్తిని ప్రభుత్వ గుత్తాధిపత్యంలో పెట్టడమూ కాదు కావున యీ విషయమై స్పష్టమైన నిర్వచన జరగాలి. కాని ఏమి జరగాలన్నా పార్టీని క్రమబద్ధంగా, సిద్ధాంత సాధనంగా, నిత్య ప్రజాసంబంధం వున్న సంస్థగా రూపొందించకుండా- తాత్కాలిక అటు-పోటులే బలము- పార్టీ అనుకుంటే మాత్రం ప్రమాదమైన భ్రమకు లోను కావడం అవుతుంది. గత ఇరువదేండ్లలో పార్టీగా కాంగ్రెసు కాగితాలపై వుంటూ- ప్రభుత్వశాఖల ద్వారానే ప్రజాసంబంధం మిగిలింది. కావున ఇండికేటు గాని, అర్గనైజేషనల్ వర్గంగాని – ఇరువర్గాలలోనూ ప్రజలలో పనిచేసేవారు స్వల్పం. అధిక సంఖ్యాకులకు అట్టాంటి నమ్మకాలు కూడా లేవు. వారయినా- వీరయినా- తిరిగి వారే పార్టీలయితే, ఆ పార్టీలకు పాలసీలు, విశ్వాసాలూ, క్రమశిక్షణా వుండే ప్రశ్నే రాదు. రెండు దశాబ్దాలుగా కాంగ్రెసును దివాలా తీయించిన సరుకే తిరిగి పార్టీలు, పాలసీలంటే ప్రయోజనం వుండదు సరి కదా- రెండూ అధికార వాదమునకు, అవకాశవాదుల ఆటలకు రంగస్థలాలయి అంతరిస్తాయి. లోగడ సత్యత్వం అని విలపించి, దాని ఆధారంతో వచ్చిన ఏ. ఐ. సి. సి. సభ్యులలో మాదే బలం అని ఢిల్లీ సభలో ప్రకటించుకొనడం ఎంత అవాస్తవికమో- జరిగే ప్రయత్నాలు శాస్త్రీయంగా జరగకుంటే అంతే అవాస్తవికమవుతాయి. ఇదంతా చూచినతర్వాత ఒకమంది జరగవచ్చునని పిస్తుంది. రాజకీయాలు- వాటి క్రొత్త క్రొత్తలు యీ సంఘర్షణ ద్వారా ప్రజలకు అర్థం కావచ్చును. అంతవరకూ యీ వైరుధ్యం మంచికే దారి తీయవచ్చును.

ఈవారం విశేషాలు

(2వ పేజీ కొరవ)

కల్పి కట్టుగా దగ్గర్లోనేవున్న తాత్కాలిక సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ కార్యాలయంలోకి వెళ్ళి ఎ. ఐ. సి. సి. ని స్వాధీనం చేసేను కనుక మమ్మల్ని పిలుకొండని మొరపెట్టుకున్నారట. అంతకుముందే సుబ్రహ్మణ్యం తాళంచెవులు వదిలాడు. కోర్టుకెళ్ళి రచ్చ ఐదేండ్లు ఎ. ఐ. సి. సి. ఆస్తిపాస్తుల్ని కాంతియుతంగానే భాగాలు పంచుకొందాం అన్నాడు. అసలైతే కాంగ్రెసుపార్టీ ఎలక్షన్ గుర్తు- రెండెద్దుల గుర్తు- మెజార్టీ మాకే వుంది గనుక మాకే రావాలంటున్నాడుకదా. తేల కాదోయిరు, ఎద్దులింకొకరు తీసుకుంటారేమో!

సిండికేట్ కాంగ్రెస్‌వాళ్ళు తమ ఎ. ఐ. సి. సి ని డిసెంబరు 19, 20, 21 తేదుల్లో అహమ్మదాబాదులో జరుపుతారట. అంటే ఇండికేట్‌వాళ్ల బొంబాయి సమావేశం కంటే ముందుగానన్నమాట. ఇవీ సంక్షిప్తంగా కాంగ్రెసోళ్ల గొడవలు.

అలనాడు విశ్వనాథవారు వారి కావ్యంలో కసిగా - తెలుగుదుబెల్ల పాంగెత్తి వ్రాయవారికేరలిపడి తెన్గునేల మ్రగింపనిమ్ము – అన్నట్టుగా కాంగ్రెస్ వాళ్ళు ఇంకా తమ్ములాడుకుని తలకలు బోసుకుని చీలికలైపోయి కాంగ్రెస్ కుండను బద్దలు చేసుకోనిమ్ము- అని అందాం.

అవీ – యివీ

● తాను ముఖ్యమంత్రిగా వున్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వపరిపాలన అనాగరికమైపోయి శాంతిభద్రతలు పూర్తిగా భగ్నమైపోయినందుకు నిరసనగా తాను రేపు డిసెంబరు 1 తేది నుండి నిరాహారదీక్షలు చేయిస్తారట అజయ్‌ముఖర్జీ. తాను దీక్షలో కూర్చోవడమేగాక, ఇంకా 42 వేల మంది కూడా ఈ నిరాహారంలో పాల్గొంటారట.

● చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చాలంటూ జనవరి 26 తేది నుండి ఆరు రోజులపాటు నిరాహారదీక్ష చేస్తానంటున్నాడు సంత్ ఫతేసింగ్. ఆ ఆరురోజుల లోపల దావకుండావుంటే 7వ రోజున సజీవ దహనం చేసుకొంటానంటున్నాడు!

● ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ మంత్రివర్గంనుండి ఇందిరమ్మ కిమ్మనైన త్రిపాఠీ వర్గీయులు 9 మంది రాజీనామాయిచ్చి బయటకొచ్చారు. నిజలింగప్ప కిమ్మడు ముఖ్యమంత్రి సి. బి. గుప్తా తక్కువ వాడా? ఏర్పడ్డమున మరో 29 మంది కొత్తవారితో తన మంత్రివర్గాన్ని విస్తరించి పారేశాడు. రేపు అసెంబ్లీలో తనకు మెజారిటీవుండేది లేనిది అప్రస్తుతంగదా!

జనవాణి

(2వ పేజీ కొరవ)

అర్థం ఏమిటి? అనం సంజీవరెడ్డి- రు సివిల్ సప్లయిమంత్రి అయినతర్వాత ఇది రావడం మరీ విచారకరం.

తరుగు రాష్ట్రములో కాపురం వుంటూ వున్నప్పుడు అక్కడి రేషన్ పద్ధతిప్రకారం పత్రర్యకాలదిప, అనుమతించబడిన బియ్యం మా బిడ్డనిమిత్తం ఎత్తుకొని పోనీయక పత్తర్యులు జారీచేయడం చాల అన్యాయం.

ఇది, మొదటనే మాకు తెలిపిన పూటకు పూట సర్దుకొంటూవచ్చేవారం. ఈ అవస్థ మద్రాసు రాష్ట్రప్రభుత్వం వారివల్ల గాక మనవారివల్ల కలగడం శోచనీయం.

ఈ పత్తర్యులను ఆంధ్రప్రభుత్వం సవరించులాగున కోరుకుంటున్నాము. మా కుటుంబ ఖర్చులకు మేముండు ప్రదేశములో అనుమతించబడిన పద్ధతిప్రకారం బియ్యం, మమ్ము మా భూములనుండి పండిన ధాన్యంనుండి ఎత్తుకొనిపోవుటకు ఆటంకం కలిగించకుండులాగున పత్తర్యు సవరించకోర్తాము. దొంగతనంగా రోజూ నెల్లూరునుండి బియ్యంవస్తుండేది వస్తుండగా [illegible]

శ్రీ గోగినేని గిరిబాబుగారి ప్రపంచ పర్యటన




ప్రపంచ ప్రఖ్యాత 'షా', పర్లిమిట్ల, తెల్లచోడు మైకాగనుల యజమాని శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుగారి జ్యేష్ఠపుత్రులు శ్రీ గోగినేని శేషగిరిరావు (గిరిబాబు) గారు మైకా వ్యాపారాభివృద్ధికై యీ నెల 21-వ తేదిన ప్రపంచ పర్యటనకు బయల్దేరి వెళ్ళారు. మీనంబాకం విమానాశ్రయంవద్ద ఆశేష బంధు, మిత్రులు, మైకా వ్యాపారస్తులు శ్రీ గిరిబాబుగారి ఈ మూడవ ప్రపంచ మైకా వాణిజ్యయాత్ర విజయవంతం కావాలని ఆశిస్తూ, పుష్పమాలాలంకృతులజేసి ఘనమైన వీడ్కోలు యిచ్చిరి.

పర్మిట్లమీద తెచ్చుకునేందుకు ఇన్ని అటంకాలైతే ఎట్లా?
మద్రాసు – ఉడాలి సూర్యనారాయణ.

అత్యధికశక్తి కలిగిన క్రొత్తరకం

ఎంటోరిన్ 25-ఎండ్రిన్ 25% E.C.



వరి తెగుళ్ళ నివారణకు
అద్భుతంగా పనిజేస్తుంది!

అధికశక్తి కలిగిన ఎంటోమావారి
ఎండ్రిన్ 25% వరికి వచ్చు

పొముపిప్పి, తెల్లతెగులు,
పచ్చపురుగు, ఆకుముడత

మున్నగు తెగుళ్ళను శీఘ్రముగా నివారించుటయేకాక మందు చల్లినతర్వాత వర్షము వచ్చినను మందు కొట్టుకొనిపోకుండా మందులోనే సమకూర్చబడిన జిగురు పదార్థము ఆకులపై అంటిపెట్టుకొని వుండి పురుగులను చంపుటకూడా దీని ప్రత్యేకత.

ట్రేడ్ మార్కు
ENTOMA

ఇన్‌సెక్టిసైడ్స్ అండ్ అలైడ్ కెమికల్స్,
మద్రాసు-45.

★★★25% ఎండ్రిన్ వాడిన ఎంతోమంది రైతులు, ఇది చాల బాగ పనిజేసినట్లు, తెగుళ్లను అనతికాలంలో అరికట్టినట్లు వ్రాస్తూ, తమ సంతసాన్ని తెలిపారు. మీరూ వాడి ఎందుకు లాభం పొందకూడదు?

దొరకుచోటు :– రైతుడిపో - బారకాసు - నెల్లూరు. ఫోన్ : 558.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)